

కిషన్‌చందర్ రచనలు-1
రూ.॥ 200/-
పేజీలు: 220
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్), హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ, హిమాయత్‌నగర్ (హైదరాబాద్) హన్మకొండ.



www.prajapakasham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★



లౌకికవాదం, సోషలిస్టు పదాలపై ఏమి నాటకాల్రా బాబూ
సుప్రీం కోర్టు తీర్పును ధిక్కరిస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపి నిబంధనావళి నుంచి తొలగిస్తారా !

లోపలి పేజీల్లో

గురుకుల ఆశ్రమ పాఠశాలల్లో సిబ్బంది ఇబ్బందులు



సంపుటి 08, సంచిక: 211 | మంగళవారం | 01-07-2025 | మహబూబ్‌నగర్ | Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00


## బనకచర్ల ప్రాజెక్టుకు 'నో'

### తేల్చిచెప్పిన పర్యావరణ నిపుణల కమిటీ

**న్యూఢిల్లీ :** పోలవరం–బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయని, అనుమతులు ఇవ్వాలంటే గోదావరి జలాల పంపిణీ ట్రిబ్యూనల్ (జిడబ్ల్యుడిటి) అవార్డు పరిశీలించాల్సి ఉందని పేర్కొంది. పర్యావరణ అనుమతులకు కేంద్ర జల సంఘాన్ని సంప్రదించడం అత్యవసరమని కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ ప్రాజెక్టు జిడబ్ల్యుడిటి తీర్పును ఉల్లంఘించినట్లవుతుందని ఫిర్యాదులు వచ్చాయన్న కమిటీ తెలిపింది.

## పాశమైలారం పారిశ్రామిక వాడలో భారీ పేలుడు



**13** మంది మృత్యువాత

మరో 34 మందికి గాయాలు, 12 మంది పరిస్థితి విషమం

- సిగాచి కెమికల్స్ పరిశ్రమలో పేలిన రియాక్టర్
- పెద్ద ఎత్తున ఎగసిపడిన మంటలు
- కూలిన భవనం
- మరికొన్నింటికి బీటలు
- పరిశ్రమల వద్ద బాధిత కుటుంబాల ఆందోళన



ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పాశమైలారంలోని సిగాచి కెమెకల్స్ పరిశ్రమలో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారు జామున ఫ్యాక్టరీలో రియాక్టర్ ఒక్కసారిగా భారీ శబ్ధంతో పేలడంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. ఈ ప్రమాదంలో 13 మంది మృతి చెందారు. మరో 34మంది గాయపడ్డారు. వెంటనే స్పందించిన ఫైర్ సిబ్బంది 8 ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపు చేశారు. క్షతగాత్రులను వివిధ ఆసుపత్రులకు తరలించారు. డిజాస్టర్ టీం రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టింది. ప్రమాదం సమయంలో కార్మికులు దాదాపు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. ఘటనా స్థలిలోనే ఐదుగురు మృతి చెందగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 90 మంది ఉన్నట్లు సమాచారం క్షతగాత్రుల్లో 12 మంది పరిస్థితి విషమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. పేలుడు ధాటికి కూలిన భవన శిథిలాల కింద మరికొంత మం ది చిక్కుకున్నట్లు తెలుస్తోంది. కెమికల్ ఫ్యాక్టరీ కావడం ఘాటైన వాసన రావటంతో స్థానిక ప్రజలు ఉక్కిరిబిక్కిరై ఇళ్ల నుంచి పరుగులు తీశారు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా మరో భవనానికి బీటలు వచ్చాయి. పాశమైలారం దుర్ఘటనలో తరువాయి 2లో



### నేడు 'సిగాచి'కి సిఎం రేవంత్‌రెడ్డి

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని ఒక రసాయన పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదంపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాద ఘటనలో పలువురు మరణించడం దిగ్భ్రాంతి కలిగించిందని సిఎం తెలిపారు. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే సిఎం స్పందిస్తూ ప్రమాదం జరిగిన తీరును అధికారులను తరువాయి 2లో



### ప్రధాని సహా పలువురి దిగ్భ్రాంతి

పాశ మైలారంలోని సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కాంక్షించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు చొప్పున పరిహారం అందిస్తామని తరువాయి 2లో



## మావోయిస్టులతో కేంద్రం చర్చలు ఎందుకు జరపదు?

- నక్సలైట్లను అంతం చేస్తామని అమిత్‌షా ప్రకటించడం దుర్మార్గం
- టిపిసిసి మహేష్‌కుమార్‌గౌడ్ ఆగ్రహం

ప్రజాపక్షం / హైదరాబాద్

పాకిస్తాన్‌తో భారతదేశం యుద్ధం చేస్తుండగా అమెరికా అధ్యక్షులు ట్రంప్ చెబితే ప్రధాని మోదీ మధ్యలో ఆపేసారని, వామపక్ష ఉద్యమంలో ఉన్న భారతదేశ పౌరులైన మావోయిస్టులతో సీజ్ ఫైర్ చేసి కేంద్ర ప్రభుత్వం వారితో చర్చలు ఎందుకు జరపదని టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ప్రశ్నించారు. తేదీ నిర్ణయించి మరీ తరువాయి 2లో

## అభివృద్ధి పనులు సత్వరమే పూర్తిచేయండి

- వివిధ వర్గాల ప్రజల సమస్యలు పరిష్కరించండి
- ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలివ్వండి
- సిఎం రేవంత్‌రెడ్డికి సిపిఐ నేతలు వినతి



ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలోని వివిధ వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని సిపిఐ రాష్ట్ర నేతల బృందం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎంఎల్‌ఎ పల్లా వెంకటరెడ్డి, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, ఎఐటియుసి సీనియర్ నాయకురాలు డాక్టర్ బివి.విజయలక్ష్మి సోమవారం హైదరాబాద్ జూబ్లీ హిల్స్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వివిధ వర్గాల ప్రజల సమస్యలు, పలు అభివృద్ధి పనులకు సంబంధించిన తరువాయి 2లో



## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా.. రామచందర్ రావు

- నేడు అధికారిక ప్రకటన
- పార్టీకి ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా
- ఎపి బిజెపి అధ్యక్షుడిగా పివిఎన్ మాధవ్ పేరు ఖరారు

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షునిగా ఎన్. రామచంద్రరావు ఎన్నికయ్యారు. మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు ఒక్కరే అధ్యక్ష ఎన్నికకు నామినేషన్ దాఖలు చేశారు. దీంతో అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ఈ విషయాన్ని కేంద్ర అధిష్ఠానం అధికారింగా ప్రకటించాల్సి తరువాయి 2లో

## భద్రతా బలగాల రాడార్‌లో హిడ్మా?

- మావోయిస్టు అగ్రనేత నీడలో కేంద్రకమిటీ సభ్యులు సుజాత, పుల్లూరి ప్రసాదరావ్‌తో సహా 300 మంది నక్సల్స్

ప్రజాపక్షం/హైదరాబాద్



దండకారణ్యంలో మావోయిస్టు అగ్రనేత మాడ్వి హిడ్మాను భద్రతదళాలు చుట్టుముట్టినట్లు విశ్వసనీయ సమాచారం. నేషనల్ ఏరియా పార్క్ నుంచి అబూజ్‌మాడ్ కారిడార్‌లో హిడ్మా కదలికలు ఉన్నట్లు భద్రతదళాలలకు సమాచారం అందడంతో ఈ ప్రాంతాన్ని అష్టదిగ్బంధం చేసినట్లు తెలిసింది. భద్రతాదళాల రాడర్‌లోనే హిడ్మా కదలికలు ఉన్నాయని తెలుస్తుంది. హిడ్మా వెంట సుమారు 300 మంది మావోయిస్టులు ఉన్నట్లు కూడా భద్రతదళాలు పసిగట్టాయి. హిడ్మా వెంకట ఉన్న వారిలో పిఎల్‌జిఎ బెటాలియన్ 2 కమాండర్ తరువాయి 2లో


### ఎన్‌డిఎ ప్రభుత్వ విధానాలు ఎండగట్టాలి 03





- 9న నిర్వహించే సార్వత్రిక సమ్మెలో కార్మికులు,కర్షకులు పెద్దఎత్తున భాగస్వాములవ్వాలి
- వామపక్ష నాయకుల పిలుపు
- భారత్ ఆసమానతల దేశంగా మారుతుందని ఆవేదన

### జస్టిస్ పిసి ఘోష్ కమిషన్‌కు కాళేశ్వరం అవకతవకల వివరాలు 12




### ప్రపంచంలో ఆర్థిక అనిశ్చితి అప్రమత్తతే మనకు రక్ష 05



ఆర్థిక స్థిరత్వమే వృద్ధికి కీలకం.. ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా వెల్లడి

### కుదిపేస్తున్న భారీ వర్షాలు.. 05

ఉత్తరాది అతలాకుతలం
హిమాచల్‌లో కుప్పకూలిన ఐదంతస్తుల భవనం








# ప్రపంచం
WORLD NEWS

## యూరోపియన్ మీడియాపై రష్యా ప్రతీకార ఆంక్షలు



**మాస్కో :** యూరోపియన్ మీడియాపై రష్యా సోమవారంనాడు ప్రతీకార ఆంక్షలు విధించింది. యూరప్ మీడియాకు చెందిన 15 సంస్థలకు వెబ్ వనరులను అందుబాటులో ఉంచకుండా స్తంభింపజేసింది. రష్యాకు చెందిన ఎనిమిది మీడియా సంస్థలపైన, ఇన్ఫర్మేషన్ ఛానల్స్‌మీద యూరోపియన్ యూనియన్ విధించిన ఆంక్షలకు ప్రతీకారంగా తాము ఆంక్షలు పెట్టినట్లు రష్యా విదేశాంగమంత్రిత్వశాఖ ప్రకటించిందని టాస్‌వార్తాసంస్థ తెలియజేసింది. ముఖ్యంగా యూరోసియాడైలీ, ఫాండ్స్, లెంటా, న్యూస్‌ఫ్రంట్,రుబాల్టిక్,సౌత్‌ఫ్రంట్,స్ట్రాటజిక్ కల్చరల్ ఫౌండేషన్, క్రాన్సాయా జ్వెద్దాలపై16వ విడత ఆంక్షల్లో భాగంగా నిషేధం అమలు చేశా రు. ఈ ఏడాది ఫిబ్రవరిలో యూరోపియన్ కౌన్సిల్ ఈ ఆంక్షలకు ఆమోదముద్ర వేసింది. ఐతే యూరోపియన్ యూనియన్ గనుక తన ఆంక్షలు రద్దుచేస్తే తాము కూడా ఉపసంహరించుకుంటామని రష్యా విదేశాంగశాఖ చెప్పింది.

# తిరిగి అఫ్ఘానిస్థాన్‌కు వలస ప్రజలు

## ఇరాన్ నుండి 2.30 లక్షల మంది..

**కాబూల్ :** ఇరాన్ విధించిన గడువుతేదీ దగ్గరపడుతూ ఉండటంతో ఆ దేశం నుండి ఒక్క జూన్ నెలలోనే 2.30 లక్షలమందికిపైగా అక్రమ వలస ప్రజలు తిరిగి అఫ్ఘానిస్థాన్‌కు చేరుకున్నారు.ఈసంఖ్య రాబోయే రెండు వారాల్లో మరింతగా పెరుగుతుంది. ఈ ఏడాది జనవరి నుండి దాదాపు 6.92 లక్షలమంది అఫ్ఘానిస్థాన్‌కు తిరిగి వెళ్ళిపోయారు. వీరిలో 70 శాతం మందిని ఇరాన్ ప్రభుత్వమే బలవంతంగా తిప్పిపంపింది. ఇటీవలి వారాల్లో ఇరాన్ నుండి స్వదేశం చేరుకున్న ఆఫ్ఘన్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఐక్యరాజ్యసమితి మైగ్రేషన్ ఏజన్సీ తెలియజేసింది. అధికారిక పత్రాలులేనివారంతా జులై ఆరోతేదీ లోపు దేశం విడిచి వెళ్ళిపోవాలని తుది గడువు నిర్దేశించినట్లు ఇంతకుముందే ఇరాన్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జూన్ 1 నుండి 28వ తేదీ వరకూ 2,33,941 మందిని అఫ్ఘానిస్థాన్‌కు ఇరాన్ తిప్పిపంపిందని అంతర్జాతీయ వలసల సంస్థ అధికార ప్రతినిధి అవంద్ అజీజ్ చెప్పారు. జూన్ 21 నుండి ఎనిమిది రోజుల వ్యవధిలో రికార్డుస్థాయిలో 1,31,900 మంది ఇరాన్ వదిలివెళ్ళిపోయారని చెప్పారు. కొద్దిరోజులుగా ఇలా తిరిగి వెళ్ళిపోతున్నవారిసంఖ్యరోజుకు 30,000వేలుగా నమోదైనట్లు అధికారులు చెప్పారు. పశ్చిమ అఫ్ఘానిస్థాన్ సరిహద్దు కేంద్రం క్వాబాకు బస్సులను భారీసంఖ్యలో ఇరాన్ ప్రభుత్వం నడుపుతున్నది. ఇలా వెళ్ళిపోతున్నవారిలో వ్యక్తులు త క్కువగా ఉండగా కుటుంబాలేఎక్కువగా ఉన్నాయి. భార్యాభర్త, పిల్లలు, ఇతర సామాగ్రితో తరలివెళుతున్నారు.



ప్రపంచంలో అత్యంత పేదరికదేశమైన అఫ్ఘానిస్థాన్ నుండి లక్షలమంది ప్రజలు ఉపాధికోసం, మనుగడకోసం ఇరాన్, పాకిస్థాన్ దేశాలలోకి అక్రమంగా చొరబడుతున్నారు. దశాబ్దాలుగా జరుగుతున్న యుద్ధ వాతావరణం నుండి గడచిన నాలుగు సంవత్సరాలుగా అఫ్ఘానిస్థాన్ క్రమంగా ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నది. అఫ్ఘానిస్థాన్ విదేశాంగమంత్రి అమిర్ ఖాన్ ముత్తాఖీ వలస ప్రజలు తిరుగుముఖం పట్టడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రెండు దేశాలమధ్య ఈ విషయంలో ఒక సమన్వయపూర్వకమైన యంత్రాంగాన్ని ఏర్పాటుచేసి హడావుడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఇరాన్‌కు విజ్ఞప్తి చేశారు.



ప్రత్యేకించి ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం వల్ల ప్రజలు గణనీయంగా స్వదేశం చేరుకున్నారు. సమియుల్లా అహ్మదీ (28) అనే యువకుడు మాట్లాడుతూ మొదటిసారి తాను తన మాతృదేశం అఫ్ఘానిస్థాన్ సరిహద్దుల్లోకి అడుగుపెట్టానని వ్యాఖ్యానించారు. ''నేను ఇరాన్‌లోనే పుట్టాను, కానీ అక్కడ అఫ్ఘానిస్థాన్ ప్రజల పరిస్థితి ఎలా ఉందంటే, మీరు ఎంత మంచివారనేది ముఖ్యం కాదు, మీ దగ్గర సరైన అర్హత పత్రాలు ఉన్నాసరే మీకు ఇరానీ ప్రజలు ఎంతమాత్రం గౌరవం ఇవ్వరు'' అని ఆవేదన వ్యక్తం చేశారు.

## గాజా స్ట్రిప్‌లో బాంబుదాడులు

### ఇళ్ళు వదలిపోతున్న వందలాది పాలస్తినా కుటుంబాలు



**గాజా :** గాజాస్ట్రిప్ వ్యాప్తంగా ఇజ్రాయెల్ భారీ ఎత్తున బాంబుల వర్షం కురిపిస్తుండటేవందలాది పాలస్తినా కుటుంబాలు నిరాశ్రయం అవుతున్నాయి. యుద్ధం మొదలైన తర్వాత ఎన్నడూ లేనివిధంగా, ఇళ్ళు ఖాళీచేసి వెళ్ళిపోవాలని ఇజ్రాయెల్ సైన్యం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ప్రజలు దిక్కుతోచక ఇళ్ళు వదలి ఎక్కడికో తెలియని గమ్యానికి బయలుదేరారని ప్రత్యక్ష సాక్ష్యులు చెప్పారు. గాజా నగరంలో అల్ అహ్లి ఆసుపత్రిలో పెద్దసంఖ్యలో చికిత్సలు తీసుకుంటున్న గాయపడిన రోగులు ఆసుపత్రి వదలి బయలుదేరారు.అదేసమయంలోఐదుగురుమృతదేహాలను సహాయబృందాలు స్వాధీనం చేసుకున్నాయి. సుజైయా, తుఫ్ఫాహ్, జైతౌన్ లలో గగనతలం నుండి భారీ ఎత్తున బాంబుదాడులు చేస్తుంటే ఎటూ పాలుపోని కుటుంబాలు మునుపెన్నడూలేని రీతిలో ఇళ్ళు వదలి వెళుతున్నాయి. దీనిని సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో అప్‌లోడ్ అవుతున్నాయి. ఉత్తర గాజా నుండి ప్రజలు ఇళ్ళు వదలివెళ్ళిపోవాలని ఐడిఎఫ్ ముందుగానే ప్రకటనలు గుప్పించింది. గాజాలో శాంతి ఒప్పందం చేసుకోవాలని, సంధి చేసుకోవాలని నెతన్యాహూపై ట్రంప్ నుండి ఒత్తిడి పెరుగుతున్న తరుణంలో తిరిగి బాంబుదాడుల హోరు ఉధ్ధృతమైపోయింది. ఆదివారంనాడు ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో కనీసం 81 మంది మరణించారు.



**అమెరికాకు ఇరాన్ మంత్రి షరతు**

# చర్చలు కావాలంటే నోరు అదుపులో పెట్టుకోండి

**టెహ్రాన్ :** దాడులు చేస్తామంటూ తరచుగా చేస్తు న్న ప్రకటనలు మానుకోవాలని అమెరికా ప్రభుత్వానికి ఇరాన్ విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి మాజిద్ తఖ్త్ రావంచి షరతు విధించారు. సోమవారంనాడు ఆయన అమెరికన్ వార్తాసంస్థతో మాట్లాడుతూ, తదుపరి ఇరాన్‌లో అణు చర్చలు జరపాలని అమెరికా గనుక ఆశపడుతున్నట్లయితే, ఇకమీదట ఇరాన్‌పై దాడులు చేస్తామంటూ చేసే ప్రకటనలు కట్టిపెట్టాలని కోరారు. నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. ఇరాన్‌తో త్వరలో మళ్ళీ చర్చలు ఉంటాయని ట్రంప్ నాలుగురోజుల క్రితమే ప్రకటించారు. ఈ వారంలోనే చర్చలకు తిరిగి రావాలని మధ్యవర్తుల ద్వారా ట్రంప్ ఇరాన్‌కు చెప్పారని, కానీ చర్చలు జరగాలంటే, ఇరాన్‌పై దాడుల గురించి ప్రకటనలు లేకుండా తగిన హామీ ఉండాలని, ఇంత ముఖ్యమైన అంశం మీద తన వైఖరిని ట్రంప్ స్పష్టం చేయడంలేదని తఖ్త్ రావంచి అన్నారు. జూన్ 21వ తేదీన ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు చేసి అమెరికా ప్రత్యక్షంగా యుద్ధరంగంలోకి దిగింది. ఇరాన్ ప్రతిదాడులు ప్రారంభించిన తర్వాత కాల్పుల విరమణ ప్రకటనలు ట్రంప్ నుండి వెలువడ్డాయి. ఆ తర్వాత కూడా ఇరాన్‌పై దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరికలు గుప్పిస్తూనే చర్చలకు రావాలని ఇరాన్‌పై ఒత్తిడి చేస్తున్న దశలో ఇరాన్‌మంత్రి పైవిధంగా స్పందించారు. అదేవిధంగా అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఎఇఎ)కు ఎలాంటి సహకారం ఇవ్వకూడదని ఇరాన్ పార్లమెంటు గడచిన బుధవారంనాడు ఒక తీర్మానం చేసింది. ఐఎఇఎ డైరెక్టర్ జనరల్ గ్రాస్సిని కూడా ఇరాన్‌లోకి అడుగుపెట్టనీయకూడదనీ, తమ అణు శుద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కేంద్రాలలో నిఘా నేత్రాల ఏర్పాటును, పర్యవేక్షణను అనుమతించకూడదని పార్లమెంటు తీర్మానించింది. ఈ దశలో ఇరాన్–అమెరికా మధ్య ఆరో విడత చర్చలపై సందేహాలు రేకెత్తుతున్నాయి.

**ఇరాన్‌కు నజరానాలిచ్చేదిలేదు : ట్రంప్**

దాడుల గురించి పదేపదే మాట్లాడకూడదంటూ ఇరాన్‌మంత్రి తఖ్త్ రావంచి షరతు విధించిన తర్వాత సోషల్ మీడియా వేదికగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్పందించారు. అణు చర్చలకు వచ్చిన ఇరాన్‌కు ఎలాంటి నజరానాలూ ఇచ్చేదిలేదని అన్నారు. డెమోక్రటిక్ సెనేటర్ క్రిస్ కూన్స్ చేసిన వ్యాఖ్యలపై ట్రంప్ స్పందిస్తూ, ఇరాన్‌కు నజరానాలు ఇస్తున్నామని ఆయన తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఇరాన్‌లో అణు కేంద్రాలపై దాడులు చేసిన తర్వాత తాను ఇంతవరకూ ఆ దేశంతో మాట్లాడలేదని, ఎలాంటి సందేశం పంపలేదన్నారు. చర్చలకు రావాలని ట్రంప్ తమకు మధ్యర్తులతో సందేశం పంపారని ఇరాన్‌మంత్రి తఖ్త్ చెప్పడాన్ని తోసిపుచ్చారు.

# రాడార్‌లో హిడ్మా..?

(మొదటి పేజీ తరువాయి)

దేవా, కేంద్రకమిటీ సభ్యులు సుజాత, పుల్లూరి ప్రసాద్ రావ్‌లు ఉన్నారని అనుమానిస్తున్నారు. దీంతో హిడ్మా టార్గెట్‌గా భద్రతాదళాలు ఆపరేషన్ ప్రారంభించారు. ఈ క్రమంలోనే నేషనల్ ఏరియా పార్క్ నుంచి అబూజ్‌మడ్ కారిడార్ వరకు భద్రతా బలగాలు బృందాలుగా విడిపోయి అడవులను జల్లెడపడుతున్నాయి. ఆపరేషన్ కర్రిగుట్టల్లో పోలీసులకు హిడ్మా దొరికినట్టే దొరికి తప్పించుకున్నారు.బీజాపూర్‌తెలంగాణ సరిహద్దులైన కర్రెగుట్ట అడవుల్లో 21 రోజుల పాటు సాగిన ఈ ఆపరేషన్‌లో మావోయిస్టు ముఖ్య నేతలు మావోయిస్టు ప్రధాన కార్యదర్శి సంబాల కేశవరావు, తెలంగాణ రాష్ట్ర కమిటి సభ్యుడు భాస్కర్, కేంద్ర కమిటి సభ్యులు గాజర్ల రవి, జోనల్ కమిటి సభ్యురాలు అరుణ, సహాయకురాలు అన్జులతో పాటు సధనపల్లి చందు, సోడి నర్సింగ్‌రావు, అల్సు, దుగ్గా వెంకల్‌ను మరణించారు. ఇన్విటేషన్ అంబూష్ పేరిట వందల మంది జవాన్ల ఊచకోతకు కారణమైన హిడ్మా కారణమని భద్రతదళాలు భావిస్తున్నాయి. అలాగే హిడ్మాపై తెలంగాణ, ఛత్తీస్ ఘఢ్ సహా పలు రాష్ట్రాల్లో కేసులు నమోదయ్యాయి, విధ్వంసకర ఘటనల్లో ఆయుధాల సరఫరాలో కీలకసూత్రధారిగా గుర్తించారు. ఇతనిపై ప్రభుత్వం కోటిన్నరకు పైగా రివార్డ్ ఉంది. హిడ్మా ఆచూకీ కోసం ఏళ్లనుంచి ఎన్ఐఏ, ఎస్ఐబి, ఐబి అధికారులు గాలిస్తున్నారు.ఇప్పటికే ఏడాదిన్నరలో 550 మందికి పైగా మావోలను మట్టుబెట్టి వేలాది మంది మావోలను సరెండర్ చేసి దండకారణ్యంలో భద్రతా దళాలు ఆధిపత్యం సంపాదించాయి. సారి హిడ్మాను తమ రాడర్ నుంచి వదిలే ప్రసక్తేలేదని భద్రతాదళాలు ధీమాగా ఉన్నాయి.

ఈ క్రమంలోనే భూఉపరితలానికి 1500 అడుగుల ఎత్తులో హైరెజల్యూషన్ కెమెరా డ్రోన్లతో హిడ్మా కదలికలను భద్రతబలగాలు పసిగడుతున్నాయి.

## చర్చలు ఎందుకు జరపదు?

(మొదటి పేజీ తరువాయి)

నక్సలైట్లను అంతం చేస్తామని కేంద్ర మంత్రి అమిత్‌షా ప్రకటించడం దుర్మార్గమన్నారు. జూలై 4 వ తేదీన ఎల్‌బి స్టేడియంలో జరగనున్న గ్రామస్థాయి అధ్యక్షుల సమావేశం ఏర్పాట్లను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ జూలై 4న జరిగే కాంగ్రెస్ గ్రామస్థాయి అధ్యక్షుల సమావేశానికి ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పాల్గొంటారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షుల నుండి, మండల, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాల రాష్ట్ర స్థాయి నేతల వరకు దాదాపు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారని చెప్పారు. కేంద్రంలో ఫాసిస్ట్ మోడీ పాలనకు వ్యతిరేకంగా ఖర్గే ఇక్కడకు వస్తున్నారన్నారు. ఎల్‌బి స్టేడియంను మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్ యాదవ్, ఎంఎల్‌ఎ దానం నాగేందర్, సీనియర్ నాయకులు వి.హనుమంతరావు, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిణ్ రెడ్డి, టిజిసాట్ చైర్మన్ శివసేనరెడ్డి, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ సొసైటీ వైస్ చైర్మన్ ఫహీం ఖురేషి తదితరులు పరిశీలించారు. సమావేశానికి వచ్చే ప్రతినిధులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని, స్టేజి, పార్కింగ్, విఐపి ఎంట్రెన్స్ తదితర ఏర్పాట్లను వారు కలియతిరిగి చూశారు.

## పూర్తిచేయండి

(మొదటి పేజీ తరువాయి)

అంశాలపై సిఎంతో సిపిఐ నాయకులు చర్చించారు. గ్రామ పంచాయతీ కార్మికులు, అంగన్‌వాడీ, ఆర్‌టిసి కార్మికుల సమస్యలతో పాటు ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అబ్దుల్లాపూర్మెట్, చేవెళ్ల, వరంగల్, భూపాలపల్లి, మేడ్చల్ ప్రాంతాలలో ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న పేద ప్రజలకు పట్టాలు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డిని కోరారు. పంచాయతీ వర్కర్స్, ఇతర అంగన్‌వాడి, మధ్యాహ్న భోజనం, చిన్న ఉద్యోగస్తులు అందరికీ ప్రతినెల జీతాలను వెంటనే అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్‌టిసిలో యూనియన్ ఎన్నికలు నిర్వహించి ప్రజాస్వామ్య ప్రక్రియను పునరుద్ధరించాలని, నిజాం షుగర్ ఫ్యాక్టరీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదే విధంగా 800 మెగావాట్లు, 200 మెగావాట్లు థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు, కిన్నెరసాని జూ పార్క్, నియోజకవర్గ సమస్యలపై సిఎం రేవంత్ రెడ్డికి వివరించారు. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని సిపిఐ నేతలకు హామీ ఇచ్చారు.

# బిజెపికి ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా

### తన అనుచరులను బెదిరించారని ఆరోపణ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ బిజెపిలో కీలక పరిణామం చోటుచేసుకుంది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేశారు. రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగుతున్న సమయంలోనే ఆయన ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీ నాయకత్వంపై తీవ్ర ఆరోపణలు చేసిన ఆయన, ఇకపై బిజెపిలో కొనసాగలేనని స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళితే.. రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవి ఎన్నికల్లో పోటీ చేసేందుకు రాజాసింగ్ సోమవారం మధ్యాహ్నం తన మద్దతుదారులతో కలిసి నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ క్రమంలో తన అనుచరులను కొందరు నేతలు బెదిరించారని ఆయన ఆరోపించా రు. ఈ పరిణామంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తనరాజీనామా లేఖను కేంద్ర మంత్రి, ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి అందచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజాసింగ్ పార్టీ అధిష్టానం పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం కేంద్రంలోని పెద్దలకు ఇష్టం లేదు. అందుకే ఇలాంటి పరిస్థితులు సృష్టిస్తున్నారన్నారు. అధ్యక్షుడిని ముందే నిర్ణయించుకుని, ఎన్నిక పేరుతో నాటకాలు ఆడుతున్నారు' అని ఆయన ఆరోపించారు. 2019 నుంచి పార్టీ కోసం ఎన్నో కష్టాలు పడ్డానని, పార్టీ కోసమే తాను ఉగ్రవాదులకు టార్గెట్‌గా మారానని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకురావడం కోసం ఎంతో కష్టపడుతున్నామని, కానీ మాకు పార్టీలోనైనా సరైన గుర్తింపు దక్కడం లేదని వాపోయారు. ఇక బిజెపిలో కొనసాగలేనని.. మీకో దండం.. మీపార్టీకో దండం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.



తెలంగాణ బిజెపి అధ్యక్షుడి గా రామచందర్‌రావు ఎంపిక షాకింగ్‌కి గురి చేసిందన్నారు. తాజా పరిణామంతో తెలంగాణ బిజెపిలో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడినట్లయింది.

**వారి మౌనం అంగీకారంగా భావించవద్దు : బిజెపిపై రాజాసింగ్ సంచలన ట్వీట్...** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బిజెపికి రాజీనామా చేసిన అనంతరం 'ఎక్స్' వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ బిజెపి నూతన అధ్యక్షుడిగా ఒక పేరు ప్రచారంలోకి రావడంతో రాజాసింగ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ పార్టీకి రాజీనామా చేశారు. ఆయన తన రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డికి అందజేశారు. అనంతరం ఆయన 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, చాలామంది మౌనంగా ఉన్నంత మాత్రాన దానిని అంగీకారంగా భావించవద్దన్నారు. 'నేను నా ఒక్కడి గురించే మాట్లాడటం లేదు. మనల్ని నమ్మి, మన వెంట నిలిచిన లెక్కలేనంత మంది కార్యకర్తలు, ఓటర్ల తరఫున మాట్లాడుతున్నాను. వారంతా ఈరోజు తీవ్ర నిరాశకు గురయ్యారు' అని రాజాసింగ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. నమ్మకంతో పార్టీ వెంట నడిచిన కార్యకర్తలు, మద్దతుదారులు ప్రస్తుతం తీవ్ర నిరాశలో ఉన్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రామచందర్ రావు (మొదటి పేజీ తరువాయి)

ఉంది. ముందుగా అనుకున్నట్లే రామచంద్రరావు ఎంపికకు ఒకే ఒక్క నామినేషన్ దాఖలు అయ్యే విధంగా పార్టీ అగ్రనాయకులు వ్యవహరించా రు. ఎమ్మెల్యే రాజాసింగ్ పోటీకి ప్రయత్నించినా, ఆ తర్వాత ఆయన విరమించుకుని, ఏకంగా పార్టీకే రాజీనామా చేశారు. తెలంగాణ బిజెపి అధ్యక్ష ఎన్నికకు పార్టీ అధిష్టానం సోమవారం నామినేషన్లు స్వీకరించింది. హైదరాబాద్ నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఎన్నిక ఇన్‌చార్జ్‌లు నామినేషన్లు స్వీకరించారు. సాయంత్రం 5 గంటలకు నామినేషన్ దాఖలకు గడువు ముగిసింది. రామచందర్‌రావు నామి నేషన్ దాఖలు చేసే కార్యక్రమంలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు డికె.అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలు పాల్గొన్నారు. నామినేషన్ దాఖలకు గడువు ముగిసే సమయానికి రామచందర్‌రావు ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆయన ఎన్నిక లాంఛనమైంది. అధికారక ప్రకటనే మిగిలింది. ఎన్నిక షెడ్యూల్ ప్రకారం జూలై 1న రాష్ట్ర నూతన అధ్యక్షుడి పేరును పార్టీ అధిష్టానం ప్రకటించనుంది. బిజెపి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా అధ్యక్ష ఎన్నికకు నామినేషన్ దాఖ లు చేసేందుకు పార్టీ కార్యాలయానికి వచ్చారు. నాటకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన నామినేషన్ దాఖలు చేయలేదు. బిజెపి అధ్యక్ష ఎన్నిక రేసులో మొదటి నుంచి ముందు వరుసలో ఉన్న ఎంపిలు ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్ చివరలో వైదొలిగారు. కేంద్ర నాయకత్వంతో రామచందర్ రావు వైపు మొగ్గు చూపడంతో వీరు అధ్యక్ష ఎన్నికకు నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో వారు పెట్టుకున్న ఆశలు అడియాశలు అయ్యాయి.

**విద్యార్థి నేత నుంచి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా..** ఎన్.రాంచందర్ రావు 1959 ఏప్రిల్ 27న హైదరాబాద్‌లో జన్మించారు. రైల్వేడిగ్రీ కళాశాలలో విద్యార్థి యూనియన్ అధ్యక్షుడిగా పనిచేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం కార్యదర్శిగా సేవలందించారు. అనంతరం బిజెవైఎం తొలి రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఎల్‌ఎల్‌బి పట్టభద్రుడైన ఆయన హైకోర్టు న్యాయవాదిగా చేస్తున్నారు. బిజెపి లీగల్ సెల్ కన్వీనర్‌గా, జాయింట్ కన్వీనర్‌గా సేవలందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బిజెపి అధికార ప్రతినిధిగా, ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడిగా కూడా పనిచేశారు. 2015 నుంచి 2021 వరకు పట్టభద్రుల ఎమ్మెల్సీగా పనిచేశారు.

### ఎపి బిజెపి అధ్యక్షుడిగా మాధవ్ పేరు ఖరారు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడి ఎంపిక కొలిక్కి వచ్చింది. అధ్యక్ష పదవికి మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ పేరును ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆయన.. గతంలో శాసన మండలిలో బిజెపి ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు. ఆర్‌ఎస్‌ఎస్, బిజెవైఎంలో బాధ్యతలు నిర్వర్తించారు. మాధవ్.. బిజెపి సీనియర్ నేత, దివంగత చలపతిరావు కుమారుడు. ఆయన తండ్రి రెండుసార్లు ఎమ్మెల్సీగా పనిచేశారు.

## పలువురి దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. కాగా ఈ ఘటనలో ఇప్పటికి 12 మంది మృతి చెందగా మరో 35 మందికి పైగా గాయపడ్డారు. అగ్ని ప్రమాదం పట్ల తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర సంఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు గవర్నర్ తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ మరియు కర్మాగారాల ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.దానకిషోర్‌తో మాట్లాడి బాధితులకు సాధ్యమైనంత సహాయం, ఉత్తమ వైద్య సహాయం అందించాలని ఆదేశించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) అధ్యక్షులు బి.మహేష్‌కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు ఆయన సంతాపాన్ని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో చిక్కుకుని తీవ్రంగా గాయపడిన కార్మికుల ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడం బాధాకరమని అన్నారు. ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికార యంత్రాంగాన్ని కోరారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులను ఆదేశించారు.

**సిపిఐ విచారం...** సంగారెడ్డి జిల్లా, పాశమైలారంలో సిగాచి రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలిన ఘటనలో 12 మంది మరణించడం పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరంలో ఎగిరి పడటమంటే పేలుడు ఎంత తీవ్రంగా ఉన్నదో అర్థమవుతుందన్నారు. ఈ ఘటనలో అనేక మంది క్షతగాత్రులయ్యారని, వారందరికీ ప్రభుత్వం నుండి ఉచిత చికిత్స అందించాలని కోరారు. చనిపోయిన కుటుంబాలకు, క్షతగాత్రులకు ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలని డిమాండ్ చేశారు.మృతి చెందిన వారికి సంతాపాన్ని, వారి కుటుంబాలకు సానుభూతిని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవాలనిసాంబశివరావు కోరారు.

## సిఎం రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

వివరాలు అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని సంబంధిత అధికారులకు సిఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని సిఎం తెలిపారు. కాగా రియాక్టర్ పేలి ప్రమాదం జరిగిన సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు పాశమైలారం పారిశ్రామిక వాడలో సీగాచి కెమికల్స్ పరిశ్రమను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మంగళవారం సందర్శించనున్నారు. ఉదయం 9 గంటలకు ఘటనాస్థలిని సందర్శించి ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తారు. అనంతరం పేలుడులో మరణించిన కార్మిక కుటుంబాలను సిఎం కలిసి ఓదార్చనున్నారు. పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కూడా సిఎం రేవంత్‌రెడ్డి పరామర్శించనున్నారు. ఇదిలా ఉండగా, క్షేత్రస్థాయిలో జరుగుతున్న సహాయక చర్యలను ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు అక్కడున్న మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు అక్కడ జరుగుతున్న సహాయక చర్యలపై ముఖ్యమంత్రి డిజిపి, సిఎస్‌తో సమీక్ష నిర్వహించారు. ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న సహాయక చర్యలను నిరంతరాయంగా కొనసాగించేందుకు, వాటిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వం తరఫున ఒక కమిటీని ఏర్పాటు చేశారు. సిఎస్ రామకృష్ణారావు అధ్వర్యంలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ సిఎస్, లేబర్ డిపార్టుమెంట్ పిఎస్, హెల్త్ సెక్రెటరీ, ఫైర్ సర్వీసెస్ అడిషనల్ డిజిపి ఈ కమిటీలో సభ్యులుగా నియమించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను సిఫారసు చేసే బాధ్యతలను ఈ కమిటీకి అప్పగించారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

## భారీ పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

గాయపడి ధృవ ప్రణామ్ హాస్పిటళ్లలో చికిత్స పొందుతున్న క్షత గాత్రులను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పరామర్శించారు. బాదిత పేషంట్ల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లు మంత్రికి వివరించారు. బాదితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఇందుకు అయ్యే ఖర్చు మొత్తాన్ని ప్రభుత్వం భరిస్తుందని డాక్టర్లకు మంత్రి సూచించారు. ట్రీట్‌మెంట్‌లో ఎటువంటి కాంప్రమైజ్ ఉండొద్దని ఆదేశించారు. బాదితుల ఆరోగ్యం కుదట పడే వరకు హాస్పిటల్స్ లోనే ఉండి వారికి అవసరమైన వైద్య సహాయక సేవలు అందించాలని జిల్లా డిఎంహెచ్ ఓను ఇతర మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లను మంత్రి ఆదేశించారు. చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులను హాస్పిటల్ వద్ద మంత్రి పరామర్శించి వారిని ఓదార్చారు . జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. బాదిత కుటుంబాలకు అండగా ఉంటామని వారికి మంత్రి భరోసా నిచ్చారు. చికిత్స అయ్యే ఖర్చు మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని ఎవరూ ఆందోళన చెందొంద్దన్నారు. ఈ దుర్ఘటనలో గాయపడిన మృతి చెందిన వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. పాశమైలారం దుర్ఘటన జరిగిన కొద్ది సమయం లోనే ప్రభుత్వ యంత్రాంగం వేగంగా స్పందించి వార్ రూం పెట్టడం జరిగిందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. బాధితులను త్వరగా ఆసుపత్రికి తరలించారని, 12 మందికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారన్నారు. వారికి శ్వాసక్రియ ఇబ్బందికరంగా ఉందని చెప్పారు. పరిశ్రమల్లో భద్రతపై త్వరలోనే ఒక కమిటీ వేస్తామని, అధిక పనిగంటలపై కార్మికులు ఫిర్యాదు చేస్తే లేబర్ కమిషన్ దర్యాప్తు చేస్తుందని మంత్రి వివరించారు.

**సంగారెడ్డి కలెక్టరేట్లో కంట్రోల్ రూం ఏర్పాటు ...**

పారిశ్రామిక వాడలోని సిగాచి పార్మా పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాద బాదితులకు రక్షణ చర్యలు అందించడం కోసం సంగారెడ్డి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. ప్రమాద భాదితుల వివరాలు తెలుసుకోవడానికి వారికి తక్షణ సహాయ చర్యల కోసం 08455 276155 నెంబర్ తోకూడిన కంట్రోల్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తక్షణ సహాయ చర్యల కోసం ప్రమాద భాదితుల వివరాల కోసం ఈ నెంబరులో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

**పరిశ్రమల వద్ద భాదిత కుటుంబీకులు ఆందోళన**

పటాన్‌చెరు పాశమైలారం పరిధిలోని సిగారి పరిశ్రమలో అగ్ని ప్రమాదం జరిగి పది గంటలు గడుస్తున్నా అందులో పనిచేస్తున్న తమ కుటుంబ సభ్యుల ఆచూకి తెలియడం లేదని కార్మికుల కుటుంబ ఆచూకి తెలియడం లేదని కార్మికుల కుటుంబ సభ్యులు పరిశ్రమ గేటు ఎదుట ఆందోళనకు దిగారు. అధికారులు వెంటనే స్పందించి వారి ఆచూకి తెలపాలంటూ రోదిస్తున్నారు. కంపెనీలో ఉదయం షిఫ్ట్‌లో 140 మందికి పైగా కార్మికుల సిబ్బంది పనిచేస్తుండగా అధికారుల లెక్కల ప్రకారం కేవలం 90 మంది మాత్రమే అని వెల్లడించారు. శిథిలాల కింద పది ఉన్నట్లు చెప్తున్నా అంతకు మించిన స్థాయిలో కార్మికుల ప్రమాదంలోచిక్కుకున్నట్లు తెలుస్తోంది . బిహార్, ఛతీష్ గడ్, ఓరిస్సా, ఆంధ్రాకు చెందినవారు. కావడంతో వివరాలు తెలియడం లేదు. ప్రమాద విషయం తెలిసినకార్మికుల కుటుంబ సభ్యులు తమ వారి ఆచూకి కోసం అటు ఆసుపత్రిలో వెతుకుతూ ఇటు అధికారులను ప్రాదేయపడుతున్న దృశ్యాలు అందరిని కలచి వేస్తున్నాయి. అధికారులు సమాచారం అందజేయడలో విఫలమవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గుడుపుతున్నారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## ''ప్రభుత్వ పథకాలు, సామాజిక అభివృద్ధి, సాంస్కృతిక'' అంశాలకు సలహా కమిటీ ఏర్పాటు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ''ప్రభుత్వ పథకాలు, సామాజిక అభివృద్ధి, సాంస్కృతిక'' అంశాలపైన తగిన సూచనలు చేసేందుకు ఎంఎల్‌సి ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ అధ్యక్షులుగా 20 మందితో సలహా కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిటీ సభ్యులుగా రచయితలు, కవులు, కళాకారులు, ప్రముఖులు, విద్యా వేత్తలు ఉన్నారు. కాగా సలహా కమిటీకి తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక భాష డైరక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణను కన్వీనర్‌గా నియమించారు. ఈ మేరకు పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఉత్తర్వులు జారీ చేశారు. సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా సాంస్కృతిక ప్రచారం, సామాజిక పరిస్థితులను ఈ కమిటీ అధ్యయనం చేసి, ప్రభుత్వానికి పలు సలహాలు, సూచనలు ఇవ్వనుంది. **సభ్యులు:** డాక్టర్ జి. వి.వెన్నెల, ప్రొఫెసర్ అలేఖ్య పుంజాల, సుద్దాల అశోక్ తేజ, బి.నర్సింగ్‌రావు, జయరాజ్, పల్లే నర్సింహ, సంగిశెట్టి శ్రీనివాస్, ప్రొఫెసర్ కోయి కోటేశ్వర్ రావు, డాక్టర్ పసునూరి రవీందర్, దరువు ఎల్లన్న, అంతడుపుల నాగరాజు, ఏపూరి సోమన్న, తదితరులు ఉన్నారు.

# ఎన్‌డిఏ ప్రభుత్వ విధానాలు ఎండగట్టాలి

- 9న నిర్వహించే సార్వత్రిక సమ్మెలో కార్మికులు, కర్షకులు పెద్దఎత్తున భాగస్వాములవ్వాలి
- వామపక్ష నాయకుల పిలుపు
- భారత్ అసమానతల దేశంగా మారుతుందని ఆవేదన



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం అవలభిస్తున్న ఉద్యోగ, కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాల ను నిరసిస్తూ 10 కేంద్ర కార్మిక సంఘా లు, జాతీయ స్థాయి స్వతంత్ర సమాఖ్యల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 9న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వామపక్షాల నాయకులు పిలుపునిచ్చారు. ముఖ్యంగా అనేక త్యాగాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్ల రూపంలో అమ లు చేసేందకు సిద్ధమైన బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వ విధానాలను ఎండగట్టేందుకు ఈ సమ్మెలో కార్మికులు, కర్షకు లు ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని వారు కోరా రు. సిపి(ఐ)ఎంరాష్ట్ర కార్యాలయం ఎన్‌బి భవన్‌లో సోమవారం వామపక్షా పార్టీల ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్రకార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ల పల్లి శ్రీనివాస రావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కళవేణి శంకర్, సిపి(ఐ) ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఐ(ఎం-ఎల్) మాస్ లైన్ సెక్రటేరియట్ సభ్యులు ఎం.హన్మేశ్, సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమెక్రసీ రాష్ట్ర నాయకులు సాదినేని వెంకటేశ్వరరావు, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనం సుధాకర్, సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేశ్ రాజా,ఎస్‌యుసిఐ రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్.మురహరి మాట్లాడారు.

ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ పాలకులు విధానాల కారణంగా దేశంలో సంపద అంతా కొద్ది మంది చేతుల్లో పోగు పడి పోవడంతో సంపన్న భారత్, పేదల భారత్‌గా రెండు భాగాలుగా వీడిపోయి అసమానతల దేశంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.దేశ సంపదలో 10 శాతం సంపద మాత్రమే 80 శాతం ప్రజల వద్ద ఉండగా, 40 శాతం సంపద 10 శాతం మంది చేతులో కేంద్రీకృతమై ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల కారణంగా కార్మిక వర్గ శ్రమను పెట్టుబడిదారులు రాజ్యాంగ బద్దంగా లూటీ చేసే అవకాశం ఏర్పడుతోందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో అవుట్ సోర్సింగ్ పేరుతో 70 శాతానికి కాంట్రాక్టు విధానంలో పనిచేయిస్తూ శ్రమ దోపిడికి పాల్పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వమే కాదు రాష్ట్ర ప్రభుత్వం సైతం ఆదే విధానాలను అవలభిస్తోందని విమర్శించారు. ఆర్థిక వృద్ధిలో దేశంలో ప్రపంచంలో నాల్గో స్థానంలో ఉందని గొప్పలు చెబుతున్న పాలకులు, ప్రజల కొనుగోలు సూచికలో 164 వ స్థానం, ఆకలి సూచికలో 101 వస్థానంలో ఎందుకు ఉందో సమాధానం చెప్పాలన్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతూ కోట్లాది మంది కార్మికులకు కనీస వేతనాలు కూడ అమలు చేయకుండా తీవ్ర అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం విధానాలను ఎండగడుతూ ఈనెల9వ తేదీనతలపెట్టిన స్వార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి చేశారు.

జాన్ వెస్లీ మాట్లాడుతూ కార్మికుల సమ్మె చేసే హక్కును కాలరాస్తు 8 గంటల పనివిధానాన్ని మెల్లమెల్లగా 12 గంటలకు పెంచుతూ కార్మికుల హక్కులను పూర్తిగా యాజమన్యాలకు అప్పగించడంలో భాగంగా కార్మిక చట్టలను కుదించి 4 లెబర్ కోడ్లను తీసుకురావడం ద్వారా కార్మిక వర్గానికి కేంద్ర ప్రభుత్వం తీరని ద్రోహం చేస్తోందన్నారు. అదేవిధంగా ఉపాధి హామి చట్టం అమలుకు రూ.2లక్షల కోట్లు అవసరం కాగా, కేవలం రూ.20వేల కోట్లను మాత్రమే కేటాయించడం ద్వారా ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర పనుతోందని, వీటన్నింటికి వ్యతిరేకంగా ఈ నెల 9న చేపట్టిన సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్ని కేంద్ర ప్రభుత్వానికి ఓ హెచ్చరిక పంపాలని కోరారు.

హమ్మేష్, వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ దేశంలో లాభాల బాటలో పయనించడమే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పులిస్తూ పూర్తిగా ఆర్ధిక పరిపుష్టితో ఉన్న ఎల్ఐసి రంగ సంస్థలో 10 శాతం విక్రయించడమంటే దేశ సంపదను ప్రైవేట్ శక్తులకు దోచి పెట్టడమేనన్నారు. ఇలాంటి అనేక ప్రజా వ్యతిరేఖ విధానాలను తిప్పికొట్టేందుకే నిర్వహించబోతున్న సార్వత్రిక సమ్మె కు వామపక్ష పార్టీలు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నాయని తెలిపారు.



# 'సమగ్ర సాంస్కృతిక విధానం' తేవాలి

## ప్రజానాట్య మండలి రాష్ట్ర సదస్సులో పలువురు వక్తల విజ్ఞప్తి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మనిషి జీవన విధానం, ఆలోచనలు, ఆచారాలు, అలవాట్లు, కట్టుబాట్లు, మతం, సంప్రదాయాలు, కళ సాహిత్యాలు, భాష అన్ని అంశాల సమగ్ర స్వరూపమే సంస్కృతి అని, దీనిని చాటి చెప్పేందుకు సమగ్ర సాంస్కృతిక పాలసీని ప్రభుత్వం ప్రకటించాలని పలువురు వక్తలు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో 'సమగ్ర సాంస్కృతిక విధానం ప్రకటించాలి' అని డిమాండ్ చేస్తూ రాష్ట్రస్థాయి కవులు, కళకారుల సదస్సును నిర్వహించారు. తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ముఖ్యఅతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టిజెఎస్ అధ్యక్షులు, ఎంఎల్‌సి ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, ఇప్టా సీనియర్ నాయకులు కందిమళ్ల ప్రతాపరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఇ.టి.నరసింహా కళవేణ శంకర్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ్మా, ఉపాధ్యక్షులు ఉప్పలయ్య, లక్ష్మీ నారాయణ, అరసం కార్యదర్శి రాపోలు సుదర్శన్, అరసం రాష్ట్ర నాయకులు కెవిఎల్, నళిని, కాంగ్రెస్ సాంస్కృతిక శాఖ రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు హాజరయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సమాజాన్ని మరింత ప్రగతి పథం వైపు తీసుకువెళ్లడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజన్యాటమండలి పనిచేయాలన్నారు. 1943లో ముంబాయిలో ఆవిర్భవించిన ఇప్టా నాటి నుంచి నేటి వరకు 'కళ కళ కోసం కాదు. ప్రజల కోసం' అనే నినాదంతో సమాజాన్ని సరైన మార్గంలో నడిపించేందుకు కృషి చేస్తోందన్నారు. ప్రజల కష్టాల నుంచి పుట్టినవే ప్రజా కళలని, ఆ కళాల ద్వారా ప్రజల కష్టాలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లడం కూడా సంస్కృతిలో ఓ భాగమన్నారు. సమాజంలోని అభ్యుదయవాదులంతా కమ్యూనిస్టు భావజాలం కలవారేనని, వారి కళలతో, గళాలతో ఈ సమాజాన్ని చైతన్యవంతం చేశారని, చేస్తున్నారని అన్నారు. ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ భావ వ్యాప్తిలో సాంస్కృతిక రంగానిదే కీలక పాత్ర అన్నారు. ప్రజలను జాగృతపరచడంలో ప్రజానాట్యమండలి నాటి నుంచి కీలక పాత్ర పోషించిందని, దానిని అదేవిధంగా కొనసాగించాలన్నారు. సమాజంలో విష సంస్కృతి పెచ్చరిల్లిపోతున్న నేపథ్యంలో కవులు, కళాకారులకు వ్యక్తీకరించే సంస్కృతిలో సృజనాత్మకత చాలా కీలకమని, దానిపైనే ప్రజా చైతన్యం ఆధారపడి ఉంటుందన్నారు. కందిమళ్ల ప్రతాపరెడ్డి మాట్లాడుతూ దేశంలో సాంస్కృతిక విధానం ఉండాలని ఎప్పటి నుంచో ఇప్టా పోరాడుతోందని, రాష్ట్రంలో కూడా ఈ విధానంకోసం తెలంగాణ ప్రజానాట్యమండలి నడుం బిగించడం హర్షణీయమన్నారు. మనిషి పుట్టిన వెంటనే ఆట పాట పుట్టిందని, వారసత్వంగా వచ్చిన జనపద కళారూపాలకు పరిరక్షించుకునేందుకు సాంస్కృతిక పాలసీ ఎంతో ఉపయోగపడనుందన్నారు. అంతకు ముందు రాష్ట్రంలో సమగ్ర సాంస్కృతిక విధానం ప్రకటించాలని వివిధ కళారంగాలకు చెందిన కళాకారులకు అన్ని సంక్షేమ పథకాలను లింక్ చేస్తూ ప్రత్యేక గుర్తింపు కార్డులను జారీచేయాలని తదితర అంశాలతో తీర్మానాన్ని తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె ప్రవేశపెట్టగా సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి అందజేయనున్నట్లు పల్లె నర్సింహ్మా తెలిపారు.

## కమ్యూనిజాన్ని అంతం చేయలేరు : డాక్టర్ కె.నారాయణ



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నక్సలైట్లతో చర్చల ప్రసక్తే లేదని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలపై సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్.కె. నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నక్సలైట్లను భౌతికంగా అంతమోందించగలరేమో కానీ ఆ భావాజాలాన్ని ఎవరూ అంతం చేయలేరన్నారు. ఇది దేశ రాజకీయ, సామాజిక అంశాలతో కూడిన అంశమని పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం నారాయణ ఓ వీడియో విడుదల చేశారు. 2026 మార్చి చివరి నాటికి నక్సలిజాన్ని అంతం చేస్తామన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు.



ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో

## 2న చలో అమెరికా రాయబార కార్యాలయం ముట్టడి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** భారతీయులపై అమెరికా దుర్మార్గపు చర్యలను ఆపాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఎఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈనెల 2న చలో అమెరికా రాయబార కార్యాలయం ముట్టడించనున్నట్లు ఎఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ తెలిపారు. ఈ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం ఖైరతాబాద్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ విధానాలు దేశానికి ప్రమాదకరమని, దేశాన్ని తిరోగమన దిశలో తీసుకెళ్లే విధానాలను అనుసరిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు వత్తాసు పలుకుతూ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రతిష్ఠను దిగజార్చే చర్యలను దేశ పౌరులు తిప్పికొట్టాలన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల భారత్ -పాక్ యుద్ధాన్ని తానే ఆపానని చెప్పడం చూస్తే, మన దేశ ప్రతిష్ఠను మోదీ తాకట్టు పెట్టాడనడానికి ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు. భారత పౌరులపై అమెరికా దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్నా ప్రధాని అభ్యంతరం చెప్పకపోవడం సిగ్గుచేటన్నారు. మోదీ, ట్రంప్ వల్ల ఆయా దేశాలకు ఒరిగిందేమి లేదని వారు ఉద్ఘాటించారు. అందుకే ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చామని, రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున యువజన సంఘ శ్రేణులు పాల్గొంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ ఖైరతాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు, కార్యదర్శి కాంపల్లి కళ్యాణ్, భగత్ సింగ్, నేతలు వంశీ,శేఖర్, బీమేష్, సుధాకర్, మధు, బాలరాజ్,రామ్ నాయుడు, నాగరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ మూకలకు అడ్డా బిఆర్‌ఎస్ కార్యాలయం

ఎఐసిసి కార్యదర్శి ఎస్ఎ. సంపత్‌కుమార్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ''బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. నేరస్తులకు, రౌడీ మూకలకు అడ్డాగా మారింది. రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు బిఆర్‌ఎస్ కార్యాలయం నుంచే జరుగుతున్నాయి. బిఆర్‌ఎస్ కార్యకలాపాలు అక్కడి నుండి తరలించాలి. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన బిఆర్‌ఎస్ భవన్‌ను స్వాధీనం చేసుకోవాలి'' అని ఎఐసిసి కార్యదర్శి ఎస్.ఎ. సంపత్‌కుమార్ అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత అభివృద్ధి తెలంగాణ సంప్రదాయం పెంపొందిస్తారని ఆనాడు ప్రభుత్వం భూమి కేటాయించిందని, అయితే గత 20 ఏళ్లలో బిఆర్‌ఎస్ భవన్‌లో ఏమి జరిగిందనే దానిపై ఆధారాలు సిద్ధం చేశామన్నారు. రాజకీయ పార్టీగా తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రజలకు చేరవేస్తారని ఆనాడు ప్రభుత్వం ఇచ్చిందని, కానీ నియమనిబంధనలకు విరుద్ధం గా బిఆర్‌ఎస్ భవన్‌లో కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. బిఆర్‌ఎస్ భవన్‌లో టివి ఛానెల్ నడిపించి యాంకర్ మరణాలకు కారకులు అవుతున్నారని పోలీసు కథనాలు స్పష్టం చేస్తున్నాయ ని, జర్నలిస్టు స్వేచ్ఛ మృతికి సంతోష్‌రావు సన్నిహితుడు పూర్ణ చందర్ కారణమని, తెలంగాణ ప్రభుత్వం రాయితీలను వెనక్కి తీసుకుని స్థలం స్వాధీనం చేసుకోవాలన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ ఖాతాలోకి కోట్లాది రూపాయల నిధులు ఏ రకం గా వచ్చాయనే విషయాన్ని ప్రభుత్వం తేల్చాలన్నారు. మాజీ మంత్రి జగదీష్‌రెడ్డికి రాజకీయ పరిజ్ఞానం సైతం తక్కువేనన్నారు.



# గుడిసెలు లేకుండా చేయటమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఇందిరమ్మ ఇండ్లను నిర్మిం చడం ద్వారా రాష్ట్రంలో గుడిసెలు అనేవి లేకుండా చేయాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్వరాష్ట్రంలో సొంత ఇంటి కోసం నిరుపేదలు కన్న కలలు గత ప్రభుత్వ నిర్వాకంతో కలగానే మిగిలిపోయిందని ఆరోపించారు. నిరుపేదలకు గృహ వసతి కల్పించడంలో భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం తలమానికంగా నిలిచేలా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామన్నారు. 'ఇందిరమ్మ ఇండ్ల'పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణంలో కొన్ని జిల్లాల పనితీరు మెరుగుపడాల్సిన అవసరం ఉందని సూచించారు. దేశంలో ఏ ప్రభుత్వం కూడా రూ.5లక్షలతో ఇండ్లను నిర్మించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసే ఇండ్లతో సంబంధం లేకుండా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామన్నారు. పేదవాడికి మరింత చేయూతనివ్వాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలమేరకు ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తున్నామని వివరించారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున రూ.22,500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, ఇప్ప టి వరకు 3 లక్షల ఇండ్లను మంజూరు చేశామని వివరించారు. ఇందు లో 1 లక్షా 23 వేల ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బిల్లులకోసం లబ్దిదారులు ఎదురు చూడాల్సిన పరిస్థితి లేకుండా ప్రతి సోమవారం నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లోకే నిధులను జమచేస్తున్నట్లు ఆయన పునరుద్ఘాటించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ కొలిక్కి వచ్చిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై దృష్టి సారించాలని, ఇందుకు అవసరమైన స్థలాలను గుర్తించాలని, వీలైనంత త్వరలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని మంత్రి పొంగులేటి అధికారులకు సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు వరంగల్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కరీంనగర్, నల్లగొండ, తదితర పట్టణాలలో కూడా ఇదే విధానాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## హెచ్‌ఐవి బాధితులకు 'చేయూత పెన్షన్' మంజూరు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** హెచ్‌ఐవి బాధితులు కొత్తగా నమోదు చేసుకున్న 14,084 మందికి 'చేయూత పెన్షన్'ను ప్రభుత్వం మంజూరు చేసింది. 2022 ఆగస్టు తర్వాత హెచ్‌ఐవి కేటగిరీలో కొత్తగా పెన్షన్లు మంజూరు కాలేదు. తాజాగా తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (టిజి ఎస్‌ఎసిఎస్) ఆధ్వర్యంలో కొత్తగా నమోదై న 14,084 మందికి, వారి అర్హతలను నిర్ధారించిన అనంతరం సెర్ఫ్ ద్వారా పెన్షన్లు మంజూరయ్యాయి. ఈ మేరకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి ధనసరి అనసూయ సీతక్క సోమవారం 14,084 మంది హెచ్‌ఐవి బాధితులకు కొత్తగా చేయూత పెన్షన్లు మంజూ రు చేస్తూ దస్త్రంపైన సంతకం చేశారు. ఈ పెన్షన్లు జూలై నెల నుంచి లబ్ధిదారులు అందునున్నాయి. హెచ్‌ఐవి బాధితులు పూర్తి స్థాయిలో పనిచేయలేని స్థితిలో ఉండటంతో పాటు, వారిపై నెల నెలా అధికంగా వైద్య ఖర్చులు పడుతున్నా యి. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పేదరికంతో బాధపడుతున్న హెచ్‌ఐవి బాధితుల జీవిత నాణ్యతను మెరుగుపరిచేందుకు చేయూత పథకం కింద ఈ సాయం అందించనున్నారు. ఇప్పటికే 34,421 మందికి నెలకు రూ.2016 చొప్పున పెన్షన్ అందుతోంది. ఇందుకు రాష్ట్రం నెలవారీగా రూ.6.93 కోట్లు ఖర్చు చేస్తోంది. ఈ నూతన లబ్ధిదారులకు ఈ ఆర్థిక సంవత్సరానికి అంచనా వ్యయం రూ.28.40 కోట్లు కాగా, కావాల్సిన నిధులు ప్రభుత్వం వద్ద సిద్ధంగా ఉన్నాయని అధికార వర్గాలు స్పష్టం చేశాయి.

ఇప్పటికే 4020 మంది డయాలసిస్ పేషెంట్లకు ఈ మద్యే పింఛన్ మంజూరు చేయగా.. తాజాగా హెచ్‌ఐవి బాధితులకు పింఛన్ మంజూరు చేయడంతో ఈ వర్గాలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపాయి.

**జిల్లాల వారీగా అర్హుల సంఖ్య:** హైదరాబాద్‌లో 3,019, నల్లగొండలో 1,388, ఖమ్మంలో 954, సూర్యాపేటలో 931, కరీంనగర్‌లో 833, ఆదిలాబాద్‌లో 482, భద్రాద్రి కొత్తగూడేంలో 556, హన్మకొండలో 825, జగిత్యాలలో 306, జనగాంలో 228, కామారెడ్డిలో 702, మహబూబ్ నగర్‌లో 452, నిజామాబాద్‌లో 528, పెద్దపల్లిలో 567, సంగారెడ్డిలో 1242, సిద్దిపేటలో 527, వికారాబాద్‌లో 544. అయితే జయశంకర్ భూపాలపల్లి, గద్వాల్, మంచిర్యాల, మెదక్, ములుగు, నాగర్కర్నూల్, నారాయణపేట, నిర్మల్, రంగారెడ్డి తదితర జిల్లాల్లో కొత్తగా ఏ ఒక్కరు కూడా నమోదు కాలేదని అధికారులు తెలిపారు.

## బిఆర్‌ఎస్‌ను బద్నామ్ చేసేందుకే కుట్ర

మాజీమంత్రి జగదీష్ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన కర్మ తమకు పట్టలేదని, ఫోన్ ట్యాపింగ్ కేసు పనికి మాలిన కేసు అని, కాంగ్రెస్ ప్రభుత్వంలోని తప్పులను కప్పి పుచ్చుకునేందుకే బిఆర్‌ఎస్‌ను బద్‌నామ్ చేసేందుకు కుట్రకు పాల్పడుతోందని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి జి.జగదీష్ రెడ్డి ఆరోపించారు. పోలీస్ డ్రెస్ వేసుకుని దొంగ వచ్చిన్నట్టుగా, మిలిటరీ డ్రెస్ వేసుకుని ఉగ్రవాది వచ్చినట్టుగా మీడియా ముసుగు వేసుకుని తమను కాలుస్తున్నారని మండిపడ్డారు. ఆధారాలు లేకుండా వార్తలు రాసి తమ వ్యక్తిగత హననానికి పాల్పడితే సహించేదిలేదని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ మాజీ ఎంపి లింగయ్య యాద వ్, ఎంఎల్‌సి కోటి రెడ్డి, మాజీ ఎంఎల్‌ఏలు భాస్కర్ రావు, భిక్షమయ్య గౌడ్‌తో కలిసి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం, ఆంధ్రా నుంచి తెలంగాణ విడిపోవడం ఇష్టంలేని వాళ్ళు కెసిఆర్‌పైన కక్ష కట్టారని కెసిఆర్, కెటిఆర్ పైన ఒక పథకం ప్రకారమే మీడియా హౌజ్‌లు కుట్రపూరితమైన కథనాలను ప్రసారం చేస్తున్నాయని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ విషయాలు అధికారికంగా ఎక్కడైనా వెల్లడించారా? అని ప్రశ్నించారు. మహాన్యూస్‌పై దాడి జరిగిందని ఎవరికీ తెలియ క ముందే చంద్రబాబు స్పందించారని, ఆయన ముందస్తు ప్రణాళిక ఏమిటో దీనిని బట్టి అర్థమవుతోందన్నారు. ఇష్టమొచ్చినట్టు రాసి ఇదే జర్నలిజం అంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.


## రాహుల్ ఆలోచనలనే కేంద్రం అమలు చేస్తోంది

రాజ్యసభ ఎంపి రేణుక చౌదరి

**ప్రజాపక్షం/ఖమ్మం:** రాహుల్ గాంధీ ఆలోచనలు చాలా గొప్పగా ఉంటాయని, అందుకే కేంద్రం రాహుల్ ఆలోచనలను అమలు చేస్తోందని రాజ్యసభ ఎంపి రేణుక చౌదరి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన విజయవంతం కావడంతో మోదీ దేశవ్యాప్తంగా చేసేందుకు ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కష్టపడుతున్నారని, ప్రజాపాలనను చూసి ఓర్వలేని బిఆర్‌ఎస్ విమర్శలు చేస్తోందన్నారు. ఖమ్మం ఆడబిడ్డనైన నేను జిల్లాను ఎక్కడికీ వెళ్లలేదని, త్వరలో తన సత్తా ఏంటో చూపిస్తానన్నారు. ఎంతమంది మంత్రులున్నా రేణుక కూడా జిల్లాలో ఉంటుందని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నేతలకు పోలీసులు కల్పిస్తున్న ఎస్కార్ట్స్‌ను విరమించుకోవాలని అన్నారు. తెలంగాణాలో కవిత పర్యటనకు డబ్బులు ఎక్కడ్నుంచి వస్తున్నాయని, ఆమె వెనుకాల ఉన్నది ఎవరో తేలాలని అన్నారు. పహల్గాం ఉగ్రదాడి చేసిన నలుగురిని ఇప్పటివరకు పట్టుకోక పోవడం ముమ్మాటికీ కేంద్ర వైఫల్యమే అన్నారు. సీజ్ ఫైర్‌తో పాకిస్తాన్ చర్చలు చేసిన కేంద్రప్రభు త్వం మావోయిస్టులతో చర్చలకు ఎందుకు ముందుకు రావడం లేదన్నారు.

ప్రక్క దేశాలైన నేపాల్, చైనాలతో శత్వం పొంచి ఉందని, దీనిని కేంద్రం అరికట్టడం లేదన్నారు. ఈ అంశాలన్నింటినీ పార్లమెంట్‌లో చర్చిద్దామంటే సమావేశాలు నిర్వహించడం లేదన్నారు. కేంద్ర వైఫల్యాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండగడుతుందనే ఉద్దేశ్యంతోనే పార్లమెంట్ సమావేశాలు నిర్వహించడం లేదన్నారు. కేంద్రం కుట్రతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం తో తెలంగాణకు అన్యాయం జరిగితే ఊరుకోబోమన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
ఇఇ, సర్కిల్-30, బేగంపేట్, సికింద్రాబాద్ జోన్.
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
NIT No. 17/EE-30/SDZ/GHMC/2025-26, తేది: 28.06.2025 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారంలో ప్రచురితమైనది. వివరాలకు https://tender.eprocurement.gov.inలో లాగ్‌ఇన్ అయి చూడవచ్చు. ఈవెంట్ల తేదీల వివరాలు క్రింది విధముగా: **పని పేరు:** 2025 బోనాలు సందర్భంగా మహంకాళి ఆలయం - 1 పనిలో కార్మికులను నిమగ్నం చేయడం. **అంచనా విలువ:** రూ.0.96లక్షలు, **బిడ్స్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది & సమయం / బిడ్ దాఖలుకు ఆఖరి తేది & సమయం:** 01.07.2025న మ.12.00గం.ల నుండి 04.07.2025న మ.12.05గం.ల వరకు, **అధికారి పేరు & చిరునామా:** ఇ.ఇ., సర్కిల్-30, జిహెచ్‌ఎంసి, సికింద్రాబాద్. సెల్ నెం. 7331181426 / 7995468066. **సంప్రదించవలసిన అధికారి చిరునామా:** శ్రీ సుబ్రమణ్య SVRNRD, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ - 30, బేగంపేట, సికింద్రాబాద్ జోన్, జిహెచ్‌ఎంసి. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://tender.telangana.gov.inలో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-30, బేగంపేట.
DIPR R.O. No. : 4392-PP/CL/ADVT/1/2025-26, Date: 30-06-2025



ప్రజాపక్షం
మంగళవారం, 01 జులై

# అమిత్ షా వితండవాదం

‘‘ఆయుధాలు చేతబట్టిన వారితో చర్చలు జరపరాదన్నది మా విధానం. ఆయుధాలు విసర్జించండి–లొంగిపోండి. మీరు లొంగిపోకపోతే 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని తుద ముట్టించాలని మేము నిర్ణయించాం. ఆదివాసీలు, పోలీసులను చంపుతున్న నక్సలైట్లను చంపవద్దా’’. ఇదీ కేంద్ర హోంశాఖ మాత్యులు అమిత్ షా పునరుద్ఘాటన. జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవానికై ఆదివారం నిజామాబాద్ ఆరుదెంచిన అమాత్యులు అక్కడ సభలో ప్రసంగిస్తూ పై విధంగా సెలవిచ్చారు. ఒక విధంగా అది సందర్భ రహిత ప్రస్తావన. పసుపు బోర్డు కోసం నిజామాబాద్ ప్రాంత రైతులు నాలుగు దశాబ్దాలుగా చేస్తున్న పోరాటం ఫలించిన వేళ, హోంమంత్రి ఆ బోర్డు వల్ల రైతులకు కలిగే మేళ్ల గూర్చి, నరేంద్రమోదీ ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న పథకాల గూర్చి ఎంతైనా చెప్పుకోవచ్చు. వ్యవసాయాన్ని కార్పొరేటీకరించేందుకు మోదీ ప్రభుత్వం తెచ్చిన మూడు చట్టాలకు వ్యతిరేకంగా దేశ రైతాంగం ఢిల్లీ–పంజాబ్ సరిహద్దుల్లో దాదాపు రెండు సంవత్సరాల పాటు సాగించిన ఎడతెగని ఆందోళన పర్యవసానంగా మోదీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా తొలిసారి రైతులకు క్షమాపణలు చెప్పి ఆ చట్టాలను ఉపసంహరించుకుంది. ఆ సందర్భంగా పంటలకు మద్దతు ధరలకు చట్టబద్ధ రక్షణ (లీగల్ గ్యారంటీ) ఇవ్వాలన్న రైతుల డిమాండ్ పట్ల సానుకూలత వ్యక్తం చేసింది. అయితే ఏగనామం పెట్టింది. ఆ డిమాండ్ సాధనకై రైతులు ఏడాదిన్నరగా తిరిగి ఆందోళన చేస్తున్నారు. అయినా ప్రభుత్వం నుంచి ఎట్టకేలకు చర్చలతో సాగతీత తప్ప నిర్దిష్ట చర్యలకు హామీ లేదు. డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ జాతీయ రైతు కమిషన్ సిఫారసు ప్రకారం మద్దతు ధరలు నిర్ణయించి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని 2014 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి మ్యానిఫెస్టోలో చేసిన వాగ్దానం తామరాకుపై రాతలాగే ఉంది. గడిచిన 11 సంవత్సరాల్లో–అనగా నరేంద్ర మోదీ ‘అచ్చేదిన్’ పాలనలో కార్పొరేట్ల ఆదాయం ఎన్ని వందల రెట్లు పెరిగిందో, రైతుల ఆదాయం ఎన్ని రెట్లు పెరిగిందో పోల్చి చెబితే బిజెపి–ఆర్‌ఎస్‌ఎస్ పాలన ఎవరి బాగుకు కంకణం కట్టుకుందో అర్థమవుతుంది. తప్పులు ఒప్పుకునే అలవాటు పాలక పార్టీకి లేదు కాబట్టి గొప్పలే చెప్పుకోవచ్చు. పసుపు బోర్డు ద్వారా పసుపు రైతులకు గిట్టుబాటు ధర ఎలా సమకూరుతుందో, అది రైతు సంక్షేమానికి ఎలా దోహదం చేస్తుందో చెప్పుకోవచ్చు.

కానీ మావోయిస్టుల ఏరివేతకు ఉద్దేశించిన ‘ఆపరేషన్ కగార్’ను విరమించి వారి నాయకులతో ప్రజాస్వామ్యయుతంగా చర్చలు జరపాలన్న డిమాండ్ తెలంగాణలో ఎక్కువగా వినిపిస్తున్నందున, తమ ఊచకోత వైఖరిని సమర్థించుకోవడానికి అమిత్ షా నిజామాబాద్ వేదికను ఉపయోగించుకున్నారు. నక్సలైట్ల హింసలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులు, ఆదివాసీల కుటుంబాలకు ఏమి జవాబు చెబుతారని నక్సలైట్లతో చర్చలు జరపాలని కోరే వారిని ఆయన ప్రశ్నించారు. ఆదివాసీ ప్రాంతాల్లో అభివృద్ధిని నక్సలైట్లు దశాబ్దాలుగా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కాబట్టి లొంగిపోయి జనంలో కలవడమా లేక ప్రాణాలు కోల్పోవడమా? ఎంచుకోవాల్సింది నక్సలైట్లేనని అన్నారు.

ఇక్కడ రెండు అంశాలు ప్రశ్నించదగినవి. కేంద్ర ప్రభుత్వం ఈశాన్య భారత్‌లో అనేక తిరుగుబాటు గ్రూపులతో చర్చలు జరుపుతున్నది. నాగాలతో దశాబ్దాలుగా చర్చలు సాగుతున్నాయి. తాజాగా మణిపూర్‌లో తిరుగుబాటు శక్తులతో చర్చలు జరుపుతున్నది. వారందరికీ ‘ఆయుధాలు విసర్జిస్తేనే చర్చలు’ అని షరతు పెట్టారా? ముందుగా ఆయుధాలు విడనాడటమంటే లొంగిపోవటమే కదా! ఇక మావోయిస్టుల డిమాండ్లపై చర్చల అవసరమేముంటుంది? పరస్పర అవగాహన నిమిత్తం మధ్యవర్తుల ద్వారా ప్రాథమిక చర్చలు జరగాలి. ప్రధాన డిమాండ్లపై చర్చలు, అంగీకారాల్లో భాగంగా ఆయుధాల విసర్జన ఎజెండాలోకి సహజంగానే వస్తుంది. అదేమి లేకుండా ‘లొంగిపోండి లేదా చంపుతాం’ అనే విధానం రాక్షసం కాదా? ఇక రెండో అంశం, ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి. మోదీ–అమిత్ షా మార్క్ అభివృద్ధి ఆదివాసీల కోసమా, బహుళ జాతి కంపెనీల కోసమా? ఆదివాసీలు నివసించే ప్రాంతాల్లోని ఖనిజ, అటవీ సంపదపై తొలి హక్కు ఎవరిది? ఆదివాసీలది కాదా? అటువంటి విధానమేదైనా ప్రకటించారా? లేదే! ఇక ఆదివాసీలను చంపటం–అందులో పోలీసులదే పైచేయి. ఆదివాసీలను చంపడమే నక్సలిజమైతే అది అడవుల్లో ఆదివాసీల మధ్య అర్ధ శతాబ్దం పైగా బతికేదా? ఇన్‌ఫార్మర్ల పేరుతో వారు కొందరిని చంపి ఉండవచ్చు. రాజ్యహింస, నక్సలైట్ల హింస ఇప్పుడు చర్చనీయాంశాలు కావు. భూమి, ప్రకృతి వనరులు, ఆదివాసీల అభివృద్ధి వగైరా చర్చనీయాంశాలు కావాలి. శాంతిస్థాపన అవసరం. కేంద్రం పునరాలోచించాలి.

# లౌకికవాదం, సోషలిస్టు పదాలపై ఏమి నాటకాల్రా బాబూ

## సుప్రీం కోర్టు తీర్పును ధిక్కరిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి నిబంధనావళి నుంచి తొలగిస్తారా !



ఎం.కోటేశ్వరరావు

రాజ్యాంగ పీఠికలో ఉన్న లౌకికవాదం, సోషలిస్టు అనే పదాల గురించి పునరాలోచించాల్సిన తరుణం ఆసన్నమైందని ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలే పిలుపునిచ్చారు. దేశంలో అత్యవసర పరిస్థితిని విధించి 50ఏండ్లు గడచిన సందర్భంగా ఢిల్లీలో జరిగిన ఒక సభలో ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్య క్రమాన్ని పక్కన పెట్టిన అత్యవసరపరిస్థితి కాలంలో 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ పదాలను రాజ్యాంగంలో చేర్చారని, తొలుత ఆమోదించిన దానిలో ఇవి లేవని చెప్పారు. సోషలిజం, లౌకికవాదాలను ఎన్నడూ ఆమోదించకపోవటమే కాదు తీవ్రంగా వ్యతిరేకించే ఆర్‌ఎస్‌ఎస్ నేత నుంచి ఇలాంటి ప్రతిపాదన రావటం ఆశ్చర్యం కాదు. కేశవానంద భారతి–కేరళ రాష్ట్రం మధ్య నడచిన వివాదం (1973) తీర్పులో రాజ్యాంగ వ్యవస్థ మౌలిక ఉపదేశంలో మౌలిక భావనలైన లౌకికవాదం, సోషలిజాలకు సంబంధించిన వాటిని మార్చటానికి వీల్లేదని ప్రవచించినట్లు సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది. ఆ తరువాత 42వ రాజ్యాంగ సవరణ ద్వారా వాటిని నిర్దిష్టంగా చేర్చారు. ఎస్ఆర్ బొమ్మయ్–కేంద్ర ప్రభుత్వం మధ్య నడచిన వివాదం (1994)లో లౌకికవాదం రాజ్యాంగ మౌలిక అంశమని, రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంటు దానిని మార్చటానికి వీల్లేకుండా చేసిందని తొమ్మిదిమంది సభ్యులుగల సుప్రీంకోర్టు రాజ్యాంగధర్మాసనం తీర్పు చెప్పింది. రాజ్యాంగ పరిషత్ సభ్యులు మన రాజ్యాంగంలో ఉండాల్సిన అంశాల చర్చలో తడమని అంశం లేదంటే అతిశయోక్తి కాదు. అనేక భిన్నాభిప్రాయాలు, రాజీల తరువాత ఒక రాజ్యాంగాన్ని ఆమోదించారు. లౌకిక వాదం గురించి ఆ చర్చలో జవహర్‌లాల్ నెహ్రూ చెప్పిందేమిటి? ‘‘లౌకిక రాజ్యం... అర్ధ సారం ఏమిటంటే ఏ ఒక్క మతమూ ఏది ఏమైనా రాజ్యం నుంచి ఎలాంటి ప్రాపకమూ పొందకూడదు. ఈ విషయంలో మనం ఎంతో జాగ్రత్తగా ఉండాలి. మన ఈ గడ్డమీద ఏ ఒక్కరికీ ఏమతమైనా అనుసరించటానికి, చెప్పటానికి మాత్రమే కాదు ప్రచారం చేయటానికి కూడా హక్కు నిరాకరించకూడదు’’ అన్నారు. అసలు తొలిసారి ఆమోదించిన రాజ్యాంగంలో ఈ మేరకు రాజ్యాంగంలో లౌకికవాదం అనే పదమే అసలు లేనట్లు ఆర్‌ఎస్‌ఎస్ పెద్దలు జనాన్ని నమ్మింప చేస్తున్నారు. అనేక అంశాలను ఆర్టికల్ 25లో క్రోడీకరించారు. దానిలోని క్లాజ్ 2(ఏ)లో లౌకికవాద ప్రస్తావన ఉంది. అలాంటి దానిని సమీక్షించాలని ఆర్‌ఎస్‌ఎస్ చెబుతోంది. దోపిడీ రహిత సమాజం గురించి అనేక మంది ప్రతిపాదించారు, దానికి సోషలిజమని పేరు పెట్టలేదు తప్ప రాజ్యాంగం ఆదేశిక సూత్రాలలో చేర్చిన అంశాల సారమదే. సోషలిజాన్ని వ్యతిరేకించేవారు ఆదేశిక సూత్రాలకు కట్టుబడి ఉంటారన్న హామీ ఏముంది ?

అసలు ఆర్‌ఎస్‌ఎస్ రాజ్యాంగాన్ని, జాతీయ పతాకాన్ని కూడా ఆమోదించలేదు. రెండవ సర్వసంఘుసంచాలక్ ఎంఎస్ గోల్వాల్కర్ తన బంచ్ ఆఫ్ థాట్స్ అనే గ్రంథంలో మనది అని చెప్పుకొనే అంశం మన రాజ్యాంగంలో ఒక్కటీ లేదని రాశారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన తరువాత ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక ఆర్గనైజర్ 1949 నవంబరు 30వ తేదీ సంచికలో పురాతన భారత్‌లో ఉన్న రాజ్యాంగాన్ని ప్రస్తావించకుండా విస్మరించారని, శతాబ్దాల తరబడి ఆచరిస్తూ, అభిమానించిన మను స్మృతిలో వర్ణించిన మను చట్టాలను విస్మరించారని సంపాదకీయంలో ధ్వజమెత్తింది. మను కాలం నాటి రోజులు అంతరించాయని అంబేద్కర్ చెప్పారు. కానీ అంతిమంగా మనుస్మృతి మాత్రమే హిందువులకు సాధికారత ఇస్తుందని అదే ఆర్గనైజర్ పత్రిక 1950 ఫిబ్రవరి ఆరవ తేదీ సంచికలో రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి శంకర్ సుబ్బ అయ్యర్ రాసిన వ్యాసాన్ని ప్రచురించారు.

1975 జూన్ 25న ప్రకటించిన అత్యవసరపరిస్థితి 1977 మార్చి 21వ తేదీ వరకు అమల్లో ఉంది. అంతర్గత కల్లోలం, విదేశీ ముప్పు పరిస్థితుల కారణంగా రాజ్యాంగంలోని 352 ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ ప్రకటించారు. రాజకీయంగా తనను వ్యతిరేకించిన వివిధ రాజకీయపార్టీలు, సంస్థలకు చెందిన 1,10,806 మందిని ఇందిరా గాంధీ జైలుపాలు చేశారు. 1971లోక్‌సభ ఎన్నికలలో రాయబరేలీ నియోజకవర్గం నుంచి గెలిచిన ఆమె ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సోషలిస్టు పార్టీ తరఫున పోటీ చేసిన రాజనారాయణ్ కోర్టును ఆశ్రయించారు. తొలిసారిగా మనదేశంలో ఒక ప్రధానిని హైకోర్టులో దాదాపు ఐదుగంటల పాటు బోనులో నిలబెట్టి విచారించటం అదే ప్రథమం. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జగ్‌మోహన్ సిన్హా 1975 జూన్ 12న ఇందిరా గాంధీ ఎన్నిక చెల్లదని తీర్పునిచ్చారు. ఆ తీర్పును సుప్రీం కోర్టులో సవాలు చేశారు. జస్టిస్ విఆర్ కృష్ణయ్యర్ ధర్మాసనం జూన్ 24న హైకోర్టు తీర్పును సమర్థించింది. అయితే ఏ సభలో సభ్యురాలు కాక పోయినా ఆరుమాసాలు ఆమె ప్రధాని పదవిలో కొనసాగవచ్చని అవకాశం ఇచ్చారు. దాన్ని అవకాశంగా తీసుకొని మరుసటి రోజే అత్యవసరపరిస్థితిని విధించారు. 1976 నవంబరులో మాధవరావు మూలే, దత్తోపంత్ , మోరోపంత్ పింగ్లే వంటి 30 మంది ప్రముఖులు తమ ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలను జైలు నుంచి విడుదల చేస్తే ప్రభుత్వానికి మద్దతు ఇస్తామని ప్రతిపాదించారు(వికీపీడియా). ఆ లొంగుబాటు పత్రం ప్రకారం 1977 జనవరిలో వారు విడుదల కావా ల్సి ఉంది. దాన్ని నాటి కీలక అధికారి హెచ్‌వై శార దా ప్రసాద్ ఆమోదించారు. ఇదీ ఆర్‌ఎస్‌ఎస్ అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా పోరాడిన తీరు. అయితే కొంత మంది లొంగుబాటును వ్యతిరేకించారని కూడా చెబుతారు. నిజమేమిటో ఆర్‌ఎస్‌ఎస్ అధికారికంగా చెప్పాల్సి ఉంది.

నిత్యం కుహనా లౌకికవాదం అని, సోషలిజం మీద విషం గక్కుతున్నారంటే ఆచరణలో వారు రాజ్యాంగాన్ని ధిక్కరిస్తున్నట్లే. అది దేశద్రోహంతో సమానం. బిజెపిని కన్నతల్లి ఆర్‌ఎస్‌ఎస్ అన్నది జగమెరిగిన సత్యం. జనతా పార్టీ లేదా ఆర్‌ఎస్‌ఎస్ ఏదో ఒకదానిలో మాత్రమే సభ్యులుగా ఉండాలని ద్వంద్వ సభ్యత్వం కూడదన్న వివాదం వచ్చినపుడు ఆ సంస్థతో బంధం తెంచుకోవటానికి తాము సిద్ధం కాదని కావాలంటే జనతా పార్టీ నుంచే వైదొలుగుతామని ప్రకటించి బిజెపిని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు హోసబలే లౌకికవాదం, సోషలిజం గురించి సమీక్షించాలని ప్రతిపాదించారంటే అది బిజెపికి కూడా వర్తిస్తుంది. ముందుగా బిజెపి నిబంధనావళి నుంచి దాన్ని తొలగించవచ్చు, కానీ ఆ పని చేయకుండా మొత్తం రాజ్యాంగానికే ఎసరు పెడుతున్నారంటే దాని వెనుక ఉన్న కుట్ర గురించి వేరే చెప్పనవసరం లేదు. బిజెపి చెప్పలేని అంశాలను ఆర్‌ఎస్‌ఎస్ నేతల ద్వారా పలికించటం ఒక ఎత్తుగడ. జనంలో వచ్చిన స్పందన అనుకూలమా ప్రతికూలమా అని సరిచూసుకోవటం గతంలో జరిగింది, ఇప్పుడూ ఆ నాటకమే మొదలెట్టారు.

రాజకీయాలతో నిమిత్తం లేని ప్రముఖులతో ఏర్పాటు చేసే కమిటీ ద్వారా రిజర్వేషన్లను సమీక్షించాలని ఆర్‌ఎస్‌ఎస్ అధిపతి మోహన భగవత్ 2015లో ప్రతిపాదించారు. అది పెద్ద వివాదాన్ని రేపింది. తరువాత 2017లో మరో నేత మన్మోహన్ వైద్య భిన్న నేపధ్యంలో ఎస్‌సి, ఎస్‌టిలకు రిజర్వేషన్లు నిర్ణయించారని, అంబేద్కర్ కూడా అవి నిరవధికంగా కొనసాగటం అభిలషణీయం కాదు, ఒక పరిమితి ఉండాలని చెప్పారంటూ అంబేద్కర్ భుజం మీద తుపాకితో కాల్చాలని చూశారు.

**ఇక లౌకికవాదం, సోషలిస్టు పదాల గురించి బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ బండారం ఏమిటో చూద్దాం. వాటిని సమర్థిస్తూ మాట్లాడిన ఆ సంస్థల నాయకులను ఎవరైనా చూశారా? భారతీయ జనతా పార్టీ నవీకరించిన(2012) నిబంధనావళి పత్రం ఇప్పుడు ఆ పార్టీ వెబ్‌సైట్‌లో అందరికీ అందుబాటులో ఉంది. మొదటి పేజీలోనే లౌకిక–వాదం, సోషలిజం, ప్రజాస్వామ్యాలకు కట్టుబడి ఉన్నట్లు రాసుకున్నారు.**

అది రాజకీయంగా బిజెపికి నష్టం అని జనంలో వచ్చిన స్పందనను చూసిన తరువాత తాము రిజర్వేషన్లను సమర్థిస్తున్నామని, వివక్ష ఉన్నంత వరకు కొనసాగాలని పదే పదే ప్రకటనలు చేశారు. బిజెపి నేతలు అంబేద్కర్ గురించి ఇటీవలి కాలంలో ఎక్కడ లేని ప్రేమ ఒలకబోస్తున్నారు. పదే పదే ఆయన భజన చేస్తున్నారు. చిత్రం ఏమిటంటే మహాత్మాగాంధీ కాదు అసలైన మహాత్ముడు హంతకుడు గాడ్సే అని సంఘపరివార్ దళాలు నిత్యం ప్రచారం చేస్తాయి. తమ పార్టీ మౌలిక సూత్రంగా మానవతావాదం ముఖ్యమైనదిగా ఉంటుందని బిజెపి నిబంధనావళి చెప్పింది. పార్టీ జాతీయవాదం, జాతీయ సమగ్రత, ప్రజాస్వామ్యాలతో పాటు దోపిడీ రహిత సమసమాజ స్థాపన కోసం ఆర్థిక, సామాజిక సమస్యలపై గాంధీయిస్టు వైఖరిని అనుసరిస్తామని కూడా పేర్కొన్నది. సానుకూల లౌకికవాదం అంటే సర్వధర్మ సంభవం అని మరియు విలువలతో కూడిన రాజకీయాలకు కట్టుబడి ఉన్నామని చెప్పింది. ఎక్కడా బాబాసాహెబ్ అంబేద్కర్ వాంఛించి ప్రవచించిన కులరహిత లేదా కులవివక్ష లేని సమాజం కోసం లేదా అంబేద్కర్ భావజాలానికి కట్టుబడి ఉన్నామనే మాటే లేదు. ఇదీ అంబేద్కర్ పట్ల దాని నిజవైఖరి.

నిజానికి కుల, మత రహిత సమాజం కాషాయ దళాల అజెండాలోనే లేదు. పక్కా హిందూత్వ ఛాంపియన్లమని గల్లీ నుంచి ఢిల్లీ నేతల వరకు రోజూ చెప్పటాన్ని చూస్తున్నాము. కులగణనను వ్యతిరేకించి చివరకు చేపడతామని చెప్పింది. బిజెపి ముందు రూపమైన జనసంఘం నేత దీనదయాళ్ ఉపాధ్యాయ 1965లో సమగ్రమానవతావాదం పేరుతో రాసిన గ్రంథంలో పేర్కొన్న పకారం ‘‘నాలుగు కులాల(చాతుర్వర్ణ)పై మా దృక్పథం ప్రకారం అవి విరాట పురుషుని భిన్నమైన నాలుగు భాగాల(లింబ్స్‌శాఖల)తో సమానమైనవి. అవి ఒక దానికొకటి సహకరించుకొనేవి మాత్రమే కాదు. దేని ప్రత్యేకత దానిదిగా ఉండటంతో పాటు ఐక్యంగా ఉంటాయి, దేనికదే స్వతంత్రమైన గుర్తింపు, అభిరుచి కలిగి ఉంటాయి’’ అంటే ఉన్న మనువాద కులవ్యవస్థను కొనసాగించాలనటం తప్ప వేరే భాష్యం లేదు. 1990లో ప్రధాని విపి సింగ్ మండల్ కమిషన్ సిఫార్సుల అమలుకు పూనుకున్నపుడు ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక ఆర్గనైజర్ సంపాదకీయంలో కులయుద్ధాలకు దారి తీస్తుందని రాశారు. పదమూడు సంవత్సరాల వయస్సులో ఆర్‌ఎస్‌ఎస్‌లో చేరిన దళితుడైన భన్వర్ మేఘవంశీ ‘‘నేను హిందువును కాలేను’’ అనే పేరుతో రాసిన పుస్తకంలో కులవ్యవస్థపట్ల ఆర్‌ఎస్‌ఎస్ వైఖరి గురించి అనేక అంశాలను లేవనెత్తారు. తన గ్రామానికి సంఘపరివార్ సభ్యులు వచ్చినపుడు వారికి తాను ఆహారాన్ని సిద్ధం చేయగా దాన్ని తినకుండా మూటగట్టి పారవేయటంతో ఆర్‌ఎస్‌ఎస్‌లో కుల తత్వం గురించి తనకు అవగతమైందని రాశారు. కొన్ని పదవుల్లో దళితులకు అవకాశం ఇవ్వరని, కేవలం ముస్లింల మీద దాడికి మాత్రమే తమను వినియోగించుకున్నారని కూడా పేర్కొన్నారు. అంబేద్కర్ గురించి నేరుగా చదివిన తరువాత బయటకు చెప్పేదానికి భిన్నంగా ప్రతిదీ సంఘపరివార్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకుపోతామని బిజెపి నిబంధనావళిలో చేర్చకపోవటానికి కారణమిదే.

మనదేశంలో కులవ్యవస్థ, అంటరానితనం ఎందుకు ఉన్నదంటే కాషాయ దళాలు వెంటనే చెప్పే సమాధానం అరబ్, ఇస్లామిక్ దండయాత్రలే కారణం అంటారు. హిందూ స్వాభిమానాన్ని దెబ్బతీసేందుకు హిందూ ఖైదీలను చర్మం తీసేవారిగా, గొడ్డు మాంసం కొట్టే అంటరానివారిగా మార్చారని చెబుతారు. ఎనిమిదవ దశాబ్దం తరువాత ఇస్లామిక్ దండయాత్రలు ప్రారంభమై ఉత్తర ఆఫ్రికా, మధ్యఆసియా, మధ్యప్రాచ్యదేశాల్లో సాగాయి. పదకొండవ శతాబ్దంలో మనదేశం మీద జరిగాయి. ఇతర దేశాలలో కూడా అక్కడ ఉన్న ఏదో మతానికి చెందిన వారిని ఖైదీలుగా పట్టుకొని ఉంటారుగా వారినెందుకు అంటరానివారిగా మార్చలేదు? నరేంద్రమోదీ సర్కార్ ఎదుర్కొంటున్న సవాళ్లు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. అందుకే అత్యవసర పరిస్థితి 50 ఏండ్ల సభ పేరుతో జనం దృష్టిని మళ్లించేందుకు రాజ్యాంగంలో సోషలిస్టు, లౌకికవాద పదాలను సమీక్షించాలన్న వివాదాన్ని రేపారు.

75 ఏండ్లు గడిచిన సందర్భంగా రాజ్యాం గం నుంచి ఆ రెండు పదాలను తొలగించాలని సుప్రీం కోర్టులో అనేక కేసులు దాఖలయ్యాయి. వాటి మీద సుదీర్ఘవిచారణ జరిపిన కోర్టు 2024 నవంబరు 25న ఇచ్చిన తీర్పులో ఆ కేసులను కొట్టివేసింది. తొలుత ఆమోదించిన రాజ్యాంగ పీఠికలో ఆ పదాలు లేవు గనుక వాటిని తొలగించాలనే వాదనలను తోసిపుచ్చింది. రాజ్యాంగబద్ధమే అని స్పష్టం చేసింది. ఆ తరువాత కూడా హోసబలే సమీక్ష చేయాలని అంటున్నారంటే ఆ తీర్పును కూడా అంగీకరించటం లేదన్నది స్పష్టం. అధికారం ఉంది గనుక ఏమైనా చేయగల సమర్థులు, ఏకంగా పార్లమెంటునే తగులబెట్టించిన హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుంటున్నవారు రాజ్యాంగానికి, న్యాయవ్యవస్థకూ ముప్పు తెచ్చినా ఆశ్చ ర్యం లేదు, జనం ఆలోచించాలి మరి !

# గురుకుల ఆశ్రమ పాఠశాలల్లో సిబ్బంది ఇబ్బందులు



ఎస్.బాబు

భారతదేశంలో సుమారు 4,500కు పైగా గురుకులాలు ఉన్నాయి. తెలంగాణలో 1,022 గురుకులాల్లో సుమారు 6 లక్షల మంది విద్యార్థినీ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అణగారిన వర్గాలైన షెడ్యూల్డ్ కులాల వారికి TSWREIS, షెడ్యూల్డ్ తెగల వారికి TTWREIS, వెనకబడిన తరగతుల కోసం MJPTS BCWREIS, మైనారిటీల సంక్షేమ పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యార్థినీ విద్యార్థుల్లో స్వయంశక్తిని పెంచడం కోసం, ఆర్థిక అసమానతలు తొలగించడం కోసం విశేష కృషిని ప్రభుత్వాలు చేస్తూనే ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో మ్యూజిక్, డాన్స్, ఆర్ట్, క్రాఫ్ట్ టీచర్లను నియమించడం జరిగింది. ఆయన కళారాధకుడు కాబట్టి లలిత కళలను ఆదరించాడు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గురుకుల పాఠశాలలలో మన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే లలిత కళలకు సంబంధించిన టీచర్లను బిఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చి అనుకున్న స్థాయిలో నియమించలేకపోయింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభు త్వం తెలంగాణలో పగ్గాలు చేపట్టిన తరువాత లలిత కళలైన ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, డ్యాన్స్ విద్యలకు సంబంధించిన గురువులకు గురుకులాలలో ఉద్యోగాలు కల్పించారు. గత పుష్కర కాలం నుండి ఎదురు చూస్తున్న లలిత కళలకు సం బంధించిన నిరుద్యోగులకు ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వటం హర్షణీయం.

బిఆర్ఎస్ ప్రభుత్వం మారినా వారు వదిలిన పురిటికంపు పోలేదు. ఇప్పటికీ గురుకులాల్లో వారు పెట్టిన రూల్సే అమలవుతున్నాయి. గురుకుల సొసైటీ అధికారుల మైండ్ సెట్ మారలేదు. ఒక పక్కన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురుకులాలలో చదువుతో పాటు కో కర్రికులర్ యాక్టివిటీని పెంచాలని చెబుతున్నారు. కోడింగ్‌తో పాటు విద్యార్థినీ విద్యార్థులకు లలితకళలైన సంగీత, నృత్యాలను నేర్పించాలని చెబుతున్నా, గురుకులం యాజమాన్యం మాత్రం లైబ్రేరియన్, ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్లను వారి వృత్తిని చేయనీయకుండా వారికి సంబంధం లేని అవుటాఫ్ డిజిగ్నేషన్ డ్యూటీ చేయించడం అత్యంత శోచనీయం. ఉదాహరణకు – మ్యూజిక్, ఆర్ట్, క్రాఫ్ట్ టీచర్లను డిప్యూటీ వార్డెన్ ఉద్యోగం చేయాలని వేధిస్తున్నారు. ఆ టీచర్లను భయభ్రాంతులను చేస్తున్నారు. డిప్యూటీ వార్డెన్ పోస్టు విద్యార్హతలు డిగ్రీ విత్ బిఈడి కాని ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్ల విద్యార్హత పదవతరగతితో పాటు సంగీతంలో పిజి/డిప్లొమా ఉండాలి. వీరికి తెలిసింది స్వరాలు, రాగాలు, కృతులు, కీర్తనలు, జానపదాలు, జావళీలు. సంస్కృతికి ప్రతీకలయిన ఈ టీచర్స్‌ని బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకులాల వారు డిప్యూటీ వార్డెన్ పోస్టును నిర్వహించమని ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదు. అంతేకాకుండా ఆ డిప్యూటీ వార్డెన్ పోస్టు అనేది వీరికి ప్రమోషన్ పోస్టు కూడా కాదు. లోయర్ పోస్టులో ఉన్న ఉద్యోగులను హయ్యర్ పోస్టులో ఆపరేట్ చేయటం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం. ఇలా చేస్తూ అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేవిధంగా ప్రవర్తిస్తున్నారు. ఈ మధ్యకాలంలో గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ జరిగి అనేకమంది విద్యార్థులు అస్వస్థతకు గురై ఆస్పత్రుల పాలయ్యారు. ఆ పోస్టు గురించి ఏమీ తెలియని, అనుభవం లేని లలిత కళలకు సంబంధించిన గురువులను ఉపయోగిస్తే సొసైటీకి, అధికారులకు, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది.




తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నోటిఫికేషన్ విడుదల చేసి, డిప్యూటీ వార్డెన్ పోస్టులలో అర్హులైన వారికి ఉద్యోగ అవకాశం కల్పించాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. డిప్యూటీ వార్డెన్ పోస్టు రిక్రూట్‌మెంట్ చేయనందున ఆ బాధ్యతలను టిజిటి, పిజిటి టీచర్లు, లెక్చరర్లు నిర్వహించాల్సి వస్తుంది. ఇప్పుడది మ్యూజిక్, డాన్స్, ఆర్ట్, క్రాఫ్ట్ టీచర్లు చేయాలని సొసైటీ యాజమాన్యం మెమో విడుదల చేయడం ఉద్యోగ ఉపాధ్యాయ వ్యతిరేక చర్యగా భావిస్తున్నారు. కొన్ని గురుకులాలలో ఈ బాధ్యతలు విద్యార్థులకు కూడా అప్పగించడం అత్యంత బాధాకరం. గురుకుల ఆశ్రమ పాఠశాలల్లో శ్లాబులు పెచ్చులు ఊడిపోవడం, వర్షాకాలంలో శ్లాబు నుండి నీరు కారుతూ ఉండడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. స్కూలు పరిసరాలలో తేళ్ళు, జెర్రులు, ఎలుకలు, పాములు, పందికొక్కులు యథేచ్ఛగా స్వైరవిహారం చేస్తుండడంతో సిబ్బంది, విద్యార్థులు భయభ్రాంతులవుతున్నారు. బాత్రూమ్‌లలో కూడా పాములు చేరిన సందర్భాలు కో కొల్లలు. పడుకున్న విద్యార్థులను ఎలుకలు కొరికిన సందర్భంలో ఆసుపత్రిలో చేర్పించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో సంగీతం నేర్పించే టీచర్లకు టిజిటి స్కేల్ ఇస్తున్నారు. మన రాష్ట్రంలో ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్లకు ఎస్‌జిటి స్కేల్ మాత్రమే ఇస్తున్నందున ఈ రాష్ట్రంలో కూడా లలిత కళలను బోధిస్తున్న టీచర్లకు టిజిటి స్కేల్ ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ఒక గురుకుల ఆశ్రమ పాఠశాల కాంపౌండ్‌లో 8 గురుకుల పాఠశాలలు, కాలేజీలు నిర్వహిస్తున్నారు. సుమారు 2000 మంది విద్యార్థులు ఆ ఒక్క సముదాయంలోనే ఉన్నారు. ఈ 8 గురుకుల పాఠశాలలకు కలిపి ఒకే ప్రిన్సిపాల్ ఉండటం అత్యంత బాధాకరం. వారిపై ఎంత ఒత్తిడి, పనిభారాలు ఉంటాయో అర్థం అవుతుంది. ఇక ఉద్యోగులు అడకత్తెరలో పోకచెక్కల్లా నలిగిపోతున్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే బిసి వెల్ఫేర్‌లో పని చేస్తున్న టీచర్లకు 11 శాతం హెచ్‌ఆర్‌ఏ, అదే సముదాయంలో పని చేస్తున్న జూనియర్ లెక్చరర్లకి 24 శాతం హెచ్‌ఆర్‌ఏ ఇస్తున్నారు. ఇది ప్రపంచంలో ఎనిమిదో వింత. ప్రభుత్వం ఇంతవరకు దీనిని సరిచేయకపోవటం విచారకరం. ఒకే కాంపౌండ్‌లో పనిచేసే ఉద్యోగుల మధ్య ఈ వివక్ష ఎందుకని గురుకులంలోని టీచర్లు ప్రశ్నిస్తున్నారు. ఏ టీచర్స్ యూనియన్ కూడా ఈ సమస్యను పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. ఇన్ని బాధలు, కష్టాలు, నష్టాలున్నా గురుకులంలోని టీచర్లు మాత్రం 97 శాతంపైనే ఉత్తీర్ణత సాధిస్తూ ప్రైవేట్ స్కూళ్ళతో పోటీ పడుతున్నారు. గురుకుల విద్యార్థులు స్పోర్ట్స్, గేమ్స్ అయిన కరాటే, ఖోఖో, కబడ్డీ, క్రికెట్ లలో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు మెడల్స్ సాధిస్తున్నారు. ఇదంతా ప్రభుత్వ సహకారంతోనే జరుగుతోంది. ఒక్కొక్క విద్యార్థిపై ప్రభుత్వం ఎంతో ధనాన్ని వెచ్చిస్తోంది. 1,022 గురుకులాల్లో 6 లక్షల మంది అణగారిన, బలహీన వర్గాల విద్యార్థులు అక్షరాన్ని ఆయుధంగా మలచుకుని బాహ్య ప్రపంచంలోకి అడుగిడుతున్నారు. ఇందులో లలితకళల విద్యార్థులు కూడా ఉన్నారు. అందువలన లలితకళలకు సంబంధించిన గురువుల చేత అవుటాఫ్ డిజిగ్నేషన్ డ్యూటీలు కాకుండా వారి వృత్తినే బోధిస్తే ప్రభుత్వ లక్ష్యం నెరవేరినట్లవుతుంది. ఆ దిశగా గురుకులాల యాజమాన్యాలు చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

లలిత కళలను ఆదరిద్దాం – కళాకారులను గౌరవిద్దాం

# వైద్య కుటుంబానికి దారి దీపం డాక్టర్ బిసి రాయ్


వైద్యులు దేవుళ్లతో సమానం. అమ్మానాన్నలు జన్మనిస్తే అనారోగ్య సమయంలో ప్రాణాలు నిలుపుతూ వైద్యులు పునర్జన్మనిస్తారు. స్వచ్ఛమైన తెల్లని కోటు, ఆత్మీయ చెరగని చిరునవ్వు, మొక్కవోని నిబ్బరం, అలుపెరుగని అంకిత భావం, విసుగెరుగని వృత్తి నిబద్ధత, స్వస్థత వర్షించే స్పర్శలు, రోగుల పాలిటి దైవ హస్తాలు, ధైర్యాన్ని నూరిపోసే వాక్చాతుర్యాలు, కరుణ వంటి సుగుణాలు అనేక ఆదర్శ వ్యక్తిత్వ లక్షణాలు వైద్యులకు ఉంటాయి. వైద్యులు వేసే ప్రతి అడుగు, మాట్లాడే ప్రతి పదం, చేసే ప్రతి చికిత్స, ఇచ్చే ప్రతి సలహా లాంటివి అన్నీ రోగులకు ఆరోగ్య భాగ్యం కలిగించడానికే అంకితం అని తెలుసుకోవాలి. వైద్యుల మానవీయ సంబంధాలు, పాటించే జీవన/వృత్తిపరమైన విలువలు, ఆధునిక వైద్య శాస్త్ర పరిజ్ఞానం, అపార త్యాగ గుణం, తన శ్రేయస్సును పక్కనపెట్టి రోగుల శ్రేయస్సుకు పాటుపడే నిస్వార్థ జీవి ఓ అసాధారణ వైద్యుడు. కరోనా లాంటి విపత్తుల సమయంలో తమ ప్రాణాలను అడ్డుపెట్టి కోట్ల మందికి పునర్జన్మను ఇచ్చిన వైద్యుల అమూల్య సేవలకు తత్సమాన్ని లేదు, వైద్యుడికి ప్రత్యామ్నాయం లేదు.



పశ్చిమ బెంగాల్ 2వ సిఎంగా సేవలు అందించిన భారత రత్న డా.బిధన్ చంద్ర రాయ్ లేదా డా. బిసి రాయ్ జయంతి (1882 జులై 1), వర్ధంతి (1962 జులై 1) సందర్భంగా భారత దేశవ్యాప్తంగా జులై 1న జాతీయ వైద్యుల దినోత్సవం (నేషనల్ డాక్టర్స్ డే) పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రఖ్యాత ఫిజీషియన్‌గా వైద్య సేవలు అందించిన బిసి రాయ్ చొరవతో ఇండియన్ మెడికల్ కౌన్సిల్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్లు ప్రారంభం కావడం విశేషం. త్యాగనిరతి, వృత్తి నిబద్ధత, ప్రేమ మూర్తి అనే పదాలకు నిదర్శనం వైద్యులు మాత్రమే. 2025 జాతీయ వైద్యుల దినోత్సవం ఇతివృత్తంగా తెర వెనుక : వైద్యం చేసే వారికి నయం చేయడం అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. పేదరికం, నిరక్షరాస్యత, అధిక జనాభా, నిరుద్యోగం లాంటి ప్రధాన సమస్యలు భారతీయులకు అనారోగ్య సమస్యలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. వ్యక్తిగతంగా, కుటుంబపరంగా పలు సవాళ్లను ఎదుర్కొంటూనే, అధిక పని గంటలు పని చేస్తూ, శారీరక అలసట, మానసిక ఒత్తిడిని పక్కన పెట్టి రోగులకు వైద్యం చేయడంలోనే దృష్టిని కేంద్రీకరించే వైద్యుల మానసిక స్థితిని అర్థం చేసుకున్న వారికి డాక్టర్లపై అపారమైన ప్రేమాభిమానాలు జనిస్తాయి. పౌర సమాజ ఆరోగ్యమే ఆయనకు ఆనందానిస్తుంది. రోగులకు వ్యాధి నయం అయితే వైద్యులు అపూర్వ విజయంగా భావిస్తారు. రోగుల వేదనలు తన మనసును కలిచి వేస్తాయి. అధిక పని గంటలు, విశ్రాంతి లేని వృత్తి నిబద్ధతలను ప్రదర్శించే వైద్యులు రోగుల పాలిటి ఆపన్నహస్తాలు, ఆయురారోగ్య ప్రదాతలు. రోగాలను నయం చేయడం మాత్రమే కాకుండా ఆత్మ విశ్వాసం నింపే అద్భుత మాటలు, సకాలంలో రోగ లక్షణాలను బట్టి వైద్య చికిత్స చేయడం, దీర్ఘకాలిక రోగాలకు ఉపశమనం కల్పించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని వివరించడం, వ్యాధుల వ్యాప్తి పట్ల అవగాహన కల్పించడం, రోగాల నివారణకు మార్గాలను చూపడం, భావోద్వేగ మద్దతు ఇవ్వడం, రోగులకు తగు సూచనలు చేయడం, అత్యవసర వైద్య సేవలను అందించడం, ఆరోగ్యకర పౌర సమాజాన్ని నిర్మించడం, రోగికి మానసిక, శారీరక సాంత్వన కల్పించడం లాంటి లక్ష్యాలతో వైద్యులు అద్వితీయ అసమాన సేవలను అందిస్తున్నారు.

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మన కుటుంబ వైద్యులను కలిసి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలపడం, తగు రీతిలో డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేయడం, ప్రేమగా బహుమతులు అందజేయడం, సామాజిక మాధ్యమాల్లో వైద్య వృత్తి పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, మన ఊరు వాడల్లో వైద్యులను సన్మానించుకోవడం లాంటి పలు కార్యక్రమాలను నిర్వహించవచ్చు. భవిష్యత్తుపై ఆశలను కలిగించడం, రోగుల శ్రేయస్సుకు పాల్పడడం, రోగుల్లో విశ్వాసం నింపడం లాంటివి నిరంతరం తమ విధులుగా భావిస్తున్న ఆదర్శ వైద్యులకు వందనాలు, వారి సేవలకు శతకోటి కృతజ్ఞతలు. ప్రతి 1,000 మంది జనాభాకు ఒక వైద్యుడు, ముగ్గురు నర్సులు ఉండాలి. నేడు భారతంలో ప్రతి 1,456 మందికి ఒక వైద్యుడు, 1.7 నర్సులు మాత్రమే ఉన్నారు. మన దేశంలో వైద్యులు, నర్సుల కొరత ఉండడంతో వైద్యం అందరికీ అందడం లేదు. పొడిగించిన పని గంటలు, భావోద్వేగ సమస్యలు, శారీరక అలసట, మానసిక ఒత్తిడి, పరిమిత వనరులు, చట్టబద్ధమైన సమస్యలు, విలువలతో కూడిన వృత్తి నిబద్ధతలు లాంటి సవాళ్ల నడుమ వైద్యవృత్తి ఒక చాలెంజిగ్ వృత్తిగా మారుతున్నది. రోజురోజుకు వృత్తిలో వస్తున్న సాంకేతిక మార్పులను ఆకళింపు చేసుకుంటూ ప్రాణాలను కాపాడాలనే ఏకైక లక్ష్యంతో తమ జీవితాలను ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి అంకితం చేస్తున్న వైద్యులు సదా ప్రశంసనీయులు, అభినందనీయులు.

**నేడు బిసి రాయ్ జయంతి, నేషనల్ డాక్టర్స్ డే**



# జాతీయం

NATIONAL & GENERAL NEWS

## నౌకలో భారీ అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ :** భారత్ నుంచి ఒమన్‌కు వెళ్తున్న ఓ నౌకలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈమేరకు సమాచారం అందుకున్న వెంటనే భారత నౌకాదళ సిబ్బంది రంగంలోకి దిగారు. బోట్లు, హెలికాప్టర్ సాయంతో హుటాహుటిన నౌక వద్దకు చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గురైన నౌకలో భారత సంతతికి చెందిన 14 మంది సిబ్బంది ఉన్నట్లు నేవీ అధికారులు తెలిపారు. ఎం.టి యీ చెంగ్ 6 అనే నౌక గుజరాత్‌లోని కాండ్లా నుంచి ఒమన్‌కు బయల్దేరింది. అందులో భారత సంతతికి చెందిన 14 మంది సిబ్బంది ఉన్నారు. మార్గమధ్యలో గల్ఫ్ ఆఫ్ ఒమన్ నౌకలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఇంజిన్ గదిలో మంటలు చెలరేగడంతో మొత్తం విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. దీంతో సిబ్బంది అత్యవసర సాయం కోసం సందేశం పంపారు. సమీపంలో విధుల్లో ఉన్న ఐఎన్ఎస్ తబర్... వెంటనే అప్రమత్తమైంది. బోట్లు, హెలికాప్టర్ సాయంతో అగ్నిమాపక సిబ్బంది, పరికరాలను తరలించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మంటలు చాలావరకు నియంత్రణలోకి వచ్చాయి అని భారత నౌకాదళం ట్వీట్ చేసింది.

## ప్రపంచంలో ఆర్థిక అనిశ్చితి

# అప్రమత్తతే మనకు రక్ష

## ఆర్థిక స్థిరత్వమే వృద్ధికి కీలకం.. ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా వెల్లడి



**ముంబయి :** వృద్ధి సాధనకు ఆర్థిక స్థిరత్వమే కీలకమని రిజర్వుబ్యాంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ప్రపంచంలో ఆర్థిక అనిశ్చిత నెలకున్న తరుణంలో నియంత్రణలతో కూడిన అప్రమత్తతే మనకు రక్షణగా ఉంటుందని చెప్పారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థలో వ్యవస్థాగతమైన మార్పులు విధానపరమైన జోక్యం చేసుకుని సవాళ్ళు విసురుతున్నాయని ఆయన చెప్పినప్పటికీ, ఆర్థికవృద్ధి ఊపు అందుకోవాలంటే ధరల స్థిరత్వం వంటి ఆర్థికపరమైన స్థిరత్వ పరిస్థితులు అనివార్యంగాఉండాలని చెప్పారు. జూన్ నెల ''ఆర్థిక స్థిరత్వ నివేదిక'' (ఎఫ్ఎస్ఆర్)కు మల్హోత్రా ముందుపీఠిక రాశారు. ''ఆర్థికరంగ నియంత్రణలు వినియోగదారులు,ఖాతాదారులకు రక్షణ ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నాయి, పోటీని ప్రోత్సహించేందుకు,పెరుగుతున్నసామర్థ్యానికి,వృద్ధికి,భద్రతకు, వ్యవస్థ బ్రహ్మాండంగాపనిచేయడానికీమధ్యసరైన సమతుల్యం సాధించడంలో నవీనత్వాన్ని అందించేందుకు ఆర్థికరంగ నియంత్రణలు కట్టుబడి ఉన్నాయి'' అని జూన్ నెల ఎఫ్ఎస్ఆర్ కు రాసిన ముందుమాటలో మల్హోత్రా పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకున్న తరుణంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ ఆర్థిక వృద్ధికి ఒక కీలకమైన చోదకశక్తిగా ఉందని ఆయన ప్రత్యేకంగా చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ విభిన్నతరహాలోపనిచేసేందుకు, దానికి కొత్త రూపాన్ని ఇచ్చేందుకు అనేక వ్యవస్థాగతమైన మార్పులు పనిచేస్తున్నాయని, సమీకృత ప్రపంచ వాణిజ్య వ్యవస్థలో బీటలు పెరగడం కూడా ఈ మార్పులలో ఒక ప్రధానమైనదని, సాంకేతికపరమైన వైఫల్యాలు శరవేగంగా పెరగడం, ప్రస్తుతం కొనసాగుతున్న వాతావరణ మార్పులు, సుదీర్ఘంగా కొనసాగుతున్న భౌగోళికపరమైన విద్వేషాలు వంటివన్నీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సరికొత్త మార్పులకు దారితీస్తున్నాయని మల్హోత్రా తన ఎఫ్ఎస్ఆర్ ముందుమాటలో రాశారు. ''ప్రపంచంలో నెలకున్న పైన పేర్కొన్న ప్రస్తుత పరిస్థితులన్నీ ముందస్తు ఆర్థిక అంచనాలను సంక్లిష్టం చేశాయి. అందువల్ల ఈ అస్తవ్యస్థ అనిశ్చిత పరిస్థితుల్లో ముందుకు వెళ్ళేందుకు కేంద్ర బ్యాంకులు, ఆర్థిక రంగ నియంత్రణలు అప్రమత్తంగా ఉండటం, పొదుపు చర్యలు పాటించడం, లాఘవంగా, చురుగ్గా వ్యవహరించడం అనివార్యం తద్వారా మాత్రమే ప్రతిదేశం తమ తమ ఆర్థిక వ్యవస్థలను సంరక్షించుకోగలుగుతాయి'' అని రాశారు. ధరల స్థిరత్వం వంటి ఆర్థిక స్థిరత్వాన్ని కూడా మల్హోత్రా ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ స్థిరత్వానికి కొన్ని తప్పనిసరి పరిస్థితులు చుట్టూ ఉండి సహకరించాలిసి ఉంటుందని, భారత్ వంటి శక్తిమంతమైన వృద్ధికి ఊపు ఇవ్వడానికి అవి మాత్రమే సరిపోవన్నారు. ఈ యావత్ వ్యవస్థనూ సంరక్షించే బాధ్యతల్లో ఉన్న మల్హోత్రా, ఆర్థిక వ్యవస్థ బ్రహ్మాండంగా పనిచేయాలంటే స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని మాత్రమే ప్రోత్సహిస్తే సరిపోదనీ, ఆర్థిక సేవలను కూడా చాలా సమర్థవంతంగా అందించవలసి ఉంటుందని పేర్కొన్నారు.''వృద్ధి బ్రహ్మాండంగా దూసుకుపోవాలంటే దేశీయ వృద్ధి చోదక శక్తులు బలంగా ఉండాలి, స్థూల ఆర్థిక మౌలిక సూత్రాలను, పొదుపు విధానాలను బలంగా పాటించాలి, అంతేకాకుండా వాతావరణ సంబంధమైన అంశాలు కూడా వృద్ధిని దిగజార్చే ప్రయత్నాలు చేస్తాయి'' అని హెచ్చరించారు. ద్రవ్యోల్బణానికి సంబంధించిన దార్శనికదృక్పథం గురించి కూడా ఆయన తన ముందుమాటలో వివరించారు. ''మరోవైపు ద్రవ్యోల్బణం కూడా మన పట్ల కనికరం చూపించింది, రిజర్వుబ్యాంకు లక్ష్యాలను సాధించడంలో ఒత్తిడులను తట్టుకుని నిలబడటానికి వీలుగా ద్రవ్యోల్బణం మనకు గొప్ప విశ్వాసాన్ని ఇచ్చింది'' అని పేర్కొన్నారు. దేశీయంగా ఆర్థిక వ్యవస్థ అదేపనిగా మెరుగుపడుతోందనీ, మూలధన నిల్వలు బలంగా ఉన్నాయని వాటి మద్దతుతోపాటు రుణాల బకాయిలకు సంబంధించి ఎగవేసిన మొండి రుణఖాతాలు కూడా తక్కువగా ఉన్నాయనీ, లాభాలు బలంగా ఉన్నాయని ఎఫ్ఎస్ఆర్ ముందుమాటలో మల్హోత్రా రాశారు. గడచిన ఏప్రిల్ నెలలో అమెరికా ప్రకటించిన భారీ సుంకాలను కూడా ఆయన ప్రస్తావిస్తూ, భౌగోళిక రాజకీయ అపాయాలు ఇంకా ఉద్ధృతస్థాయిలోనే కొనసాగుతున్నాయని చెప్పారు. ఏప్రిల్ నెలలో ఆర్థిక మార్కెట్లలో అపాయాలు పెరిగాయని, ప్రపంచ ప్రముఖ పరిణామాల తర్వాత ఆర్థిక మార్కెట్లు స్థిరపడ్డాయని అన్నారు. ప్రభుత్వ రుణాలు, అత్యధికంగా ఉన్న ఆస్తుల ధరలలో దిద్దుబాట్ల వల్ల కూడా అపాయాలు పొంచి ఉన్నాయని మల్హోత్రా పేర్కొన్నారు.



# కుదిపేస్తున్న భారీ వర్షాలు..

**ఉత్తరాది అతలాకుతలం**

**హిమాచల్‌లో కుప్పకూలిన ఐదంతస్తుల భవనం**

**సిమ్లా:**భారీ వర్షాలు ఉత్తరాదిని ముంచెత్తుతున్నాయి. ముఖ్యంగా హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లను కుదిపివేస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాలు చురుగ్గా ఉన్నాయి. సోమవారం వర్షం వల్ల నష్టాలు, భవనాలు కూలిపోవడం, కొండచరియలు విరిగిపడటం, రోడ్డు దిగ్బంధనాలు వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. ఉదయం సిమ్లా శివారులోని భట్టకుఫేర్‌లో ఐదు అంతస్తుల భవనం కూలిపోగా, రాంపూర్‌లోని మేఘావృతంలో ఒక షెడ్ నుండి అనేక ఆవులు కొట్టుకుపోయాయి. చమియానా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వెళ్లే దారిలో ఉన్న మథు కాలనీ వద్ద భవనం మునిగిపోయింది, అయితే ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. జిల్లా యంత్రాంగం ప్రమాద తీవ్రతను ముందుగానే గ్రహించి ఖైదీలను ఇప్పటికే తరలించింది. సోమవారం ఉదయం 8.15 గంటల ప్రాంతంలో భవనం కూలిపోయిందని యజమాని రంజనా వర్మ తెలిపారు. నాలుగు లేన్ల రహదారి నిర్మాణం భవన నిర్మాణాన్ని ప్రమాదంలో పడేసిందని, అయితే దాని భద్రతను నిర్ధారించడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. చమియానా గ్రామ పంచాయతీ అప్ ప్రధాన్ యశ్పాల్ వర్మ తెలిపిన ప్రకారం గత సంవత్సరం భవనంలో పగుళ్లు ఏర్పడగా, కైత్లిఘాట్–ఢల్లి నాలుగు లేన్ల రహదారిని నిర్మిస్తున్న కంపెనీ అధికారులు భవనం సురక్షితంగా ఉందని హామీ ఇచ్చారు. భవనాలు ప్రమాదకరంగా మారుతున్నందున పనులను నిలిపివేయాలని పంచాయతీ కంపెనీకి లేఖ రాసిందని వర్మ చెప్పారు. అయితే, వారు నిర్మాణ కార్యకలాపాలను కొనసాగించడంతో భవనం కూలిపోయిందన్నారు. కాగా, రాంపూర్‌లోని సర్పారా గ్రామ పంచాయతీలోని సికాసేరి గ్రామంలో మూడు ఆవులు, రెండు దూడలు సహా రెండు గోశాలలు, ఒక వంటగది, నివాసంలోని ఒక గది మేఘాల విస్ఫోటానికి కొట్టుకుపోయాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడిన తర్వాత, నాలుగు లేన్ల సిమ్లా–చండీగఢ్ జాతీయ రహదారిపై ఐదు చోట్ల రాళ్ళు కూలిపోయాయి. దీంతో ట్రాఫిక్‌ను ఒకే లేన్‌కు మళ్లించారు దీనివల్ల తీవ్రంగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేయగా, భారీ వర్షాలు సాధారణ జీవితానికి అంతరాయం కలిగించినప్పటికీ, పాఠశాలలు తెరిచి ఉన్నాయి. ప్రజలు నదులు, నాలాలకు దూరంగా ఉండాలని, నదులు, నాలాలను దాటవలసి వస్తే తమ పిల్లలను పాఠశాలలకు పంపవద్దని తల్లిదండ్రులను కోరుతూ సోలన్ డిప్యూటీ కమిషనర్ మన్‌మోహన్ శర్మ హెచ్చరిక జారీ చేశారు. చంబా, కాంగ్రా, కులు, మండి, సిమ్లా, సోలన్, సిర్మౌర్ సహా ఏడు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో రానున్న 24 గంటల్లో మోస్తరు నుంచి అధిక వరద ప్రమాదం ఉందని వాతావరణ శాఖ సోమవారం ఉదయం హెచ్చరించింది. బుధవారం హిమాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని, జూలై 6 వరకు కొండ ప్రాంతంలో వర్షపాతం ఉంటుందని అంచనా వేసింది. పాలంపూర్, బైజ్‌నాథ్, సుందర్‌నగర్, మురారి దేవి, కాంగ్రా, సిమ్లా దాని పరిసర ప్రాంతం జుబ్బర్‌హట్టిలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిశాయి. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిశాయి. ఆదివారం సాయంత్రం నుండి 123 మి.మీ వర్షపాతం నమోదు కాగా, పండోహ్ అత్యధిక వర్షపాతం నమోదైంది. తర్వాత మండి 119.4 మి.మీ, మురారి దేవి 113.2 మి.మీ, పాలంపూర్ 83 మి.మీ, ఘుఘుస్ 65.4 మి.మీ, భరారి 65.2 మి.మీ, కసౌలి 64 మి.మీ, నదౌన్ 63 మి.మీ, స్లాప్పర్ 62.8 మి.మీ, ధరంపూర్ 56.6 మి.మీ, సుజన్‌పూర్ తీరా 53 మి.మీ. వర్షపాతం కురిసింది. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుండి 29 వరకు వర్ష సంబంధిత ఘటనలలో రాష్ట్రంలో 20 మంది ప్రాణాలు కోల్పోయారని, నలుగురు వ్యక్తులు గల్లంతయ్యారని రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ సెంటర్ తెలిపింది.

### చార్‌ధామ్ యాత్ర పునఃప్రారంభం

ఉత్తరాఖండ్‌లో వరదల కారణంగా నిలిచిపోయిన చార్‌ధామ్ యాత్ర సోమవారం పునఃప్రారంభమైంది. 24 గంటల నిషేధాన్ని ఎత్తివేసినట్లు అధికారులు ప్రకటించారు. ఉత్తరకాశీ జిల్లాలో కుంభవృష్టి కారణంగా యమునోత్రి జాతీయ రహదారిలోని సిలాయ్ బైండ్‌లో ఆదివారం కొండచరియలు విరిగిపడిన విషయం తెలిసిందే. దీంతో నిర్మాణంలో ఉన్న ఓ హోటల్ కుప్పకూలింది. ఈ ఘటనలో గల్లంతయిన ఏడుగిరి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

## భూటాన్‌లో భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ

**న్యూఢిల్లీ :** భూటాన్‌తో ఇప్పటికే ఉన్నటువంటి సన్నిహిత ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ సోమవారం ఆ దేశంలో నాలుగురోజుల పర్యటనను ప్రారంభించారు. వ్యూహాత్మకంగా ఉన్నటువంటి డోక్లాం పీఠభూమి చుట్టూ మౌలికసదుపాయాలను చైనా బలోపేతం చేసేందుకు అవిశ్రాంత ప్రయత్నాలు సాగిస్తున్న నేపథ్యంలో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ చేపడుతున్న పర్యటన ప్రాముఖ్యతను సంతరించుకుంది. భూటాన్ రాజధాని థింపూలో జనరల్ ద్వివేదీ భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగెల్ వాంగ్‌చుక్‌ను కలువనున్నారని, అంతేకాకుండా భూటాన్ మిలిటరీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ బటూ షేరింగ్‌తో కూడా విస్తృత చర్చలు జరుపుతారని అధికారులు చెప్పారు. ప్రాంతీయ భద్రతా పరిస్థితులు శరవేగంగా మారుతున్న నేపథ్యంలో ఆర్మీ చీఫ్ జూన్ 30 (సోమవారం) నుంచి జులై 3 వరకు పర్యటిస్తున్నారు.

## తొక్కిసలాటపై సిఎం రాజీనామా చేయాలి : కాంగ్రెస్

**న్యూఢిల్లీ/భువనేశ్వర్ :** ఒడిశాలోని పూరీలోని శ్రీ గుండిచా ఆలయం సమీపంలో జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు వ్యక్తులు మరణించిన నేపథ్యంలో ఘటనపై కాంగ్రెస్ స్పందించింది. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంఝి, ఉప ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. ఈ విషాదానికి బాధ్యత వహిస్తూ, న్యాయ విచారణ జరిపించాలని పేర్కొంది. రథయాత్రకు హాజరైన బిలియనీర్ గౌతమ్ అదానీకి బిజెపి సర్కార్ ప్రజల కంటే ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించింది. ఒడిశా పవిత్ర ఉత్సవాన్ని సాధారణ భక్తుల ఖర్చుతో బిలియనీర్లు, స్నేహితులు, కెమెరా సిబ్బంది కోసం ఒక ప్రైవేట్ కార్యక్రమంగా రాష్ట్ర ప్రభుత్వం మార్చిందని పేర్కొంది. ఢిల్లీలోని కాంగ్రెస్ ఇందిరా భవన్ ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఎంపి సప్తగిరి ఉలక, పార్టీ నాయకుడు అరబింద దాస్ మాట్లాడారు. రథయాత్ర కేవలం ఒక కార్యక్రమం కాదని, 1,200 సంవత్సరాల నాటి జీవన సంప్రదాయమన్నారు. ప్రజల జీవితాల్లో ఇంత ప్రాముఖ్యత కలిగిన పండుగను బిజెపి ప్రభుత్వం ధ్వంసం చేసిందన్నారు. పూరిలో ఏమి జరిగినా అది బిజెపి నిజమైన స్వభావాన్ని వెల్లడిస్తుందని, రాజకీయ ప్రయోజనం కోసం ఒక కార్యక్రమంగా మార్చడం ఏటమిని ప్రశ్నించారు. శారదబలి సమీపంలో జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయపడ్డారు. ఒక మహిళా జర్నలిస్ట్‌తో సహా చాలా మంది క్రూరమైన పోలీసు చర్యకు గురయ్యారు, విఐపిలు పరిమితం చేయబడినవలయాలలోస్వేచ్ఛగాతిరుగుతున్నారనివారు ఆరోపించారు. మృతుల కుటుంబాలకు రూ. 50 లక్షల పరిహారం, తీవ్రంగా గాయపడిన వారికి రూ. 25 లక్షల పరిహారం అందించాలన్నారు. రథయాత్ర ముగింపును సూచిస్తూ దేవతలు ప్రధాన ఆలయానికి తిరిగి వచ్చిన నీలాద్రి బిజే తర్వాత 10 రోజుల్లోపు పూరీ సిట్టింగ్ జిల్లా జడ్జి నేతృత్వంలో కోర్టు పర్యవేక్షణలో న్యాయ విచారణ ప్రారంభించాలని ఉలక డిమాండ్ చేశారు.

## పథకం ప్రకారమే విద్యార్థినిపై అత్యాచారం

**దర్యాప్తులో తేలినట్లు పోలీసుల వెల్లడి**

**కోల్‌కతా:**పశ్చిమబెంగాల్‌లోనిసౌత్‌కోల్‌కతాలా కాలేజీలో విద్యార్థిని(24)పై ఓ పూర్వ విద్యార్థి, ఇద్దరు సీనియర్లు విద్యాసంస్థ ప్రాంగణంలోనే అత్యాచారం చేసిన ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. తాజాగా పోలీసులు ఈ కేసులో కీలక విషయాలు వెల్లడించారు.అరెస్టైన ముగ్గురు నిందితులు ముందస్తు పథకం ప్రకారమే న్యాయ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. ముందు నుంచే విద్యార్థినులను వేధించిన చరిత్ర వారికి ఉందని వెల్లడించారు. విద్యార్థినులను వేధించి రికార్డు చేసిన దృశ్యాలతో వారిని తరచూ బ్లాక్ మెయిల్ చేసేవారని తెలిపారు. అత్యాచారానికి గురైనవిద్యార్థినినికళాశాలలోఅడుగుపెట్టినతొలిరోజే వేధించారన్నారు. బాధితురాలిపై హత్యచారానికి ముందు ఆమెను లైంగికంగా వేధించి.. రికార్డు చేసిన దృశ్యాలతో బ్లాక్‌మెయిల్ చేయాలని చాలా రోజులుగా కుట్ర పన్నినట్లు తెలిపారు. అత్యాచారానికి సంబంధించిన వీడియోలు ఫుటేజ్‌లను ఎవరికైనా షేర్ చేసి ఉంటారా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నామన్నారు. ముగ్గురు నిందితులఫోన్‌లుస్వాధీనంచేసుకొని.. వారి నివాసాలలో సోదాలు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. స్టూడెంట్స్ యూనియన్ రూమ్, వాష్ రూమ్, గార్డ్స్‌రూమ్ నుంచి ఘటనకు సంబంధించి కీలక ఆధారాలను సేకరించినట్లు తెలిపారు. న్యాయ విద్యార్థిని అత్యాచార కేసులో ప్రధాన నిందితుడు మోనోజిత్ మిశ్ర (31) కళాశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించేవాడని తెలుస్తోంది.నన్ను పెళ్లి చేసుకుంటావా అని ప్రతి అమ్మాయితో సంభాషణను మొదలుపెట్టేవాడని నిందితుడి జూనియర్లు చెబుతున్నారు. అత్యాచారానికి గురైన యువతిని అలానే వేధించేవాడని తెలిపారు. అతడి అకృత్యాలను భరించలేక చాలామంది యువతులు కాలేజీకి రావడమే మానేసినట్లు తెలిపారు. విద్యార్థినులను ఫోటోలు తీసి వాటిని గ్రూపుల్లో పోస్టు చేసేవాడని,మార్ఫింగ్ చేసి మిత్రులకు పంపించేవాడని మోనోజిత్‌పై ఆరోపణలు వస్తున్నాయి. మహిళలపై వేధింపులు, భౌతిక దాడులు, బలవంతపు వసూళ్లు వంటి పలు ఫిర్యాదులు అతడిపై వెల్లువెత్తాయి.

# ఘర్షణలొద్దు.. అభివృద్ధి 'ఇంజన్' పునరుద్ధరించండి

**స్పెయిన్ ఎయిడ్ సదస్సులో ఆంటోనీ గుటెర్రెస్**



**మాడ్రిడ్ :** సంఘర్షణల ప్రపంచంలో సర్వత్రా పేదరికం పెరుగుతోందనీ, అందువల్ల వాటికి స్వస్తిచెప్పి అభివృద్ధి ''ఇంజన్''ను పునరుద్ధరించాలని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనీ గుటెర్రెస్ ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశారు. స్పెయిన్‌లో సోమవారం ఐక్యరాజ్యసమితి సహాయ సదస్సును ఆయన ప్రారంభించి మాట్లాడుతూ, ప్రపంచం ఇప్పుడు సంఘర్షణతోనూ, వాతావరణ సమస్యలతోనూ, అసమానతలతోనూ తల్లడిల్లిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధికోసం పెట్టుబడులు అనే అంశంపై నాలుగవ అంతర్జాతీయ సదస్సు స్పెయిన్ దక్షిణప్రాంత నగరం సెవిల్లేలో ప్రారంభమైంది. జులై మూడోతేదీ వరకూ ఈ సదస్సు జరుగుతుంది. డజన్లసంఖ్యలో ప్రపంచ నాయకులు ఈ సదస్సుకు హాజరవుతున్నారు. దశాబ్దకాలంలో పెట్టుబడులు, దారిద్ర్యం, అసమానతలు, స్త్రీ పురుష సమానత్వం వంటి విషయాలపై చర్చించడం ఇదే మొదటిసారి. స్పెయిన్‌లో జరుగుతున్న ఈ ఉన్నతస్థాయి వ్యూహాత్మక సదస్సులో అమెరికాతప్ప అనేక దేశాలు పాల్గొంటున్నాయి. ఇప్పటివరకూ అమెరికా ఈ సదస్సుకు ప్రధాన సహాయకురాలుగా ఉండేది. ధనిక దేశాలు ఖర్చులు తగ్గించుకుంటున్నాయనీ, పొదుపు చర్యలు పాటిస్తున్నాయనీ, విద్య,వైద్యం వంటి రంగాలపై ఖర్చులు తగ్గిస్తున్నాయనీ గుటెర్రెస్ ఈ సదస్సును ప్రారంభిస్తూ చెప్పారు. అమెరికాకు చెందిన ధనవంతులైన దాతలు, వితరణశీలురు తమ దానాలను తగ్గించారని, వారు ఖర్చులు తగ్గించుకున్నారని, ప్రపంచంలో ఘర్షణల కారణంగా తమ ఖర్చుల విధానాల తీరుతెన్నులు, ప్రాధాన్యతలలో మార్పులు తీసుకువచ్చారన్నారు. భారీ రుణ భారాల కారణంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో వైద్యం, విద్య,ఆరోగ్యరంగాలకు కేటాయింపులలో కోతలు పడుతున్నాయన్నారు. అందువల్ల పెట్టుబడులకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆంటోనీ గుటెర్రెస్ ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశారు.ప్రపంచవ్యాప్తంగా సంఘర్షణల కారణంగా ఆర్థిక వ్యవస్థలు మందగించి వాణిజ్య ఉద్రిక్తతలు పెరిగాయనీ, బడ్జెట్ కేటాయింపులలో సహాయ చర్యలకు నిధులు తగ్గిపోయాయనీ, అసమానతలతో, వాతావరణ మార్పుల సమస్యలతో ప్రపంచం అతలాకుతలం అవుతోందన్నారు. అంతర్జాతీయ ప్రపంచం నిర్దేశించుకున్న 2030వ సంవత్సరంనాటికి సాధించాల్సిన లక్ష్యాలను చేరుకోవాలంటే ప్రతి సంవత్సరం నాలుగు ట్రిలియన్ డాలర్లకంటే ఎక్కువ పెట్టుబడులను సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. టీకాలు వేయని పిల్లల సంఖ్య పెరుగుతోందనీ, స్కూళ్ళకు వెళ్ళకుండా మానేసి పనుల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య పెరుగుతోందనీ, అనేక కుటుంబాలు ప్రపంచవ్యాప్తంగా ఆకలితో అలమటిస్తున్నాయని చెబుతూ ఈ దశలో ప్రపంచం తన గమనాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉందని గుటెర్రెస్ చెప్పారు.

# కర్ణాటకలో సిఎం మార్పుపై హైకమాండ్‌దే నిర్ణయం : ఖర్గే



**బెంగళూరు:** కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై కాంగ్రెస్ నాయకులు బహిరంగంగా చర్చిస్తున్న నేపథ్యంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. అటువంటి అంశాలపై నిర్ణయం పూర్తిగా పార్టీ హైకమాండ్‌దేనని, అనవసరమైన సమస్యను సృష్టించకూడదని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అక్టోబర్‌లో ముఖ్యమంత్రి పదవి మార్పు జరుగుతుందని రాష్ట్రంలోని కొంత మంది కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారనే మీడియా ప్రశ్నలకు ఖర్గే సమాధానమిచ్చారు. సిఎం మార్పు నిర్ణయం హైకమాండ్ చేతిలో ఉందన్నారు. హైకమాండ్‌లో ఏమి జరుగుతుందో ఎవరూ చెప్పలేరని, ఆ నిర్ణయం హైకమాండ్‌కే వదిలివేశామని, తదుపరి చర్య తీసుకునే అధికారం హైకమాండ్‌కు ఉందన్నారు. కానీ అనవసరంగా, ఎవరూ సమస్యను సృష్టించకూడదని ఆయన ఇక్కడ విలేకరులతో అన్నారు. 2023లో, దక్షిణాది రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టినప్పుడు, సిద్ధరామయ్య, డికె శివకుమార్ చెరో 2.5 సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలిస్తారనే ఊహాగానాలు వచ్చాయి, భ్రమణ ఫార్ములా ప్రకారం, పార్టీ ఇప్పటివరకు ధృవీకరించలేదు లేదా తిరస్కరించలేదు. ప్రస్తుతం, సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా, శివకుమార్ డిప్యూటీగా ఉన్నారు. ఇదిలా ఉండగా, అధికార పార్టీలో అసంతృప్తి సంకేతాలు, నాయకత్వ మార్పు గురించి ఊహాగానాలు కొనసాగుతున్న నేపథ్యంలో, బెంగళూరులో ఉన్న కర్ణాటక కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జ్ రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా ఇక్కడ పార్టీ శాసనసభ్యులతో సమావేశమయ్యారు. ఆయన పర్యటనపై ఖర్గే మాట్లాడుతూ సుర్జేవాలా బెంగళూరుకు వచ్చారని, ఆయన నివేదిక, సేకరించిన అభిప్రాయాల ఆధారంగా తాము ఏ చర్యలు తీసుకోవాలో నిర్ణయిస్తామని అన్నారు.

### రాజ్యాంగంలో ఏ పదాన్ని తాకినా ఊరుకోం

రాజ్యాంగంలో ఏ పదాన్ని అయినా తాకితే కాంగ్రెస్ పార్టీ దానికి వ్యతిరేకంగా పోరాడుతుందని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. రాజ్యాంగ ప్రవేశికలోని 'సోషలిస్ట్', 'లౌకిక' పదాలను సమీక్షించాలని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబాలే చేసిన పిలుపుపై ఆయన స్పందించారు. బెంగళూరులోని తన ఇంట్లో విలేకరులతో ఖర్గే మాట్లాడుతూ హోసబాలేను 'మనుస్మృతి వ్యక్తి' అని పిలిచారు. 'పేద తరగతి ప్రజలు పైకి రావాలని ఆయన కోరుకోరు. వేల సంవత్సరాల క్రితం ఆచరించబడినది ఇప్పుడు కూడా అదే కొనసాగాలని ఆయన కోరుకుంటున్నారు. అందుకే ఆయనకు సోషలిజం, లౌకికవాదం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం ఇష్టం లేదు' అని కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నారు.

**జంతువులకు 'పశు' అనే పద ప్రయోగం అనుచితం...**

## 'జీవన్‌ధన్'గా సంబోధించాలి

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉద్బోధ**

**బరేలీ :** జంతువులకు 'పశు' అనే పదం ఉపయోగించడం 'అనుచితమని' వాటిని 'జీవన్‌ధన్' లేదా జీవిత సంపద అనడం సముచితం అని తాను భావిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఆమె సోమవారం ఇక్కడి భారతీయ పశువైద్య పరిశోధన సంస్థ (ఐవిఆర్ఐ) 11వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తూ పశువులు లేని జీవితాన్ని ఊహించలేమని ముర్ము చెప్పారు. ఇజత్ నగర్‌లోని ఐసిఎఆర్ (ఐకార్)ఐవిఆర్ఐ పరిశోధన, పశువైద్య, జంతుశాస్త్రాల రంగంలో అభివృద్ధికి అంకితం చేయబడింది.'మీరు (వెటర్నరీ) డాక్టర్‌గా పనిచేస్తున్నప్పుడు జంతువల సంక్షేమాన్ని మనస్సులో ఉంచుకోవాలి. ప్రకృతికి సన్నిహితంగా ఉండే వాతావరణం నుంచి నేను వచ్చాను. అడవులు, అడవిజంతువులతో మానవులకు అనుబంధం ఉన్నది' అని ముర్ము వివరించారు. ఈ రోజు మనకు సాంకేతికపరిజ్ఞానం ఉంది. కానీ గతంలో అవి (జంతువులు) రైతుల కోసం మన 'సాధన్' (రవాణా కోసం), 'బల్'గా ఉపయోగపడ్డాయి. కాబట్టి జీవన్‌ధన్‌గా ఉన్నటువంటి జంతువులకు 'పశు' అనేది సముచితమైన పదం కాదు.అవి లేకుండా మన జీవితాన్ని ఊహించుకోలేం' అని ముర్ము చెప్పారు. భారతీయ సంస్కృతి గురించి ఆమె చెబుతూ, 'దేవుడి ఉనికి అన్ని జీవులలోనూ కనిపిస్తుందని ముర్ము తెలిపారు. 'మన దేవుళ్లు, ఋషులు, జంతువులతో సంభాషించారనే నమ్మకం కూడా అదే తరహా తత్వశాస్త్రంపై ఆధారపడి ఉంటుంది' అని ద్రౌపది ముర్ము చెప్పారు. అనేక రకాల జంతువులు అంతరించిపోయాయని, లేదా విలుప్త అంచున ఉన్నాయని, జీవ వైవిధ్యం, భూఆరోగ్యానికి పరిరక్షణ చాలా కీలకమని, దేవుడు ఇచ్చిన ఆలోచన, అవగాహనా శక్తిని అన్ని జీవుల సంక్షేమం కోసం ఉపయోగించాలని ముర్ము పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ఒక ఉదాహరణను ఉటంకించారు. తన బాల్యంలో రాబందువులు ఒక సాధారణ దృశ్యమన్నారు. అయితే ఈ రోజు ఆ పరిస్థితి లేదన్నారు. 'పక్షి జాతుల సంఖ్య తగ్గడానిక పశువైద్య మందులలో ఉపయోగించే రసాయనాలు కావచ్చు. అలాంటి మందులను నిషేదించడం రాబందుల సంరక్షణకు ప్రశంసనీయమైన చర్య' అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు. వినియోగంపై ఆధారపడిన సంస్కృతి మానవజాతికే కాకుండా, ఇతర జీవులకు, వాతావరణానికి ఊహించలేని నష్టాన్ని కలిగిస్తుందని కోవిడ్ మహమ్మారి మనలను హెచ్చరించిందని రాష్ట్రపతి ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. జీవ వైవిధ్యాన్ని పెంచడం, జునోటిక్ వ్యాధుల నివారణ, నియంత్రణ, స్వదేశీ, తక్కువ ఖర్చుతో కూడిన చికిత్సలు, జంతువుల పోషణను కనుగొనడంలో ఐవిఆర్, ఇతర సంస్థలు కీలకపాత్ర పోషించాలని ముర్ము విజ్ఞప్తి చేశారు. కాగా రాష్ట్రపతి ముర్ము తెల్లవారుజామునే బరేలీకి చేరుకున్నారు.

## మణిపూర్‌లో నలుగురిని కాల్చిచంపిన దుండగులు

**చురచందాపూర్/ఇంఫాల్ :** మణిపూర్‌లోని చురాచంద్‌పూర్ జిల్లాలో సోమవారం గుర్తు తెలియని దుండగులు 72 ఏళ్ల మహిళతో సహా కనీసం నలుగురు వ్యక్తులను కాల్చి చంపినట్లు పోలీసులు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో బాధితులు కారులో ప్రయాణిస్తుండగా మోంగ్‌జాంగ్ గ్రామ సమీపంలో ఈ దాడి జరిగిందని ఒక పోలీసు అధికారి తెలిపారు. మోంగ్‌జాంగ్ చురాచంద్‌పూర్ పట్టణం నుండి ఐదు కి.మీ దూరంలో ఉంది. ప్రాథమిక నివేదికల ప్రకారం, వారిని పాయింట్‌బ్లాంక్ రేంజ్ నుండి కాల్చిచంపినట్లు చురాచంద్‌పూర్ జిల్లా ప్రధాన కార్యాలయంలోని మరొక అధికారి తెలిపారు. సోమవారం సాయంత్రం విడుదల చేసిన ఒక ప్రకటనలో, యునైటెడ్ కుకి నేషనల్ లిబరేషన్ ఆర్మీ (యుకెఎన్ఎల్ఎ) ఈ దాడికి బాధ్యత వహించింది. మృతులను థెన్‌ఖోథాంగ్ హావోకిప్ అలియాస్ థాపి (48), సీఖోగిన్ (34), లెంగౌహావో (35) మరియు ఫాల్హింగ్ (72)గా గుర్తించినట్లు వర్గాలు తెలిపాయి. ఘటన స్థలం నుండి 12కి పైగా ఖాళీ బుల్లెట్ షెల్స్‌ను కూడా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## ఆర్డర్ అమలు చేయకపోతే సిఎస్ కోర్టుకు రావాలి
హైకోర్టు

ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణ అగ్నిమాపక సేవల చట్టం 1999 కింద కొత్త నిబంధనలను ఎందుకు రూపొందించలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. జులై 16లోగా రూపొందించాలని లేనిపక్షంలో ఆ రోజు జరిగే తదుపరి విచారణకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హాజరు కావాలని సోమవారం జస్టిస్ సామ్‌కోషి, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు డివిజన్ బెంచ్ ఆదేశించింది. గత ఏప్రిల్ 21 విచారణ సమయంలో నిబంధనలు రూపొందించాలని ఆదేశించినా ప్రభుత్వం చేస్తామని చెప్పి ఇప్పుడు మళ్లీ 4 వారాల గడువు కోరడాన్ని తప్పుపట్టింది. తెలంగాణ అగ్నిమాపక సేవల చట్టం 1999 కింద కొత్త నిబంధనలను రూపొందించలేదంటూ హైదరాబాద్ నాచారానికి చెందిన పీ గోవింద్ ఇతరుల పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది.



## మహిళా ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాత సుగుణమ్మ

ప్రజాపక్షం/హైదరాబాద్ : మహిళా ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాత, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు శాఖమూరి సుగుణమ్మ అని మహిళా సంఘాల నాయకులు కొనియాడారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ , ఐద్వా రాష్ట్ర కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో మహిళా నాయకులురాలు శాఖమూరి సుగుణమ్మ సంస్మరణ సభ నిర్వహించారు. ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.జ్యోతి, సీనియర్ నాయకులు రంజని, ప్రేంపావని, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి ఐద్వా జాతీయ ఉపాధ్యక్షురాలు రజిని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఎన్‌ఎఫ్‌డబ్యూఐ, ఐద్వా నేతలు సుగుణమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల నేతలు మాట్లాడుతూ సుగుణమ్మ సారా ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. మహిళలు సమాన హక్కుల కోసం నిరంతరం పోరాడాలని ఆమె ఎప్పుడూ చెప్పేవారన్నారు. ఎనిమిదేళ్ల వయస్సులోనే తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న ధీర వనిత ఆమె అని వ్యక్తలు కొనియాడారు. ధనిక కుటుంబంలో పుట్టినా, సుగుణమ్మ జీవితమంతా పేదల కోసం, సమాజ శ్రేయస్సు కోసం అంకితమిచ్చారన్నారు.

## మెమోలపై స్టే

ప్రజాపక్షం/హైదరాబాద్ : మోడల్ స్కూల్స్‌లో పనిచేసే పోస్టు గ్రాడ్యుయేషన్ ఉద్యోగులకు రాష్ట్రపతి ఉత్తర్వులు–2018 అమలు చేసేందుకు వీలుగా విద్యా శాఖ ఇచ్చిన మెమోల అమలు నిలిపివేస్తూ హైకోర్టు స్టే ఆర్డర్ జారీ చేసింది. తెలంగాణ మోడల్ స్కూల్స్ సెకండరీ ఎడ్యుకేషన్ సొసైటీలోని పోస్టులను కొత్త జోనల్ కేడర్లుగా విభజించి, రాష్ట్రపతి ఉత్తర్వుల నిబంధనల ప్రకారం ఉద్యోగులను కేటాయిస్తూ రాష్ట్ర విద్యా శాఖ, పాఠశాల విద్య డైరెక్టర్ 2 మెమోలను జారీ చేశాయి. వీటిని నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం పెంచికల్‌పాడు మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు సైదులు ఇతరులు సవాల్ చేసిన పిటిషన్లను డివిజన్ బెంచ్ విచారించింది. రెండు మెమోలపై స్టే ఇచ్చింది. విచారణ వాయిదా వేసింది.

## వినతిపత్రంపై చర్యలు తీసుకోండి

ప్రజాపక్షం/హైదరాబాద్ : అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలన్న పిటిషనర్ వినతిపత్రంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని జిహెచ్‌ఎంసిని హైకోర్టు ఆదేశించింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ తాలూకా ఖానామెట్‌లోని తమ భూమిలో రాయపాటి ప్రతిభ ఇతరులు అక్రమ నిర్మాణాలు చేస్తున్నారనే వినతిపత్రంపై జిహెచ్‌ఎంసి చర్యలు తీసుకోవడంలేదని సయ్యద్ రహీమున్నిసా ఇతరులు వేసిన పిటిషన్‌ను జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి సోమవారం విచారించారు. నోటీసులు ఇచ్చి కూల్చివేత చర్యలు తీసుకోరని, చర్యలు లేకపోవడంపై ప్రశ్నిస్తే తమ బాధ్యత కాదంటూ ఎవరికివారే తప్పించుకుంటున్నారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

## వీళ్లకు తరగతులు నిర్వహించాలి

ప్రజాపక్షం/హైదరాబాద్ : జిహెచ్‌ఎంసీ వేసే పన్ను 28 లక్షల రూపాయలైతే వడ్డీతో కలిపి ఆమొత్తం రూ.71 లక్షలకు పెరిగేందుకు కారణమైన పిటిషనర్ 3 రోజుల్లో రూ.5 లక్షలు చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది. అదేవిధంగా పన్నుపై వడ్డీ లెక్కించే విధానం ఏమిటో చెప్పాలని జిహెచ్‌ఎంసిని ఆదేశించింది. అధికారులను, పిటిషనర్‌ను అంతర్జాతీయ ఎకనామిక్స్ వర్సిటీలో తరగతులు నిర్వహించాలని వ్యాఖ్యానించింది. విచారణ ఈ నెల 16కు వాయిదా వేస్తూ విజయ్‌సేన్‌రెడ్డి సోమవారం ఆదేశాలిచ్చారు.సోమాజీగూడలోని వాణిజ్య భవనంలో ఈ ఫ్లాట్ ఉంటే దాని విస్తీర్ణం ఎక్కువగా చూపించి పన్ను వేస్తున్నారంటూ పిటిషనర్ వాదన.

## జస్టిస్ మౌసమీ భట్టాచార్య బెంచ్‌లో విధుల్ని బహిష్కరించిన న్యాయవాదులు

ప్రజాపక్షం/హైదరాబాద్ : కేసుల విచారణ సందర్భంగా న్యాయవాదుల పట్ల జస్టిస్ మౌసమీ భట్టాచార్య వ్యవహారశైలిపై హైకోర్టు బార్ అసోసియేషన్ తీర్మానం మేరకు సోమవారం ఆమె విచారణ జరిపిన బెంచ్‌లో కేసుల విచారణకు న్యాయవాదులు దూరంగా ఉన్నారు. జస్టిస్ మౌసమీ భట్టాచార్య, జస్టిస్ బి ఆర్ మధుసూదన్‌రావులతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపిన కేసుల విచారణకు న్యాయవాదులు హాజరుకాలేదు. ఇద్దరు న్యాయవాదులు ఆన్‌లైన్‌లో విచారణకు హాజరై తమ కేసుల వాయిదా వేయాలని కోరారు. ఇతర కేసుల్లో న్యాయవాదులు హాజరుకాకపోవడంతో వాటిని వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది.

## 337 టన్నుల వ్యర్థాలు పూర్తిగా దహనం

భోపాల్ : మధ్యప్రదేశ్‌లోని భోపాల్ యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ నుంచి 1984 డిసెంబర్ 2న వెలువడిన విష వాయువులు కనీవినీ ఎరుగని విషాదాన్ని మిగిల్చిన సంగతి తెలిసిందే. కార్బైడ్ ఫ్యాక్టరీలో మిగిలిపోయిన మొత్తం 337 టన్నుల వ్యర్థాలను ఇటీవల పీథాంపుర్‌లోని ఓ డిస్పోజల్ ప్లాంట్‌లో పూర్తిగా దహనం చేసినట్లు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారి ద్వివేది వెల్లడించారు. ప్లాంట్‌లో మూడు ట్రయల్స్‌లో 30 టన్నుల వ్యర్థాలను ముందు కాల్చగా.. మిగిలిన 307 టన్నులను మే 5 నుంచి జూన్ 30 మధ్య దహనం చేసినట్లు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారి వెల్లడించారు. మార్చి 27న హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను అనుసరించి, కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో గంటకు గరిష్టంగా 270 కిలోల చొప్పున వ్యర్థాలను దహనం చేసినట్లు పేర్కొన్నారు. వ్యర్థాలను కాల్చుతున్న సమయంలో.. పితంపూర్ ప్లాంట్ నుంచి వెలువడే వివిధ రకాల వాయువులు, కణాల ఉద్గారాలను ఆన్‌లైన్ యంత్రాంగం ద్వారా రియల్‌టైమ్ ప్రాతిపదికన పర్యవేక్షించినట్లు తెలిపారు. ఇవి మొత్తం కాలి బూడిద కావడానికి దాదాపు 6 నెలల సమయం పట్టిందని వివరించారు. ఈ వ్యర్థాల దహనం వల్ల వెలువడే వాయువులు పరిసర ప్రాంతాలలో నివసించే ప్రజల ఆరోగ్యంపై ఎటువంటి ప్రతికూల ప్రభావం పడకుండా చర్యలు తీసుకుంటూ.. నిర్ణీత పరిమాణంలో వ్యర్థాలను కాల్చామని ద్వివేది తెలిపారు. మొత్తం 337 టన్నుల వ్యర్థాలను దహనం చేసిన తర్వాత మిగిలిపోయిన బూడిద, ఇతర అవశేషాలను సురక్షితంగా సంచులలో ప్యాక్ చేసి కంటైనర్లలో ప్లాంట్ లీక్‌ప్రూఫ్ స్టోరేజ్ షెడ్‌కు తరలించి.. భద్రపరిచినట్లు పేర్కొన్నారు. అనంతరం వాటిని భూమిలో పాతిపెట్టడానికి ప్రత్యేక ల్యాండ్ ఫిల్ సెల్‌లను నిర్మిస్తున్నామని, నవంబర్ నాటికి వాటి నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. ప్రణాళిక ప్రకారం పనులు జరిగితే డిసెంబర్ నాటికి ఈ అవశేషాలను శుద్ధి చేసి ల్యాంజ్‌ఫిల్ సెల్‌లలో పాతిపెడతామన్నారు. ఈవిధంగా చేయడం వల్ల పర్యావరణానికి ఎటువంటి నష్టం వాటిల్లదని పేర్కొన్నారు. భోపాల్ లోని యూనియన్ కార్బైడ్ కర్మాగారం నుంచి 1984 డిసెంబర్ 2న అర్ధరాత్రి విష వాయువులు లీకయ్యాయి.

# 'నిన్న' భూదాన్ భూములు.. 'నేడు' కాందిశీకుల భూములు!

### ఐఎఎస్ అరవింద్‌కుమార్‌పై లోకాయుక్తలో ఫిర్యాదు



ప్రజాపక్షం/హైదరాబాద్ : నిన్నమొన్నటి వరకు రంగారెడ్డి జిల్లాలో భూదాన్ భూముల భాగోతం చూడగా, తాజాగా ఇదే జిల్లాలో వేలాది కోట్ల రూపాయల విలువైన కాందిశీకుల భూముల భాగోతం బయటపడింది. ఫార్ములా ఈకార్ రేస్ కేసులో నిందితుడిగా ఉన్న హెచ్‌ఎండిఎ కమిషనర్ అరవింద్‌కుమార్ (ఐఎఎస్) కాందిశీకుల భూముల కుంభకోణంలో కీలక సూత్రదారి పాత్ర పోషించాడు. ఈ మేరకు హైకోర్టు న్యాయవాది ఇమ్మానేని రామారావు సోమవారం రాష్ట్ర లోకాయుక్తలో ఫిర్యాదు దాఖలు చేశారు. త్వరలో ఈ వ్యవహారంపై లోకాయుక్త అరవింద్‌కుమార్‌తోపాటు హెచ్‌ఎండిఎలో డైరెక్టర్ ప్లానింగ్‌గా విధులు నిర్వహించిన శివబాల కృష్ణకు నోటీసులు జారీ చేయనుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా పుప్పాల్‌గూడలోని సర్వేనెంబర్లు 278,279,280,281లలో ఉన్న భూములు కాందిశీకులకు చెందినవి. 2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూములను ప్రభుత్వ భూములుగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సర్వేనెంబర్లలోని భూములు క్రయవిక్రయాలు జరపరాదని, 22ఎ కింద ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చారు. దీని ప్రకారం ఈ సర్వే నెంబర్లలో ఎలాంటి రిజిస్ట్రేషన్‌లు చేయరాదని రిజిస్ట్రేషన్ శాఖకు కూడా నోటీసులు పంపారు. అయినా ఈ భూముల్లో 2006లో రిజిస్ట్రేషన్‌లు, డెవలప్‌మెంట్ అగ్రిమెంట్లు జరిగిపోయాయి. ఇదిలా ఉండగా హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఇవే భూములపై 2021లో అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మరోసారి నోటిఫికేషన్ విడుదల చేశారు. పై సర్వే నెంబర్లలో ఉన్న భూములు ప్రభుత్వానికి చెందినవని, ఈ భూములు క్రయవిక్రయాలు చేయరాదని ఉత్వర్వులో పేర్కొన్నారు. ఇదిలావుండగా డిఎస్‌ఆర్ సంస్థకు 46 అంతస్థుల అపార్ట్‌మెంట్ కట్టుకునేందుకు అరవింద్‌కుమార్, శివబాలకృష్ణలు అనుమతులు మంజూరు చేశారని రామారావు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. వేలాది కోట్ల రూపాయల ఈ భూ కుంభకోణంపై విచారణ జరిపి నిందితులపై తగిన చర్యలు తీసుకోవాలని తన ఫిర్యాదులో లోకాయుక్తకు వివరించారు. ఫార్ములా ఈకార్ రేస్ కేసులో ఎసిబి అధికారులు మంగళవారం అరవింద్‌కుమార్‌ను విచారణకు పిలిచారు.

అరవింద్ కుమార్ ఐఎఎస్, శివ బాలకృష్ణపై మరో అవినీతి కేసు గతంలో హెచ్‌ఎండిఎ కమిషనర్‌గా ఉన్న అరవింద్ కుమార్, డైరెక్టర్ ప్లానింగ్‌గా విధులు నిర్వహించిన శివ బాలకృష్ణ, పుప్పలగూడ సర్వే నంబరు 277,280,281లో ప్రభుత్వ భూములను ప్రైవేటు భూములుగా చూపిస్తూ అనుమతులు డిఎస్‌ఆర్‌ఎస్‌ఎస్‌ఐ అనే సంస్థకు హై రైస్ అనుమతి వేల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారు. తెలంగాణ లోకాయుక్త కార్యాలయంలో ఫిర్యాదు నమోదు న్యాయవాది రామారావు ఇమ్మనేని ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన తెలంగాణ లోకాయుక్త

## ఇక నుంచి 'మీ సేవ'లో మ్యారేజ్ సర్టిఫికెట్లు



ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణ ఈ గవర్నెన్స్‌కు ప్రతీకగా నిలిచిన 'మీ సేవ' పౌరసౌకర్యాల విస్తరణలో మరో ముందడుగు వేసింది. ఇక నుంచి మీ సేవా మ్యారేజ్ రెజిస్ట్రేషన్, భూముల మార్కెట్ వ్యాల్యూ సర్టిఫికేట్ వంటి కొత్త సేవలను సోమవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. దీంతో వీటి కోసం స్లాట్ బుకింగ్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. నూతన పౌర సేవల ప్రారంభం, మీ సేవ కార్యక్రమాల పనితీరును శ్రీధర్ బాబు సచివాలయంలో సోమవారం సమీక్షించారు. ఈ కొత్త సేవలు ప్రజలకు మరింత పారదర్శకతతో కూడిన, వేగవంతమైన సేవలుగా మారనున్నాయన్నారు. భూమి, అపార్టుమెంట్ విలువల అంచనాలను 24 గంటల్లోపు ఆమోదించేలా చర్యలు చేపడుతున్నారని, మ్యారేజ్ రెజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా ఇకపై సమర్థవంతంగా జరుగనుందన్నారు.

**మార్కెట్ వ్యాల్యూ సేవ ఇలా..**

మీ సేవ సెంటర్ లేదా ఆన్‌లైన్‌లో జిల్లా, గ్రామం వంటి వివరాలను సమర్పించి భూమికి సంబంధించిన తాజా మార్కెట్ విలువను పొందవచ్చు. ఈ దరఖాస్తులను సంబంధిత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం త్వరితగతిన పరిశీలించి నిర్ణయిస్తుంది.

**మ్యారేజ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ..**

ఇందులో స్లాట్ బుకింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. దరఖాస్తుదారులు పెళ్లి ఫొటోలు, చిరునామా రుజువు, వయస్సు ధృవీకరణ పత్రాలను సమర్పించాలి. ఆమోదం అనంతరం సర్టిఫికెట్‌ను ప్రత్యక్షంగా సబ్‌రెజిస్టార్ ఆఫీసు (ఎస్‌ఆర్‌ఒ) నుండి జారీ చేస్తారు.

## బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు
ఎంఎల్‌సి కవిత

ప్రజాపక్షం/హైదరాబాద్ : బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బిసి బిల్లులకు చట్టబద్ధత కల్పించేందుకు వెంటనే ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లి, కేంద్రంపై ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో సింగరేణి జాగృతి రూపొందించిన 'రైల్ రోకో పోస్టర్'ను ఆమె సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధన కోసం ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినప్పటికీ జూలై 17న రైల్ రోకో నిర్వహిస్తామన్నారు.సింగరేణి కాలరీస్ సంస్థలో ఇంటర్నల్ సర్వేయర్ నోటిఫికేషన్ ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జాగృతి నాయకులు వెంకట్, నరేశ్ నేత, శ్రీనివాస్, భువనచంద్ర, సిద్దిఖ్ షేక్, అనిల్, శ్రీకాంత్ రెడ్డి, సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. భద్రాచలం పట్టణంలో అంతర్భాగంగా, పట్టణాన్ని ఆనుకుని ఉన్న 5 గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు లేఖ ఇవ్వడాన్ని 'ఎక్స్' వేదికగా స్వాగతించారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని కెమికల్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం జరిగి 8 మంది మృతి చెందడంపై కవిత ఆవేదన వ్యక్తం చేశారు. గాయలైన వారికి మెరుగైన వైద్యం అందించాలని,ప్రమాదంలో మృతిచెందిన కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# బిజెపి ఒక ఫ్యూడల్ పార్టీ

### బిజెపి బిసి వ్యతిరేకి అని మరోసారి రుజువైంది
### సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం
### బిసి సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్



ప్రజాపక్షం/హైదరాబాద్ : బిజెపి ఒక ఫ్యూడల్ పార్టీ అని బిసి సంక్షేమ శాఖమంత్రి, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. బిజెపి మరోసారి తన బిసి వ్యతిరేక వైఖరిని స్పష్టంగా బయటపెట్టుకుందని దుయ్యబట్టారు. బిజెపి రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల నేపథ్యంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా చేయడంపై ఆయన స్పందించారు. ఈ మేరకు సోమవారం ఆయన తన 'ఎక్స్' ఖాతా ద్వారా బిజెపిపై విమర్శలు చేశారు.

**బిసి నేతను అడ్డుకున్నారు..**

బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఒక బిసి నాయకుడు నామినేషన్ వేయడానికి ప్రయత్నిస్తే, ఆయనను నిరంకుశంగా అడ్డుకున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. నామినేషన్‌కు మద్దతు తెలిపిన వారిని సైతం భయభ్రాంతులకు గురిచేయడం బిజెపి నియంతృత్వ ధోరణికి నిదర్శనమని మండిపడ్డారు. 'ముగ్గురు బిసి ఎంపిలు, ఎందరో సీనియర్ నాయకులు ఉన్నప్పటికీ, బిసిలకు అధ్యక్ష పదవి ఇవ్వడానికి బిజెపికి మనసొప్పలేదన్నారు. గతంలో బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి, కనీసం శాసనసభాపక్ష నేతగా కూడా అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. బిజెపిలో బిసిలకు ఎప్పటికీ న్యాయం జరగదని, ఆ పార్టీ నేతలే ఈ విషయంపై వాపోతున్నారని, దీనికి బిజెపి అధిష్టానం ఏం సమాధానం చెబుతుందని ఆయన ప్రశ్నించారు.

**సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం**

సామాజిక న్యాయం అనేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తమ పార్టీలో ముఖ్యమంత్రి రెడ్డి వర్గానికి చెందిన వ్యక్తి అయితే, పిసిసి అధ్యక్షుడిగా బిసి నేతకు అవకాశం కల్పించామని గుర్తుచేశారు. 'తాము కుల గణన చేపట్టి, బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చట్టం చేశామన్నారు. కానీ బిజెపి మాత్రం బిసిల గొంతు కోస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో బిసి నేత బండి సంజయ్‌ను కీలకమైన ఎన్నికల సమయంలో అధ్యక్ష పదవి నుంచి తొలగించిన విషయాన్ని కూడా మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ బిసిల పక్షాన నిలుస్తున్నారని, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు న్యాయం చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు.

## విశ్వప్రయత్నాలు

### జూబ్లీహిల్స్ టికెట్ కోసం కాంగ్రెస్ నేతల ప్రయత్నాలు
### ఇన్‌చార్జి మంత్రిని కలిసి వినతుల సమర్పణ
### తాజాగా తెరపైకి మురళీ గౌడ్



ప్రజాపక్షం/హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హఠాన్మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో నగరంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేడి రాజుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీకి నగరంలో కేవలం ఒక్క ఎమ్మెల్యే ఉన్నందున, జూబ్లీహిల్స్‌ను కూడా తన ఖాతాలోకి చేర్చుకునేందుకు హస్తం పార్టీ వ్యూహం సిద్ధం చేసినట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఈ సీటును కైవసం చేసుకునేందుకు అధికార పార్టీ ప్రయత్నాలను మొదలుపెట్టింది. ముఖ్యంగా గత 2023 నవంబర్‌లో జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఓటమి పాలైన మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్ కాకుండా స్థానికంగా పట్టున్న అభ్యర్థి కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అన్వేషణ ప్రారంభించినట్లు సమాచారం. ఇప్పటికే పలువురు ఆశావాహులు టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో విజయం సాధించాలన్న విషయాన్ని సిఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్ల తెలిసింది. ఇందులో భాగంగానే రెండు సార్లు జూబ్లీహిల్స్ నియొజకవర్గంలోని పలు డివిజన్ల నుంచి కార్పొరేటర్‌గా ప్రాతినిధ్యం వహించిన మాజీ కార్పొరేటర్ మురళీ గౌడ్ పేరు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. మాజీ కార్పొరేటర్ మురళీ గౌడ్ ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డితో కలిసి తెలుగుదేశం పార్టీలో పనిచేసిన సాన్నిహిత్యం ఉండటంతో ఆయన సిఎం రేవంత్ రెడ్డిని కలిసి జూబ్లీహిల్స్ టికెట్ అభ్యర్థించాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం జూబ్లీహిల్స్ టికెట్ కోసం పోటీ పడుతున్న ఆశావాహుల్లో దాదాపు అందరూ స్థానికేతరులే కావటంతో కాంగ్రెస్ అధిష్టానం సైతం పక్కా స్థానిక నేత అయిన మురళీ గౌడ్ వైపే మొగ్గు చూపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల్లో స్థానిక గెలిపించుకోవాలని పార్టీ క్యాడర్ కూడా నిర్ణయించుకున్నట్లు తెలిసింది. 1975 నుంచి అప్పటి ఖైరతాబాద్ నుంచి వరుసగా పలుసార్లు గెలిచిన పిజెఆర్ హయాంలో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పని చేసిన మురళీ గౌడ్ ఆ తర్వాత టిడిపి పార్టీ నుంచి ఓసారి తాను, మరో సారి ఆయన కుమారుడు కార్పొరేటర్‌గా గెలిచి, స్థానికంగా పలు అభివృద్ధి పనులు చేసి ప్రజల్లో తమదైన ముద్ర వేసుకున్నారు. ఇప్పటివరకు ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన నాయకులు, పోటీ చేసి గెలిచిన లీడర్లంతా స్థానికేతరులే కావటంతో ఈ సారైనా స్థానిక నేత మురళీ గౌడ్‌కు పార్టీ టికెట్ కేటాయిస్తే, గెలిపించుకోవాలని ధృడ సంకల్పంతో పార్టీ క్యాడర్ వ్యూహం సిద్ధం చేసినట్లు తెలిసింది.



## అరుణ్‌కుమార్‌జైన్‌కు వీడ్కోల్ పరేడ్

ప్రజాపక్షం/హైదరాబాద్ : సుమారు మూడు సంవత్సరాల పాటు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా సేవలందించిన అరుణ్‌కుమార్ జైన్ సోమవారం పదవీ విరమణ పొందారు. పదవీ విరమణ చేసిన జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌కు అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని మౌలా అలీలోని ఆర్‌పిఎఫ్ శిక్షణ కేంద్రంలో అరుణ్‌కుమార్‌జైన్‌కు కృతజ్ఞతా చిహ్నంగా ప్రత్యేక ఉత్సవ వీడ్కోలు పరేడ్‌ను నిర్వహించింది. సికింద్రాబాద్, హైదరాబాద్ డివిజన్ల ప్రధాన విభాగాధిపతులు, డివిజనల్ రైల్వే మేనేజర్లు, ఇతర సీనియర్ అధికారులు, జోన్ వ్యాప్తంగానున్న ఆర్.పి.ఎఫ్ సిబ్బంది కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కవాతు తర్వాత ఆర్.పి.ఎఫ్ సిబ్బంది కమాండో నైపుణ్యాలు, చురుకుదనం, దేశభక్తిని ప్రదర్శించే విభిన్న ప్రదర్శనలు జరిగాయి. మహిళా కమాండోల ప్రదర్శన, రెండు దేశభక్తి, భక్తి నృత్య నాటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సభను ఉద్దేశించి ప్రసంగించిన అరోమా సింగ్ ఠాకూర్, జనరల్ మేనేజర్ దార్శనిక నాయకత్వం, కరుణా స్వభావాన్ని, ఆర్.పి.ఎఫ్‌కు అవిశ్రాంత మద్దతును ప్రశంసించారు. దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్ర వాల్ ,దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జె. వినయన్, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## ఎఐఎస్‌బిఒఎఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శిగా... అరుణ్‌కుమార్ బిషోయ్, రూపమ్‌రాయ్ ఎన్నిక

### షామీర్‌పేట్‌లో ముగిసిన 29వ వార్షిక జనరల్ కౌన్సిల్ మూడు రోజుల సమావేశం

ప్రజాపక్షం / హైదరాబాద్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బిఐ)లో అతిపెద్ద అధికారుల ప్రాతినిధ్య సంస్థగా గణతికెక్కిన ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫీసర్స్ ఫెడరేషన్ (ఎఐఎస్‌బిఒఎఫ్) అధ్యక్ష, ప్రధానకార్యదర్శిగా అరుణ్‌కుమార్ బిషోయ్, రూపమ్‌రాయ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం ఎస్‌బిఐఒఎ (హెచ్‌సి) జనరల్ సెక్రటరీ కె.ఆంజనేయ ప్రసాద్ ఇక్కడ విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ ఏకగ్రీవ ఎన్నిక విషయాన్ని వెల్లడించారు. హైదరాబాద్ నగరం షామీర్‌పేట్ ఉన్న లియోనియా హోలిస్టిక్ డెస్టినేషన్‌లో ఎఐఎస్‌బిఒఎఫ్ 29వ వార్షిక జనరల్ కౌన్సిల్ సమావేశం వీరిని ఎన్నుకుంది. జూన్ 27నుండి 29వరకు జరిగిన ఈ మూడు రోజుల సమావేశం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఎస్‌బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్‌లోని 17 సర్కిళ్ల నుండి వచ్చిన 700మంది ప్రతినిధులు, పరిశీలకులు సహా దాదాపు 2,000మంది అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనరల్ కౌన్సిల్‌ను ఎస్‌బిఐ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు ఘనంగా సన్మానించారు. ఈ సత్కారం అందుకున్న వారిలో మేనేజింగ్ డైరెక్టర్ (ఆర్‌బి & ఒ) వినయ్ ఎం.టోన్సే , డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ (హెచ్‌ఆర్) & సిడిఒ కిశోర్ కుమార్ పోలుదాసు , హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ సహదేవన్ రాధాకృష్ణన్ ఉన్నారు.

ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకులు, ఎఐబిఇఎ ప్రధానకార్యదర్శి సిహెచ్. వెంకటాచలం, ఎన్‌సిబిఇ ప్రధానకార్యదర్శి ఎల్.చంద్రశేఖర్, ఎఐబిఒసి అధ్యక్షులు ఆర్.శేఖరన్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. అధికారుల సేవా పరిస్థితులు, మానవ వనరుల విధానాలు, బ్యాంకింగ్ సంస్కరణలు, భవిష్యత్తులో ప్రభుత్వరంగ బ్యాంకుల అధికారులకు ఎదురయ్యే సవాళ్లకు సంబంధించిన కీలక అంశాలపై ఎఐఎస్‌బిఒఎఫ్ 29వ వార్షిక జనరల్ కౌన్సిల్ విస్తృతమైన చర్చను నిర్వహించింది. అనంతరం 2025 2028 కాలానికి జరిగిన ఎన్నికల్లో ఎఐఎస్‌బిఒఎఫ్ అధ్యక్షుడిగా అరుణ్‌కుమార్ బిషోయ్, ప్రధానకార్యదర్శిగా రూపమ్‌రాయ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## గ్రూప్ 1పై వాదనలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : గ్రూప్–1 పరీక్షల నిర్వహణ నిమిత్తం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) పరీక్ష నిర్వహణ, పరీక్షకు హాజరైన అభ్యర్థుల లెక్కలపై అనుమానాలు ఉన్నాయని పలువురు వేసిన పిటిషన్ల తరపున సోమవారం హైకోర్టులో వాదనలు జరిగాయి. గ్రూప్–1 మూల్యాంకనంలో అవకతకవలు జరిగాయంటూ దాఖలైన 4 పిటిషన్‌లపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు సోమవారం విచారించారు. పరీక్షకు హాజరైన అభ్యర్థులు అక్టోబరు 27న 21,093 మంది, తరువాత క్రీడల కోటా కింద ఉన్న 17 మందితో కలిపారని, అది 21110 చేరిందని, ఆ తరువాత 21093 అని ఒకసారి 21085 అని మరోసారి సర్వీస్‌కమిషన్ ప్రకటించడంపై సందేహాలు ఉన్నాయని లాయర్ చెప్పారు. వాదనలు మంగళవారమూ కొనసాగనున్నాయి.

## ఇంజినీరింగ్ కోర్సులకు పాత ఫీజులే..

హైదరాబాద్: ఇంజినీరింగ్ ఫీజుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కోర్సులన్నింటికీ ఈ ఏడాది పాత ఫీజులే కొనసాగించాలని నిర్ణయించింది. ఈ మేరకు 202526 విద్యా సంవత్సరానికి పాత ఫీజులు కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బీటెక్, బిఇ, ఎంఇ, ఎంటెక్ సహా, బి ఒకేషనల్ కోర్సులకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని పేర్కొంది. ఇంజినీరింగ్‌లో ఫీజులు భారీగా పెరుగుతుండటంపై సిఎం రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేయడం, రుసుములు ఖరారుచేసే ముందు అన్ని కోణాల్లో అధ్యయనం చేయాలని ఇటీవల ఆదేశించిన విషయం తెలిసిందే. అందుకు అనుగుణంగా ఓ కమిటీని నియమించి ఇతర రాష్ట్రాల్లో ఫీజుల విధానంపైనా అధ్యయనం చేసేందుకు కసరత్తు జరుగుతున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. అయితే, ఈ వ్యవహారం ఇప్పట్లో తేలే అవకాశం లేకపోవడంతో.. ప్రవేశాల కౌన్సెలింగ్ ఆలస్యం కాకుండా పాత ఫీజుల ప్రకారమే (ఇంజినీరింగ్‌లో గరిష్ఠ ఫీజు రూ.1.65 లక్షలు) తొలుత ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభించాలని ఉన్నత విద్యామండలి అధికారులు భావించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. మరోవైపు, పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తిచేసిన వారు ఈసెట్ ద్వారా నేరుగా బీటెక్, బీఫార్మసీ రెండో ఏడాది కోర్సుల్లో చేరనున్నారు. దీంతో ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాలు పొందుతున్నందున ఆ విద్యార్థులకు సైతం తాజా నిర్ణయం ప్రకారం పాత ఫీజులే వర్తించనున్నాయి.

## ఆదర్శనగర్ కాలనీలో సిసి కెమెరాలు ఏర్పాటు



**ప్రజాపక్షం/చర్లపల్లి:** బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్ అన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను సుదర్శన్‌తో పాటు కాలనీవాసులు ప్రారంభించారు. అదే విధంగా పారిశుద్ధ్య సిబ్బంది, రాంకీ సంస్థ ప్రతినిధులు కాలనీలో ఇంటింటికి వెళ్లి స్వచ్ఛత సర్వే జెప్పి అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తను వేరువేరే ఆటో రిక్షాలో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు

## ప్రజావాణిలో 97 అర్జీలు



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** కింది స్థాయిలో పరిష్కారం కాకపోవటంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో తమ అర్జీలు ఇస్తే మొత్తం లభిస్తుందన్న గంపెడాశతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సోమవారం 97 అర్జీలను దరఖాస్తుదారులు సమర్పించారు. జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, ఇతర ప్రభుత్వ జిల్లా స్థాయి కార్యాలయాధికారులతో కల్సి ప్రజావాణిలో పాల్గొన్న ఆయన నేరుగా అర్జీలను స్వీకరించారు. సుదూర ప్రాంతాల నుండి వ్యయ ప్రయాసలకోర్చి కలెక్టరేట్‌కు వచ్చే అర్జీల కు సత్వర పరిష్కారాన్ని చూపించి నమ్మకాన్ని పొందాల్సిన బాధ్యత అధికారులందరిపైనా ఉందన్న విషయం విస్మరించవద్దని సూచించారు. ఒకవేళ అర్జీలను పరిష్కరించలేని పక్షంలో దానికి కారణాలను సైతం ధరఖాస్తుదారులకు తెలియచేస్తూ అన్నింటి వివరాలను ఆన్‌లైన్‌లో వెంటవెంటనే నమోదు చేయాలన్నారు.



## చర్లపల్లి రైల్వే టర్మినల్ పరిసర ప్రాంతాలలో రోడ్లు ఏర్పాటు చేస్తా : ఎమ్మెల్యే బండారి

**ప్రజాపక్షం/చర్లపల్లి:** చర్లపల్లి రైల్వే టర్మినల్ పరిసరా ప్రాంతాలలో రోడ్లు, వీధిదీపాల ఏర్పాటుకు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం చర్లపల్లి రైల్వే టర్మినల్ పరసర ప్రాంతాలలో ఎమ్మెల్యే పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్లపల్లి టర్మినల్ ప్రారంభమై గత కొన్ని నెలలు కావస్తున్న మౌలిక వసతులు సరిగ్గా లేక ఇబ్బందులు పడుతుండటంతో రహదారులు, లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నానని తెలిపారు. చర్లపల్లి నుండి హెచ్‌సిఎల్ జంక్షన్, రాంపల్లి, ఘట్‌కేసర్, చెంగిచెర్ల వరకు, చక్రీపురం నుండి గణేష్ కమాన్, మల్లాపూర్ నోమా జంక్షన్ వరకు రోడ్ల విస్తరణ, వీధి దీపాల కోసం రాష్ట్ర ప్రభుత్వం 120 కోట్లతో పరిశీలిస్తోందని త్వరలో పనులు ప్రారంభమవుతాయని అన్నారు. ఆయిల్ కంపెనీ ట్యాంకర్లు రోడ్డుపై పార్కింగ్ చేస్తున్నారని వాటికోసం పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేస్తానని, చర్లపల్లి జైలు అధికారులు, ఇండస్ట్రియల్ అసోసియేషన్, పారిశ్రామికవేత్తలతో కలసి పబ్లిక్, ప్రైవేట్, పార్ట్‌నర్‌షిప్(పిపిపి)మోడల్‌లో జైలు స్థలాన్ని వినియోగించి కన్వెన్షన్ సెంటర్, వర్కింగ్ ఉమెన్స్, మెన్స్ హాస్టల్స్, ఇండస్ట్రియల్ క్యాంటీన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్లు ధరించాలని అవగాహన

**ప్రజాపక్షం/చర్లపల్లి:** వాహనదారులు హెల్మెట్ ధరించండి...ప్రాణాలను కాపాడుకోండని కుషాయిగూడ ట్రాఫిక్ సిఐ ఎన్ రామలక్ష్మణరాజు అన్నారు. సోమవారం కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసు ఉన్నత అధికారుల ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించాలని ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా హెల్మెట్లు లేనివారికి విక్రయించి ధరింపచేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, ద్విచక్ర వాహనంపై ప్రయాణించడం ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే చర్యని, దీన్ని నివారించాలని సూచిం చారు. ఇటీవల కాలంలో హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తూ సంభవిస్తున్న మరణాల సంఖ్యను తగ్గించడం కోసమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలను దాతలు ముందుకు వచ్చి అభివృద్ధి చేయాలి

**ప్రజాపక్షం/నిజాంపేట్:** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్‌లోని మండల ప్రాథమిక పాఠశాలలో గణేశ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ విచ్చేసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు సహకరిస్తున్న గణేశ్ అసోసియేషన్ సభ్యులకు అభినందించారు. పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న ఎంఇఒ కార్యాలయ భవనం పునఃనిర్మాణం కోసం రూ.54 లక్షల నిధులు మంజూరయ్యాయని, సత్వరమే పనులను ప్రారంభించే విధంగా కృషి చేస్తానని అన్నారు. నాలుగు గోడల మధ్య ఉన్న విద్యార్థుల ఆలోచనలే రేపటి బంగారు భవిష్యత్తుకు మార్గదర్శకమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల కోసం ప్రభుత్వ బడులలో అనేక సౌకర్యాలను సమకూరుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో అడ్మిషన్లు పెరుగుతున్నాయని, వాటి అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడు అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి జెమిని, రాఘవేందర్ గౌడ్, బుచ్చిరెడ్డి, శ్రీహరి, యాదగిరి, సంజీవ రెడ్డి, మాధవ రెడ్డి పాల్గొన్నారు.



## ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు కృషి

### మేడ్చల్ ఇంఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

**ప్రజాపక్షం/ఘట్‌కేసర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. సోమవారం ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనిజంగయ్య యాదవ్, మున్సిపల్ కమిషనర్ రాజేష్, హౌసింగ్ బోర్డు ఎఇ అల్లాజీ, మాజీ రైతుసమన్వయ అధ్యక్షులుకొంతం అంజిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాలు యాదవ్, కీసరగుట్ట డైరెక్టర్లు సామల అమర్, సగ్గు అనిత,మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్,కందుల కుమార్, మాధవరెడ్డి, మైనార్టీ అధ్యక్షులు ఫరూక్, ఉపాధ్యక్షులు నాగరాజ్, శ్రీనివాస్, డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్,యూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికుల నిర్మూలనకు కఠిన చర్యలు

### రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబు





**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** చదువుకునే వయస్సులో ఉన్న బాలబాలికలను కార్మికులుగా మార్చి పనులు చేయించుకొంటున్న వారిపై చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరిస్తున్నామని రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబు పేర్కొన్నారు. రాచకొండ కమిషనరేట్‌లో ఆపరేషన్ ముస్కాన్– I సమావేశంలో పాల్గొన్న ఆయన దీనికి సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ సమాజంలో ఓ వ్యాధిగా మారిందని, తల్లిదండ్రుల పేదరికాన్ని ఆసరాగా తీసుకొని బాలలను మానవ అక్రమ రవాణా ద్వారా తరలిస్తూ వారి బంగారు భవితను నాశనం చేస్తున్న ముఠాలపై ఉక్కుపాదం మోపుతామని, వారిని పసిగట్టి కటకటాల వెనక్కు పంపేందుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు, ప్రజలు తమ నైతిక బాధ్యతగా సహకరించాలని కోరారు.

పిల్లల విద్య కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ సమావేశంలో మహిళా భద్రతా విభాగ డిసిపి టి.ఉష, రంగారెడ్డి, మేడ్చల్, యాదాద్రి జిల్లాల సిడబ్ల్యూసి చైర్ పర్సన్లు కె.నరేందర్‌రెడ్డి, రాజారెడ్డి, బి. జయశ్రీ, మల్కాజిగిరి ఆర్డీఓ శ్యాంప్రసాద్, యాదాద్రి జిల్లా డిడబ్ల్యుసి పూర్ణచందర్, డిప్యూటి డిఎంహెచ్‌ఒలు డా.శోభ, డా.గీత, అసోసియేషన్ ఫర్ వాలంటీర్ కోఆర్డినేటర్లు వెంకటేశ్వర్లు, ఎండి ఇంతియాజ్, రహీమ్, డిసిపిఓ ప్రవీణ్ కుమార్, కవిత, ఎన్‌జిఓ చైల్డ్‌లైన్ ఎసిఎల్ సాయి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతిలేని నారాయణ పాఠశాలను సీజ్ చేయాలి

### ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి.అన్వర్

**ప్రజాపక్షం/బోడుప్పల్ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో ఉన్న నారాయణ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని, విద్యాశాఖ నిబంధనలు పట్టించుకోకుండా అనుమతి లేకుండా పాఠశాల నిర్వహణ చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తు పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న నారాయణ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బోడుప్పల్‌లోని నారాయణ పాఠశాల ముందు ధర్నా చేపట్టారు.



ఈ సందర్భంగా ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి.అన్వర్ మాట్లాడుతూ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో నారాయణ విద్యా సంస్థలలో ఎట్లాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, పెన్నులు, షూ, టై వంటి అక్రమంగా అమ్ముతూ లాభార్జనే ధ్యేయంగా నడిపిస్తున్నారని అన్నారు. జీవో 1,10,92, 42..లను ఉల్లంఘించి జిల్లాలో ఇష్టానుసారంగా ఫీజులు పెంచి, పెంచిన ఫీజులను నోటీస్ బోర్డ్‌లో పెట్టకుండా, స్మార్ట్ పేర్లను జోడిస్తూ , గ్రౌండ్, నిబంధనలకు అనుగుణంగా విశాలమైన తరగతి గదులు లేకుండా నడిపిస్తున్నారనీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. జిల్లాలో నారాయణ పాఠశాలలు తమ ఇష్టానుసారంగా వ్యవస్థను నడుపుతున్నాయని. విద్యను వ్యాపారంగా మలచే దిశగా తీసుకెళుతోందని విద్యార్థులు, తల్లిదండ్రులపై తీవ్ర భారం మోపుతోందని, వెంటనే అధికారులు మొద్దు నిద్ర వదిలి విద్యను వ్యాపారం చేస్తున్న నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

లేని పక్షంలో ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని అన్వర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, జిల్లా నాయకులు అరవింద్, విద్యసాగర్, ఆదిత్య, సందీప్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ గృహకల్పలో ఖాళీ ప్లాట్లను పేదలకు కేటాయించాలి

### సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి

**ప్రజాపక్షం/దుండిగల్ :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని రాజీవ్ గృహకాల్పలో జరుగుతున్న అవకతవకలు అలాగే సమస్యల పై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాల బిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో అనేక అవకతవకలు జరుతున్నాయి అని, రాజీవ్ గృహకల్పలో ఖాళీగా వున్న ప్లాట్లులలో అనేక అరాచకం కార్యకలాపాలు జరుగుతున్నాయి అని స్థానికంగా వున్న ప్రజలు అంటున్నారు అని అన్నారు. అక్కడ సమస్యలపై పోరాటం చేసే యువత గంజాయికి, మద్యానికి బానిసలుగా మరీ సమస్యలపై పోరాటం చేయడం వదిలేశారు అని అన్నారు. రాజీవ్ గృహకల్ప బ్లాక్ నెంబర్ 31 ప్లాటు నెంబర్ 25 ఖాళీగా వుందని అని. అలాగే దాదాపు 50 ప్లట్లు ఎవ్వరి కేటాయించలేదని వాటి కొంత మంది కబ్జాదారులు కబ్జా చేశారని అటి ప్లాట్లు పరిశీలించి కబ్జాదారుల నుండి ఖాళీ చేయించి పేద ప్రజలకు కేటాయించాలని లేనిపక్షంలో సిపిఐ పార్టీగా పేద ప్రజలకు పంచుతామని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆశీ. యాదయ్య, బి.కుమారు తదితరులు పాల్గొన్నారు.

## అప్రోచ్ రోడ్ల నిర్మాణంతో ట్రాఫిక్ రద్దీ తగ్గుదల : ఎమ్మెల్యే కెపి వివేకానంద



**ప్రజాపక్షం/నిజాంపేట/కుత్బుల్లాపూర్:** అప్రోచ్ రోడ్ల నిర్మాణంతో ట్రాఫిక్ రద్దీని తగ్గించుకోవాలని బిఆర్‌ఎస్ పార్టీ శాసన సభ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ డివిజన్ రాంరెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్‌లలో స్థానిక ఎమ్మెల్యే కెపి వివేకానంద పర్యటించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సుచిత్ర, బ్యాంక్ కాలనీ, అల్వాల్ వంటి ప్రాంత వాసులు త్వరగా వారి గమ్యస్థానాలను చేరేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఐడిపిఎల్ నుండి రాంరెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్‌ల మీదుగా ఉన్న రోడ్డుపై ఉదయం, సాయంత్రం వేళల్లో అధిక సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగిస్తుంటాయని, తీవ్ర రద్దీతో స్థానికంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పోటీ పరీక్షల సమయాల్లో మరింత రద్దీగా ఈ ప్రాంతాలు మారుతున్నాయని తద్వారా పిల్లలు, కాలనీలలోని వయోవృద్ధులు రోడ్డులో నడవలేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ సమస్యను తగ్గించేందుకు ఐడిపిఎల్ నుండి దిల్‌షుక్ నగర్ వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానికులు ఎమ్మెల్యేకు విన్నవించారు. పాపయ్య యాదవ్ నగర్, రాంరెడ్డి నగర్‌లలో కల్వర్టు నిర్మాణ పనులు, బ్రిడ్జి నిర్మాణం, రోడ్డు విస్తరణ, వంద ఫీట్ల రోడ్డు పనులతో పాటు మసీదు నుండి భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టాలని వివేక్‌కు స్థానికులు విన్నవించారు. అనంతరం వివేక్ మాట్లాడుతూ ఐడిపిఎల్ నుండి దిల్‌షుక్‌నగర్ వరకు అప్రోచ్ రాడ్డు, నాలాపై బ్రిడ్జి పనులను, రాంరెడ్డి నగర్‌లో నూతనంగా కల్వర్టు నిర్మాణం, భూగర్భ డ్రైనేజీ పనులను, ప్రధాన రహదారిని వంద ఫీట్లకు విస్తరించేలాచర్యలు తీసుకోవాలని అధికారులను వివేక్ ఆదేశించారు.

గతంలో 2020 సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వము గెజిట్ ద్వారా దిల్‌షుక్‌నగర్ నుండి పాపయ్య యాదవ్ నగర్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని, తద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించామని తెలిపారు. ఈ ఐడిపిఎల్ మెయిన్ రోడ్డు నుండి రాంరెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్‌లకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపడితే ట్రాఫిక్ సమస్యను మరింత గా పరిష్కరించవచ్చని అన్నారు. స్థానికంగా గల హనుమాన్ ఆలయంలో వివేక్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో డిఇ పాపమ్మ, ఎఇ అనురాగ్, మాజీ కార్పొరేటర్ కెఎం గౌరీష్, నాయకులు సోమేష్ కుమార్, సురెందర్ రెడ్డి, శ్రీను, నార్లగంటి బాలయ్య, రమేశ్, రమణారెడ్డి, యాదవ రెడ్డిలు పాల్గొన్నారు.

# బాలల బంగారు భవిష్యత్తుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ

### కలెక్టర్ ప్రతీక్‌జైన్

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో జులైలో నిర్వహించే ప్రత్యేక ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. వికారాబాద్ జిల్లాలో అక్రమ రవాణాకు గురవుతున్న, తప్పిపోయిన పిల్లలను గుర్తించే దిశగా సంబంధింత శాఖల అధికారులు అందరూ భాగస్వాములై పని చేయాలన్నారు. బాల కార్మికుల నిర్మూలనకు సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ తెలిపారు. తప్పిపోయిన పిల్లందరినీ గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడమే కాకుండా ఉపాధి అవకాశాల నిమిత్తం వృత్తి కోర్సులలో శిక్షణకై సన్నద్ధులను చేయాలని కలెక్టర్ సూచించారు. మతిస్థిమిత్తం లోపం ఉన్న వారిని పునరవాస కేంద్రంలో ఆశ్రయం కల్పించి మానసిక వైద్యుల ద్వారా పరీక్షలను నిర్వహించి మానసిక వైద్య సేవలు అందించాలని ఆయన తెలిపారు.



బాలబాలికలను పనుల్లో పెట్టుకోవడం చట్ట రీత్యా నేరమనే విషయాన్ని ఆ యజమానులకు తెలిపివిధంగా అవగాహన కల్పించాలని అయాన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎ. సుధీర్, ట్రైనింగ్ కలెక్టర్ హర్ష చౌదరి, డిడబ్లువో కృష్ణివేణి, వెంకటేశం, వాల్యానాయక్, అదనపు ఎస్‌పి మురళీధర్, శ్రీకాంత్, స్వచ్ఛంధ సంస్థలు తదితరులు పాల్గోన్నారు.

**ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువ, ప్రజా ఫిర్యా-దులను సత్వరమే పరిష్కరించాలి:**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తు ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కారించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను అదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి 185 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతల నుండి తమసమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ, భూ సమస్యలు, పెన్షన్లకు సంబంధించిన ఫిర్యాదులు సమర్పించారు. సమస్యలను పెడింగ్ పెట్టకుండ సత్వరమే చర్యలు తీసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, సుధీర్, ఆర్డిఓ వాసుచంద్ర, వివిధ శాఖ అధికారులు పాల్గోన్నారు.



## దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలి : విఎస్.బోస్

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** జూలై 9న జరుగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఎఐటియుసి పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఎస్.బోస్ పిలుపిచ్చారు. మల్లాపూర్‌లో ఎఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం సమ్మెకు సంబంధించిన పోస్టర్లను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జి.దామోదర్‌రెడ్డి, జిల్లా కార్యదర్గ సభ్యులు ధర్మేంద్ర, టి.సత్యప్రసాద నేతలు గిరిబాబు, శేఖర్, అజీమ్, పాషా, ప్రీతం తదితరులతో కల్సి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 8 గంటల పనిదినాన్ని అమలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం 44 భారత కార్మిక చట్టాల్లో 29 చట్టాలను సమూలంగా సవరించి 4 కోడ్‌లను తీసుకొని వచ్చిందన్నారు. తెలంగాణాలోని అన్ని కార్మిక సంఘాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సంఘటిత, అసంఘటితరంగ కార్మికులు దేశ వ్యాపిత సమ్మెలో పాల్గొనాలని కోరారు.



## రా చెరువు నాలాను కబ్జా నుంచి రక్షించండి

### సిపిఐ మండల కార్యదర్శి రచ్చ కిషన్

**ప్రజాపక్షం/బోడుప్పల్:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రా చెరువు నాలాను కబ్జా నుంచి రక్షించాలని సిపిఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ శైలజకు వినతి పత్రం అందజేశారు. అనంతరం రచ్చ కిషన్ మాట్లాడుతూ, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రా చెరువు కింద 33 అడుగుల నాలా ఉండేదని, ఇటీవల కాలంలో 12 అడుగులతో వాటర్ స్టాము (నాలా) పనులు చేపట్టారని, మరో 12 అడుగులతో రోడ్డు వేశారని తెలిపారు. రా చెరువు నాలాను ఆనుకొని ఉన్న అంబేద్కర్ కాలనీ లో ఓ వ్యక్తి 50 గజాల స్థలం ఆక్రమించుకొని ఇటీవల ఇందిరమ్మ స్కీం కింద నిధుల మంజూరు చేయించుకొని పాత ఇంటిని కూల్చివేసి, నాలా స్థలం, పాత ఇంటి స్థలం కలుపుకొని నిర్మాణం చేపట్టాడు, నాలా స్థలంలో పిల్లర్లు వేసి ఆక్రమించుకొని నిర్మాణం చేస్తున్నాడు, కావున ఇట్టి నిర్మాణంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కమిషనర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మేడిపల్లి మండల సహాయ కార్యదర్శి సిహెచ్ మాధవి, బికెఎంయు మండల కార్యదర్శి కె.మహాలక్ష్మి, మేడిపల్లి మండలం కౌన్సిల్ సభ్యులు ఇస్తారి, సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై నిరంతర ఉద్యమాలు

### ఎఐటియుసి రాష్ట్ర నాయకుడు కల్లూరి జయచంద్ర

**ప్రజాపక్షం/ఘట్‌కేసర్ :** ప్రజా సమస్యలపైన కమ్యూనిస్టు పార్టీ నిరంతరం కార్మికుల పట్ల ఉద్యమాలు నిర్వహిస్తుందని ఎఐటియుసి మున్సిపల్ యూనియన్ రాష్ట్ర నాయకులు కల్లూరి జయచంద్ర అన్నారు. సోమవారం ఎఐటియుసి నాయకులు కల్లూరి జయచంద్ర, మున్సిపల్ కార్మికుల యూనియన్‌తో కలిసి నూతన కమిషనర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కల్లూరి జయచంద్ర మాట్లాడుతూ ఇటీవల 6 గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలో విలీనమైనందున కార్మికులకు రావలసిన వేతనాలను వెంటనే చెల్లించే విధంగా చూడాలని మున్సిపల్ కమిషనర్‌ని కోరారు. మున్సిపల్ కార్మికులకు ప్రతినెల ఒకటో తేదీ లోపు జీతాలు చెల్లించే విధంగా చూడాలని అలాగే కార్మికులకు చెప్పులు, బట్టలు, నూనె, సబ్బులు, ఇవ్వాలని అన్నారు. ప్రతి ఒక్క కార్మికునికి తప్పనిసరిగా ఐడెంటిటి కార్డు ఉండాలని, కార్మికులు ఉదయం లేవగానే చెత్త, మురికితో పనిచేస్తూంటారు. అటువంటి కార్మికులకు ఉచిత హెల్త్ క్యాంప్ శిబిరాన్ని ఏర్పాటుచేసే విధంగా చూడాలని కమిషనర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షురాలు సువర్ణ, కార్యదర్శి మంచాల రాంచందర్, పంది రాములు, ధర్మేందర్, మున్సిపల్ అధికారులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు,

## పొలందారి కోసం వ్యక్తి దారుణ హత్య

**ప్రజాపక్షం/ కొడంగల్:** కొంతమంది రైతుల మధ్య జరిగిన పొలందారి గొడవ ఏకంగా ఓ రైతు దారుణంగా హత్యకు గురయ్యే సంఘటనకు దారితీసింది. కొడంగల్ సిఐ శ్రీధర్‌రెడ్డి కథనం మేరకు దౌల్తాబాద్ మండలం బండివాడతాండాకు చెందిన చౌహన్‌బాబునాయక్ అతని తమ్ముడు చౌహన్ వెంకట్‌నాయక్‌లు సమీపంలోని హన్మనాయక్ తండాకు చెందిన ధనావత్ విజయ్‌నాయక్, మాన్యానాయక్, వెంకట్‌నాయక్, అజయ్‌నాయక్, రవినాయక్‌లనే రెండు తాండాలకు చెందిన వారి మధ్య ఆదివారం మధ్యాహ్నం పొలం బాట విషయంలో గొడవ పడ్డారు. గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న విషయంలో చౌహన్ బాబు నాయక్ దౌల్తాబాద్ మండల పోలీస్‌స్టేషన్‌లో హన్మ నాయక్ తాండావాసులపై పిర్యాదు చేశారు. తిరిగి బైక్‌పై వస్తున్న చౌహన్ బాబునాయక్, చిన్న కొడుకు శ్రీరాములు వస్తుండగా మార్గమధ్యంలో రాత్రి 11గంటల సమయం లో హన్మనాయక్ తాండా దగ్గర వలపన్ని ధనావత్ జైపాల్ నాయక్, రాములునాయక్, మాన్యానాయక్, విజయ్‌నాయక్, వెంకట్‌నాయక్, రవినాయక్, బాడ్యాకనాయక్, అమ్రిబాయిలు కలిసి ఇనుప కర్రలతో దాడి చేశారు. చౌహన్‌బాబునాయక్‌కు కుడిభుజం విరిగిపోగా, శ్రీరామ్ చాతిపై కందిన గాయాలు కాగా, చౌహన్ వెంకట్‌నాయక్(37) తలకు రక్తగాయాలు తగిలి ఆసుప్రతి పాలయ్యాడు. కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చి మెరుగైన వైద్యంకోసం హైద్రాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో అదేరాత్రి మృతి చెందినట్లు పేర్కోన్నారు. మృతుని కుటుంబ సభ్యుల మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వీరితో పాటు ఎస్‌ఐ రవిగౌడ్, సిబ్బందిలున్నారు.



## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయండి

**ప్రజాపక్షం/షాబాద్ :** తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమకారుడు దేశమొల్ల ఆంజనేయులు కోరారు. సోమవారం చేవెళ్ల నియోజక వర్గ పరిధిలోని శంకర్‌పల్లి, మొహినాబాద్ మండల కేంద్రాల్లో తెలంగాణ ఉద్యమకారులతో కలిసి శాంతియుత దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి హామీ నెరవేర్చలేదన్నారు. తెలంగాణ కోసం ఉద్యమం చేసిన వారికి గత బిఆర్ఎస్, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యమకారులకు ఇంటి స్థలం పట్టాలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు మైపాల్, రమేష్, ముకుందరెడ్డి, రాజేందర్, అశోక్, పద్మ, ప్రతాప్‌రెడ్డి, పండిత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో పంచలోహ విగ్రహాల చోరీ

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** అయ్యప్ప దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు పంచలోహ విగ్రహాలు చోరీ చేసిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు గ్రామస్తులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాచకొండ దండుమైలారం గ్రామ సమీపంలో ఉన్న అయ్యప్ప దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు పంచలోహ విగ్రహాలు దొంగిలించినట్లు తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఆలయ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. అపహరించిన విగ్రహాల విలువ సుమారు 2లక్షల రూపాయలు ఉండవచ్చని అంచనా. అయ్యప్ప దేవాలయ కమిటీ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## విద్యతోనే విజయం సాధ్యం



**ప్రజాపక్షం/షాబాద్ :** విద్యతోనే విజయం సాధ్యమవుతుందని మండల విద్య అధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు. సోమవారం షాబాద్ మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మండల విద్య అధికారి లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ పెద్దలు సర్దార్‌నగర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ శ్రీరాంరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, రాజేంద్రప్రసాద్, సుబాస్‌రెడ్డి, బందయ్య, నర్సింలు, మల్లేష్, ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు అలివేలు పాల్గొన్నారు.

## అవకాశాలు అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలి



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్:** విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం కళ్లెం నవజీవన్‌రెడ్డి తన తండ్రి పెంటారెడ్డి నాలుగవ వర్ధంతిని పురస్కరించుకొని 2024–25 విద్యా సంవత్సరానికిగాను పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి, విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, కళ్లెం శంకర్‌రెడ్డి, కళ్లెం జయవర్ధన్‌రెడ్డి, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ నక్క దర్శన్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## చైతన్యపురిలో అగ్నిప్రమాదం

### రూ.2లక్షల ఆస్తి నష్టం.. ఒకరికి గాయాలు

**ప్రజాపక్షం/సరూర్‌నగర్:** షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సంఘటన స్థల వివరాల ప్రకారం న్యూమారుతినగర్ కాలనీలోని తడకమళ్ల శ్రీనివాస్‌గుప్తా నివాసంలో షార్ట్ సర్క్యూట్ సంభవించింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇంట్లో ఉన్న వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు రెండు లక్షల విలువ చేసే గృహోపకరణాలు అగ్నికి అహుతయ్యాయి. ప్రమాదంలో శ్రీనివాస్ కుమారుడు ప్రణవ్ కు గాయాలు కావడంతో వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రి చేర్పించారు. సమాచారం తెలిపిన వెంటనే సంఘటన స్థలానికి తమ సిబ్బందితో కలిసి మంటలను అర్పివేయడం జరిగిందని ఎల్‌బినగర్ ఫైర్ స్టేషన్ అధికారి శ్రీధర్ తెలిపారు. స్థానిక కార్పొరేటర్ రంగా నర్సింహగుప్త చేరుకోని సంబందిత అధికారులను పిలిపించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

## హామీగానే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్

### పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రవీంద్రనాథ్




**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం పనులు ఎన్నికల హామీగానే మిగిలిపోతున్నాయే తప్పా పురోగతి కనిపించడం లేదని పాలమూరు అధ్యాయన వేధిక రంగారెడ్డి జిల్లా కన్వీనర్ కె.రవీంద్రనాథ్ వాపోయారు. సోమవారం షాద్‌నగర్‌లో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రవీంధ్రనాథ్ మాట్లాడుతూ పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వాలు తక్షణమే స్పంధించి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడంతోపాటు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను పూర్తి చేసి సాగునీరు, తాగునీరు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎం.నర్సింలు, పౌర హక్కుల సంఘం నేత ఎం.తిరుమలయ్య పాల్గొన్నారు.

## ఘనంగా జగన్నాథ రథయాత్ర



**ప్రజాపక్షం/సరూర్‌నగర్ :** అధ్యాత్మికతతో చింతనతో మానసిక ప్రశాతంత లభిస్తుందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఆర్‌కెపురం డివిజన్‌లో శ్రీ రామకృష్ణపురం కాలనీ ఇన్‌కమ్‌టాక్స్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు, సరూర్‌నగర్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ, అబిడ్స్ ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో శ్రీనివాస ప్రభూజీ, నర్సింహరావు ప్రభూజీ సంయుక్త నేతృత్వంలో జగన్నాథ రథయాత్ర కన్నుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాధధీరజ్‌రెడ్డి, పున్న గణేష్ నేత, రామారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## యువ ఇంజనీర్లకు ఆదర్శం డిఇఇ అహ్మద్ అబ్బాస్



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన అబ్దుల్లాపూర్ మెట్ పంచాయతీ రాజ్ డిఇఇ సయ్యద్ అహ్మద్ అబ్బాస్ వృత్తినైపుణ్యాలు యువ ఇంజనీర్లకు ఆదర్శమని మాజీ జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్ అన్నారు. పదవీ విరమణ పొందుతున్న అబ్బాస్ శేష జీవితం సుఖ సంతోషాలతో గడవాలని ఆయన ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అబ్బాస్‌ను శాలువాతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# సున్నం చెరువు ఆక్రమణల తొలగింపు

### విషతుల్యమైన నీటి దందాకు హైడ్రా బ్రేకులు

### బోర్లను తొలగించి.. నీటి ట్యాంకర్ల సీజ్

### హైడ్రా విధులకు ఆటంకం కలిగిస్తున్న వెంకటేష్‌పై కేసు





**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సున్నం చెరువు పునరుద్ధరణ పనులను హైడ్రా వేగం పెంచింది. ఈ క్రమంలో ఫుల్ ట్యాంక్ పరిధిలో మిగిలిన ఆక్రమణలను సోమవారం తొలగించింది. విషతుల్యం అని తెలిసినా.. సున్నం చెరువు ఆవరణలో బోర్ల ద్వారా నీటి వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంది. పదుల సంఖ్యలో ఉన్న బోర్లను తొలగించడమే కాకుండా.. ట్యాంకర్లను సీజ్ చేసింది. బోర్లుకు ఆనుకుని వేసిన షెడ్డులను కూడా హైడ్రా తొలగించింది. పిసిబి ద్వారా పరీక్షలు చేయించి, అక్కడి నీరు చాలా ప్రమాదకరమని వివరించినా పట్టించుకోకుండా నీటి దందా చేస్తున్నవారిపై కేసులు పెట్టింది. ఎవరి ఆరోగ్యాలు ఎలా పాడైనా ఫర్వాలేదు, తన నీటి వ్యాపారం కొనసాగడమే చాలు అని హైడ్రా విదులకు ఆటంకం కలిగిస్తున్న వెంకటేశ్‌పై మాధాపూర్ పోలీసులకు హైడ్రా ఫిర్యాదు చేసింది. ఈ మేరకు వెంకటేశ్‌ను మాధాపూర్ పోలీసులు ఆదివారం రాత్రి అరెస్టు చేశారు.

**ఎఫ్‌టిఎల్ పరిధిలోని ఆక్రమణపైనే చర్యలు...** 1970లో సర్వే ఆఫ్ ఇండియా టోపో షీట్‌ల ప్రకారం సున్నం చెరువు విస్తీర్ణం 26ఎకరాలు. ఈ క్రమంలోనే 2016లో హెచ్‌ఎండిఏ ఈ చెరువు విస్తీర్ణాన్ని 32 ఎకరాలుగా పేర్కొంటూ ప్రాథమికంగా నిర్ధారించింది. అలాగే 2014లో నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖలు నిర్ధారించిన హద్దుల మేరకే నగరంలో చెరువుల పునరుద్ధరణ జరుగుతోంది. సున్నం చెరువు విషయంలో కూడా అభివృద్ధి చేస్తున్నామని హైడ్రా స్పష్టం చేసింది. అందుకే అక్కడ గతంలో వేసిన లేఔట్‌ను ఏళ్లక్రితం హుడా రద్దు చేసింది. చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉన్నందునే అక్కడ నిర్మాణాలు చేపట్టడానికి 10 ఏళ్లుగా అనుమతులు ఇవ్వడం లేదు. కోర్టుకేసుల్లో ఈఅంశం ఉందని అక్కడి ప్లాట్ యజమానులు చెబుతున్నారు. ఒక వేళ ఎవరైనా నష్టపరిహారానికి అర్హులమని భావిస్తే వెంటనే ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని హైడ్రా సూచించింది. టిడిఆర్ ద్వారా చట్టప్రకారం నష్టపరిహారం పొందవచ్చునని పేర్కొంది.

**బోర్లను తొలగించిన హైడ్రా...** బోరు బావుల నీరు విషతుల్యమని తెలిసినా వెంకటేశ్ నేతృత్వంలో అక్కడ నీటి వ్యాపారం కొనసాగుతోంది. వెంకటేశ్‌కు చెందిన షెడ్డులో రూ. లక్షల మొత్తంలో ఉన్న నగదును మాధాపూర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్కడ సిండికేట్‌గా నీటి వ్యాపారం చేయించడమే కాకుండా, అక్కడే మందు పార్టీలు జరిగినట్టు పోలీసులు గుర్తించారు. ఎఫ్‌టిఎల్ పరిధిలోనే ఉన్న బోర్లను పూర్తిగా తొలగించింది.

**చకచకా చెరువు పునరుద్ధరణ పనులు...** సున్నం చెరువు పునరుద్ధరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. చెరువులో కొన్ని దశాబ్దాలుగా రెండు మూడు మీటర్ల మేర పోగైన ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటు చెత్తను హైడ్రా తొలగించింది. చెరువులోకి మురుగు నీరు కలవకుండా నేరుగా నాలాలను ఏర్పాటు చేసింది. వర్షపు నీరు సులభంగా చేరేలా ఏర్పాట్లు చేస్తోంది. చెరువు చుట్టూ బాండ్ ఏర్పాటు చేసి, వాకింగ్‌ట్రాక్‌లు నిర్మించే పనులకు కూడా శ్రీకారం చుట్టింది. అలాగే పిల్లలు ఆడుకునేందుకు చిల్డ్రన్స్ పార్కు, ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేసి, పరిసర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించేందుకు చర్యలు తీసుకుంటోంది.

## విఆర్‌ఎ వారసులకు ఉద్యోగాలివ్వాలి

### రెవెన్యూ కమిషనరేట్ వద్ద ధర్నాలో ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్



**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు జి.ఒ.81–85 ప్రకారం విఆర్‌ఎ వారసులకు వెంటనే ఉద్యోగాలివ్వాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన వందలాది మంది విఆర్‌ఎ వారసులతో కలిసి ఆయన సోమవారం ఆబిడ్స్‌లోని రెవిన్యూ కమిషనరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ 2020 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వం విఆర్‌ఎలకు పే స్కేల్, వారసులకు ఉద్యోగాలిస్తామని అసెంబ్లీలో ప్రకటించిందని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా విఆర్‌ఎల దీర్ఘకాలిక సమ్మె ఫలితంగా గత ప్రభుత్వం జిఒ 81–85 విడుదల చేసిందన్నారు. దీని ప్రకారం రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, విద్యా,వైద్య తదితర శాఖల్లో 16,758 మంది విఆర్‌ఎలను సర్దుబాటు చేసిందని తెలిపారు. మిగతా 3,797 మంది విఆర్‌ఎ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా గత 15 నెలలుగా ప్రభుత్వం కాలయాపన చేసిందని పేర్కొన్నారు. 61 సంవత్సరాలు నిండిన విఆర్‌ఎల వారసులకు ఉద్యోగం ఇవ్వడం రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఏ జూలకంటి రంగారెడ్డి, సిఐటియు భాస్కర్ రాములు, నిరుద్యోగ జెఎసి చైర్మన్ నీలం వెంకటేశ్, సంఘం నేతలు అంజనేయులు, జె.అంజి, రాజేందర్, అనంతయ్య, పగిళ్ల సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

### పార్కులు, నాలాలు కబ్జాలపై..

## 'హైడ్రా ప్రజావాణి'కి 49 ఫిర్యాదులు




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నాలాలు, పార్కులు, రహదారుల ఆక్రమణలపై ఫిర్యాదులు కొనసాగుతున్నాయి. వర్షాకాలం ముంపు ఇబ్బందులు ఎదుర్కొన్నవారు. అందుకు గల కారణాలను వివరిస్తూ నాలాల ఆక్రమణలపై ఫిర్యాదు చేస్తున్నారు. అలాగే ఒకప్పుడు నిర్మాణుష్యంగా ఉన్న లేఔట్‌ల చుట్టూ ఉన్న ప్రహరీలు, ఇప్పుడు తమ రాకపోకలకు అంతరాయంగా మారుతున్నాయని పలువురు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. లేఔట్‌లో పార్కులుగా చూపించి, వాటిని ప్లాట్లుగా అమ్మేస్తున్నారని, ప్రజావసరాలైన గుడికి, బడికి, కమ్యూనిటీ హాళ్లకు ఉద్దేశించిన ప్లాట్లను కూడా కబ్జా చేస్తున్నారని పలువురు ఫిర్యాదులందించారు. ఇలా సోమవారం హైడ్రా ప్రజావాణికి మొత్తం 49 ఫిర్యాదులందాయి. నాలాలు, పార్కులను ఆక్రమించి భవనాలు నిర్మించి అద్దెలు వసూలు చేస్తున్నారని సంబంధిత పత్రాలతో ఫిర్యాదు చేస్తున్నారు. ఇలా నగరం నలువైపుల నుంచి వచ్చిన ఫిర్యాదులను హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య పరిశీలించారు. ఫిర్యాదు దారుల ముందే వాటిని సంబంధిత అధికారులకు అప్పగించి తదుపరి చర్యలకు ఆదేశించారు.

## ప్రజావాణి విన్నపాల పరిష్కారంలో జాప్యం జరగొద్దు

### గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రజావాణి విన్నపాల పరిష్కారంలో జాప్యం జరగకుండా వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని గ్రేగర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మేయర్ పాల్గొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పౌరులు తమ సమస్యలను నేరుగా మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్‌లు వేణుగోపాల్, సత్యనారాయణ, సి.ఎన్. రఘు ప్రసాద్, చీఫ్ సిటీప్లానర్ కె. శ్రీనివాస్, విజిలెన్స్ అదనపు ఎస్‌పి శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అదనపు చీఫ్ సిటీప్లానర్లు ప్రదీప్ కుమార్, రజిత్, వెంకన్న, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన జిహెచ్‌ఎంసి ఉద్యోగులకు వీడ్కోలు




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రతి ఉద్యోగికి తాము అందించిన సేవలతోనే గుర్తింపు లభిస్తుందని కమిషనర్ ఆర్‌వి. కర్ణన్ అన్నారు. జిహెచ్‌ఎంసి పరిధిలో వివిధ కేటగిరీలలో పనిచేసిన 34 మంది ఉద్యోగులకు ఉద్యోగ వయోపరిమితి పూర్తయిన నేపథ్యంలో జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం పదవీవిరమణ వీడ్కోలు సభను నిర్వహించి, వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ పదవీవిరమణపొందుతున్న ఉద్యోగులందరూ తమ ఉద్యోగ జీవితంలో ఎంతో నిబద్ధత, అంకిత భావంతో సేవలందించారన్నారు.

## ముగిసిన జిహెచ్‌ఎంసి క్రీడా పోటీలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జిహెచ్‌ఎంసి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక స్పోర్ట్స్ మీట్ విక్టోరియా ప్లే గ్రౌండ్‌లో సోమవారం ఘనంగా ముగిసింది. క్రీడా పోటీలలో మీడియా ప్రతినిధులు, కార్పొరేటర్లు, జిహెచ్‌ఎంసి ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ క్రీడా కార్యక్రమాలు ఉద్యోగులు, మీడియా, ప్రజాప్రతినిధుల మధ్య బంధాన్ని బలోపేతం చేయడమే కాకుండా, వారి మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయన్నారు. అనంతరం మేయర్‌తో కలిసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్ , డిప్యూటీ మేయర్ శ్రీలత పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.



## ఎప్పటికప్పుడు ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం

### రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారానికై ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో రెవెన్యూశాఖ 32, ఇతర శాఖలకు 41 మొత్తం 73 దరఖస్తులు అందాయని అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధశాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు,మండల తహసీల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో భద్రతా చర్యలు తీసుకోవాలి


### జిల్లా రెవెన్యూ అధికారి సంగీత



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** పరిశ్రమలలో నిబంధనల మేరకు అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి సంగీత సంబంధిత అధికారులు, పరిశ్రమల యాజమాన్యాలకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో పరిశ్రమలు, అగ్నిమాపక, పోలీసుశాఖలతో పాటు జిల్లాలోని పరిశ్రమల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ సంగీత మాట్లాడుతూ పరిశ్రమలలో మౌలిక సదుపాయాలు,ఫైర్ సేఫ్టీ, హెల్త్,మెడికల్ అండ్ హెల్త్ ఎంతో ముఖ్యమని అన్నారు.పెద్ద ప్రమాదాలు జరిగినప్పుడు ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా పరిశ్రమలలో ఫైర్ సేఫ్టీ ఉందో లేదో తెలుసుకునేందుకు ఆకస్మిక తనిఖీలు చేయడంతో పాటు పనితీరును తెలుసుకోవాలని, ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ చేపట్టి, ఇందులో స్థానికంగా ఉండే ప్రజలను భాగస్వాములను చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ ఇంచార్జి అధికారి యాదయ్య, జిల్లా అగ్నిమాప శాఖ అధికారి మురళీ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

# అర్హులకు ప్రభుత్వ విద్య అందడమే లక్ష్యం

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ విద్య అందాలన్నదే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పని చేస్తున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. సోమవారం స్థానిక మున్సిపల్ పరిధిలోని సిండికేట్ కాలనీలో మండల విద్యాధికారి మనోహర్ ఆధ్వర్యంలో సంచార జాతులకు చెందిన 25మంది విద్యార్థులనుఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ విద్యను అందిస్తున్నామని, పేద, మధ్యతరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.

**ప్రణాళికాబద్ధంగా మున్సిపాలిటీ అభివృద్ధి**

ప్రణాళికాబద్ధంగా మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని విజయనగర్ కాలనీ, సాయిప్రియ, టిచర్స్, బాబానగర్, ఏబి, జిహెచ్‌ఆర్ కాలనీల్లో ఎమ్మెల్యే పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీల్లో సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కయిషనర్ సునీతను అదేశించారు. 22వ వార్డులో సిసిరోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్, నేతలు చెంది తిరుపతిరెడ్డి, బస్వం, దంగు శ్రీనివాస్ యాదవ్, యాదగిరి యాదవ్, బాల్‌రాజ్ గౌడ్, లింగారెడ్డిగూడ అశోక్, అర్జున్ లక్ష్మణ్, పురుషోత్తంరెడ్డి, పెద్ది రాంమోహన్, రాయికల్ మెహన్‌రెడ్డి పాల్గొన్నారు.

**ఉద్యమ సమయంలో మీడియా సేవలు మాజీ మంత్రికి గుర్తుకు రాలేదా...?** ఉద్యమ సమయంలో మీడియా చేసిన సేవలు మాజీ మంత్రికి గుర్తు రాలేదా..వీధి రౌడిల్లా మీడియా సంస్థలపై దాడులు చేస్తామని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమని తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రశ్నించారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మీడియా సంస్థలు, మీడియా ప్రతినిధులు చేసిన కృషితోనే 10దేళ్లు బిఆర్‌ఎస్ అధికారంలో ఉందనే విషయాన్ని నేతలు గుర్తించాలన్నారు. నేడు అధికారం కొల్పోయిన కొద్ది రోజుల్లోనే పిచ్చికుల్లా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మహా న్యూస్ కేంద్ర కార్యాలయంపై దాడులు చేయడం హేయమైన చర్య అని, దీన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఖండిస్తుందని వివరించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్, నేతలు బస్వం, బాల్‌రాజ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, మహ్మద్ ఇబ్రహీం, దర్శన్, పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడ

## కాలేజీ కుర్రాడి ఖతర్నాక్ ఎంట్రీ..

### డిఫెండింగ్ ఛాంపియన్‌ను నిలువరిస్తాడా?



అతడు ఒక కాలేజీ కుర్రాడు. టెన్నిస్ అంటే అతడికి మహా సరదా. ఆడుతున్నది తొలి గ్రాండ్ స్లామ్ అయినా ఏమాత్రం ఒత్తిడికి లోనవ్వలేదు. పచ్చికతో నిండిన కోర్టు మీద ప్రేక్షకులను అలరిస్తూ తన అరంగేట్రాన్ని ఘనంగా చాటాడు. అతడి పేరు ఒలివర్ టార్వెట్. 21 ఏళ్ల ఈ బ్రిటన్ సంచలనం సోమవారం జరిగిన ఫస్ట్ రౌండ్‌లో వింబుల్డన్ టోర్నీలో రెండో రౌండ్‌లో అడుగుపెట్టాడు. 733 వ ర్యాంక్ ప్లేయర్. స్విట్జర్లాండ్‌కు చెందిన లియాండ్రో రీడీపై గెలుపొందాడు. మూడు సెట్ల పోరులో ఆధిపత్యం చెలాయించిన ఒలివర్ 6–4, 6–4, 6–4తో ముందంజ వేశాడు. తదుపరి మ్యాచ్‌లో కార్లోస్ అల్కరాజ్‌ను ఎదుర్కోనే అవకాశముంది. కోర్టు నంబర్ 4లో లియాండ్రోను చిత్తు చేసిన ఈ యంగ్ స్టర్ విక్టరీని కుటుంబం, స్నేహితులతో సెలబ్రేట్ చేసుకున్నాడు. 'వింబుల్డన్‌లో ఆడాలనేది నా డ్రీమ్. రెండో రౌండ్‌కు వెళ్లడంతో పట్టలేనంత సంతోషంలో ఉన్నా. ఇది నా తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్. క్వాలిఫై అవ్వడమే కాకుండా తొలి విజయాన్ని నమోదు చేయడం చాలా థ్రిల్లింగ్‌గా ఉంది. రెండో రౌండ్‌లో కార్లోస్ అల్కరాజ్‌ను ఢీ కొడుతానేమో. ఆ విషయాన్ని ఊహించుకుంటేనే అద్భుతంగా అనిపిస్తోంది. వింబుల్డన్‌లో గెలుపొందాలనే నా కల సాకారమైంది' అని మ్యాచ్ అనంతరం ఒలివర్ తెలిపాడు. లియాండ్రోపై విక్టరీ సాధించగానే ఈ బ్రిటన్ కుర్రాడు తన స్నేహితులను కౌగిలించుకున్నాడు. అంతేకాదు తాను చదువుతున్న సాన్ డీగో యూనివర్సిటీ క్యాప్ పెట్టుకొని మురిసిపోయాడు. టీషర్ట్ విప్పేసి.. తమ కాలేజీ జెర్సీ ధరించి సంబురాలు చేసుకున్నాడు. ఈమధ్యే అతడు వరుసగా రెండోసారి వెస్ట్ కోస్ట్ కాన్ఫరెన్స్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్నాడు.



## దుబాయ్ వేదికగా వరల్డ్ సూపర్ కబడ్డీ లీగ్

### ఫిబ్రవరిలో తొలి సీజన్

ఐపిఎల్ రాకతో పొట్టి క్రికెట్ దశ మారినట్టే అన్ని ఆటల రూపరేఖలు కూడా మరిపోతున్నాయి. ఇంతకు ముందు మట్టికోర్టు ఆటగా పేరొందిన కబడ్డీకి ప్రో కబడ్డీ లీగ్‌తో ప్రపంచవ్యాప్తంగా ఎనలేని గుర్తింపు సాధ్యమైంది. పీకేఎల్ తరహాలోనే మరో లీగ్ ఫ్యాన్స్‌ను అలరించనుంది. అయితే.. భారత గడ్డపై కాకుండా విదేశీ నేలపై ఈ లీగ్ జరగనుంది. వరల్డ్ సూపర్ కబడ్డీ లీగ్ తొలి సీజన్ దుబాయ్ వేదికగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. మొత్తం 30 జట్లు పాల్గొనే ఈ టోర్నీ వచ్చే ఏడాది ఫిబ్రవరి – మార్చి మధ్యలో జరగనుందని సమాచారం. పీకేఎల్ విజయవంతం కావడంతో వరల్డ్ సూపర్ కబడ్డీ లీగ్ కూడా హిట్ అవుతుందని నిర్వాహకులు భావిస్తున్నారు. ఇందుకు అంతర్జాతీయ కబడ్డీ సమాఖ్య కూడా పచ్చజెండా ఊపింది. దాంతో, ఎనిమిది ఫ్రాంచైజీ జట్లతో ఈ లీగ్‌ను జరపాలనే ఆలోచనతో ఉన్నారు ఆర్గనైజర్స్. 'కబడ్డీకి ప్రేక్షకాదరణ చాలా ఎక్కువ. అందుకే ఈ ఆటను భారత్‌లోనే కాకుండా విశ్వమంతా వ్యాప్తి చేయాలనుకుంటున్నాం. అందుకే.. వరల్డ్ సూపర్ కబడ్డీ లీగ్‌ను నిర్వహించాలనుకుంటున్నాం. ఈ లీగ్‌లో వరల్డ్ స్టేజిపై కబడ్డీ అనే మా లక్ష్యం నెరవేరుతుంది. ఈ టోర్నీతో ప్రతిభావంతులను వెలుగులోకి తేవడంతో పాటు ఈ ఆటకు ఒలింపిక్ గుర్తింపు కూడా తీసుకురావాలని భావిస్తున్నాం. ఎనిమిది జట్లతో జరుగబోయే తొలి ఎడిషన్ వేలంలో ఆటగాళ్లను కొనేందుకు రూ.48 కోట్ల పరిమితి విధించాలని అనుకుంటున్నాం' అని ఎస్‌జే అప్‌లిఫ్ట్ కబడ్డీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ సంభవ్ జైన్ వెల్లడించాడు. డబ్ల్యూఎస్కేఎల్ ప్రతిపాదనకు పలు దేశాలు మద్దతు తెలుపుతున్నాయి. కబడ్డీని ఎంతో ఇష్టపడే దక్షిణ కొరియా, ఇరాన్, థాయ్‌లాండ పాకిస్థాన్, మలేషియా, జపాన్, కెనడాలతో పాటు అమెరికా సైతం కొత్త లీగ్ తొలి సీజన్ కోసం ఎదురుచూస్తున్నాయి.

## ఫైనల్లో నిఖత్ జరీన్..

### టైటిల్ పోరుకు దూసుకెళ్లిన లొవ్లీనా, నీతూ



ఎలైట్ ఉమెన్స్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో ఇందూర్ బిడ్డ నిఖత్ జరీన్ జైత్రయాత్ర కొనసాగుతోంది. తన పంచ్ పవర్‌తో వరుసగా ప్రత్యర్థులను మట్టికరిపిస్తున్న ఆమె ఫైనల్లో అడుగుపెట్టింది. సోమవారం జరిగిన 51 కిలోల విభాగం సెమీస్‌లో అలవోకగా గెలుపొందింది. రెండుసార్లు ఛాంపియన్ అయిన ఆమె బాక్సర్ లక్ష్యను 5–0తో చిత్తు చేసి టైటిల్ పోరుకు దూసుకెళ్లింది. ఫైనల్లో జ్యోతితో అమీతుమీ తేల్చుకోనుంది ఒలింపిక్ విజేత. హైదరాబాద్ వేదికగా జరుగుతున్న ఎలైట్ ఉమెన్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో నిఖత్ జరీన్ సహా ఫేవరెట్ బాక్సర్లు పంజా విసిరారు. టోక్యోలో కాంస్యం గెలుపొందిన లొవ్లీనా బొర్గొహైన్ సైతం ఫైనల్‌కు ఫైట్‌కు అర్హత సాధించింది. 75 కిలోల విభాగంతో తనకు తిరుగులేదని చాటిన లొవ్లీనా తొలి రౌండ్‌లోనే స్టాపేజ్ ద్వారా ఉత్తరప్రదేశ్‌కు చెందిన స్నేహను ఓడించింది.

మూడేళ్ల క్రితం జరిగిన కామన్‌వెల్త్ క్రీడల్లో(2022) స్వర్ణంతో మెరిసిన నీతూ గంగా టైటిల్ పోరులో నిలిచింది. ఉత్కంఠగా సాగిన 48 కిలోల సెమీ ఫైనల్లో రైల్వేకు చెందిన మంజూ రాణికి ఆమె చెక్ పెట్టింది. టైటిల్ కోసం నీతూ శాయ్ బాక్సర్ చంచల్‌తో తలపడనుంది. ఇక 80 కిలోల సెమీస్‌లో సత్తా చాటిన స్వీటీ బోరా ఆలిండియా పోలీస్ బాక్సర్ బబితా బిష్త్‌ను ఇంటికి పంపింది.

# యువతరంగం

ఫోకస్



## వెర్రితలలు వేస్తున్న మోడర్న్ కల్చర్

**అత్యాధునికత పేరుతో విచ్చలవిడితనం పెచ్చరిల్లుతున్నది. ప్రేమ... అక్రమ సంబంధాలు వంటి కారణాలతో తల్లిదండ్రులను, కట్టుకున్న జీవిత భాగస్వామిని హత్య చేసే దిక్కుమాలిన సంస్కృతి ప్రవేశించింది. 'సహజీవనం' పేరుతో కొనసాగుతున్న విశృంఖలత్వం జుగుప్సాకరంగా మారుతున్నది.**

ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాదు వంటి మెట్రో నగరాల్లో ఇప్పటికే సహజీవన సంసారాలు (లివిన్ రిలేషన్‌షిప్), డేటింగ్ కల్చర్స్, సిచువేషన్‌షిప్ రిలేషన్స్ లాంటి పాశ్చాత్య పోకడలు పెరిగిపోతున్నాయి. మహానగరాల్లో విద్యార్థినీవిద్యార్థులు, ఉద్యోగాలు చేస్తున్న యువత జనాభా దినదినం పెరగడం జరుగుతోంది. డిజిటల్ యుగపు యువత జీవనశైలిపై పాశ్చాత్య దేశాల ప్రభావం క్రమంగా పెరుగుతున్న వేళ నేడు మెట్రో నగరాల్లో మరో అంకానికి తెరలేస్తున్నది. దీనినే ఆధునిక పరిభాషలో కోలివింగ్ పిజీ (పేయింగ్ గెస్ట్) కల్చర్ అని పిలుస్తున్నాం. మహానగరాల్లో స్టూడెంట్స్, యువ ఉద్యోగుల సంఖ్య విపరీతంగా పెరిగి పోవడంతో గృహ వసరులు, హాస్టల్ వసతులు తగ్గుతూ, మరో సంస్కృతికి తెర లేస్తున్నది. యువత అభిరుచులకు అనుగుణంగా సహజీవన పేయింగ్ గెస్ట్ (లేదా నగదు చెల్లించే అతిథి) లేదా కోలివింగ్ పిజీ రూమ్‌లు నేడు పుట్టుకురావడం చూస్తున్నాం. మహానగరాల్లో చదువుతున్న లేదా ఉద్యోగాలు చేస్తున్న 20 నుంచి 30 ఏండ్ల వయస్సు కలిగిన యువతీ యువకులు పూర్తి స్వేచ్ఛను, తమ అభిరుచులకు అనుగుణంగా జీవితాలను గడపడం లాంటి విషయాలు పరిగణనలోకి తీసుకుని మహానగర భవన యాజమాన్యాలు లేదా వ్యాపారవేత్తలు లేదా ఔత్సాహికులు సహజీవన పిజీ గదులను నడపడం, వాటికి క్రమంగా ఆదరణ పెరగడం జరుగుతున్నది. ఒక్కొక్కరికీ తమకు ఇష్టమైన వారితో ఒకే రూంలో కొన్ని నెలలు లేదా ఏండ్లు తమ జీవితాలను గడపడం నేటి కల్చర్ అయిపోయింది. ఇలాంటి సహజీవన పిజీ అకామడేషన్ లాంటి విలాసవంతమైన సదుపాయాలతో గృహ వసతులు అందుబాటులోకి రావడం, వీటికి యువత నెలకు రూ.20,000 నుంచి రూ. 45,000 వరకు కిరాయి చెల్లించడం జరుగుతున్నది. మంచి సదుపాయాలు కలిగిన ఒకే రూంలో ఇద్దరు యువకులు లేదా ఇద్దరు యువతులు లేదా వివాహం కాని ఒక యువకుడు ఒక యువతి ఒకే గదిలో సహజీవన పిజీ సౌకర్యాలను పొందడం చూస్తున్నాం. ఇలాంటి కోలివింగ్ పిజీ గదుల్లో అసాంఘీక కార్యకలాపాలకు కూడా ఆస్కారం ఉండడం, కొన్ని సందర్భాల్లో పోలీసుల దీవెనలు కూడా అందడం, మరి కొన్ని సందర్భాల్లో అవసరమైన యువకులకు అమ్మాయిలను ఏర్పాటు చేయడం (అరేంజ్ ఏ గర్ల్) లాంటి వసతులు కూడా ఇలాంటి గదుల్లో జరుగుతున్నాయనే వార్తలు వింటున్నాం. సహజీవన పిజీ గదుల్లో ఉచిత వైఫై, టివీ, వాషింగ్ మెషీన్, ఫ్రిజ్ లాంటి అన్ని సౌకర్యాలను కల్పిస్తూ అధిక మొత్తంలో డబ్బు లాగడం జరుగుతోంది. కరోనా కాలం నుంచి పెరిగిన ఇలాంటి సంస్కృతులతో తల్లిదండ్రులకు దూరంగా యువత విచ్చలవిడిగా, అపరిమిత స్వేచ్ఛతో పెళ్లి ముందే ఆడ మగ కలిసి ఒకే గదిని పంచుకోవడం, అన్ని రకాల అనుభవాలను పొందడం సాధారణంగానే జరుగుతోంది. కోలివింగ్ పిజీ కల్చర్ ద్వారా ఎక్కువ కాలం పాటు యువత ఒకే గదిలో సహజీవనం చేస్తూ తమ తమ పనులను చేసుకుంటూ, హద్దులు లేని పూర్తి స్వేచ్ఛను అనుభవిస్తున్నారు. నేటి యువత పెళ్లికి ముందే అన్ని అనుభవాలను రుచి చూడడానికి పరుగులు పెడుతూ భారతీయ సంస్కృతి, సంస్కారం, శీలం లాంటి పదాలను పరిహాసం చేయడం ఆక్షేపణీయం. ఇలాంటి విపరీత ధోరణి పెరగడంతో రానున్న రోజుల్లో యువత మరే విచిత్ర ప్రపంచంలోకి అడుగుపట్టనున్నారో అంటూ నిన్నటి తరం పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం మాదక ద్రవ్యాల అలవాటుకు వ్యతిరేకంగా భారీ క్యాంపెయిన్‌ను నిర్వహించింది. గ్రామం నుంచి నగరం వరకూ అన్ని స్థాయిల్లోనే భారీగానే కార్యక్రమాలు జరిగాయి. యువతలో మదక ద్రవ్యాల వినియోగం పెరగడం ప్రమాద ఘంటికలు

## మార్పు రావాలి..

మోగిస్తున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని చేపట్టడం ముదావహం. దేశవ్యాప్తంగా 10 నుంచి 17 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారు 1.58 కోట్ల మంది మాదక ద్రవ్యాల దురలవాటు కోరల్లో చిక్కారని ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దాదాపు 16 కోట్ల యువత ఆల్కహాల్ సేవనానికి అలవాటు పడ్డారని, 5.7 కోట్ల మంది ఆల్కహాల్ సేవనంతో తీవ్ర అనారోగ్యాలపాలు అవుతూ చావుకు దగ్గరయ్యారని ఈ నివేదికల సమాచారం. మాదక ద్రవ్యాల దురలవాటు చికిత్స పొందిన వారితో 63.6 శాతం మందికి 15 ఏండ్ల లోపే ఈ దురలవాటు బారిన పడ్డారు. ఆల్కహాల్, కన్నాబిస్, ఓపియం దురలవాటు ఉన్న వారిలో 18 ఏండ్ల లోపు వారే అధికంగా ఉండడం బాధాకరం. ఇకనైనా మార్పు వచ్చి, యువ మాదక ద్రవ్యాలను దరిచేయనీయకుండా ఉంటే వ్యక్తిగతంగా వారికి, స్థూలంగా దేశానికి ప్రయోజనకరం. ఈ యజ్ఞంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నుంచి అధికారులు, ప్రజాప్రతినిధుల వరకూ అందరూ సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమిద్దాం

### ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ




**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** దేశ ప్రయోజనాలను, ప్రతిష్టను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమించాలని, భారతీయులపై అమెరికా దుర్మార్గపు చర్యలను ఆపాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ డిమాండ్ చేశారు. ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జూలై 2న ఛలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను వరంగల్‌లోని ఎల్బీనగర్‌లో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ మాట్లాడుతూ నరేంద్రమోదీ విధానాలు దేశానికి ప్రమాదకరమని, దేశాన్ని తిరోగమన దిశలో తీసుకెళ్లే విధానాలను అనుసరిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు వత్తాసు పలుకుతూ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రతిష్టను నష్టపరిచే చర్యలను దేశ పౌరులు తిప్పికొట్టాలన్నారు. భారత పౌరులపై అమెరికా దుర్మార్గంగా వ్యవహరించడాన్ని అభ్యంతరం చెప్పడంలో విఫలమవడం ద్వారా మరోసారి తన క్రూరమైన వైఖరిని బహిర్గతం చేసిన మోదీ ప్రభుత్వం మౌనం వహించడం సిగ్గుచేటన్నారు. దేశరక్షణకు ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చామన్నారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి మస్కా సుధీర్, వేణు, గోపాల్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ విద్యాసంస్థలు

### ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం




**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** విద్యా హక్కు చట్టాన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు తుంగలో తొక్కి, విద్యా వ్యాపారం చేస్తున్నాయని ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ఆరోపించారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు అడ్మిషన్ల పేరిట అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ధనార్జనే ధ్యేయంగా విద్యార్థుల నుండి 2000 నుండి 5000రూపాయల వరకు అడ్మిషన్ ఫీజుల పేరిట వసూలు చేస్తున్నారని, ఫీజు చెల్లించకుంటే అడ్మిషన్లు లేదని తల్లిదండ్రులను ఇబ్బందుల గురిచేస్తున్నారన్నారు. ఫీజుల నియంత్రణ చట్టం అమలు కాకపోవడంతో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు దొరికినంత ఫీజులు దోచుకుంటున్నాయన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు దోపిడీని అరికట్టాల్సిన విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా పాఠశాలలను నడిపినా, అక్రమంగా ఫీజులు వసూలు చేసినా ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దాడులు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మొలుగూరి నితిలేష్, జిల్లా కోశాధికారి ఎల్కపల్లి సురేష్, రామగుండం మండల అధ్యక్షులు మాతంగి సాగర్, ధనాల దినేష్, తడిగొప్పుల సాయి అనుప్, గంద్రెటి శివ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామిక ఉద్యమాలు తీవ్రతరం

### సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి భిక్షపతి




**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి:** సోషలిస్టు వ్యవస్థ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యమని, పాలకవర్గాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజాస్వామిక ఉద్యమాలను తీవ్రతరం చేయాలని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే భిక్షపతి అన్నారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ హనుమకొండ ఉత్తర మండల 2వ మహాసభ గుంటి రాజేందర్ అధ్యక్షతన జరి గింది. సమావేశానికి ముఖ్య అతిథిగా భిక్షపతి హాజరై మాట్లాడుతూ పేద ప్రజల అండ ఎర్రజెండా అని అని, ఇండ్ల స్థలాలు, పక్కా ఇండ్ల కోసం ఏండ్ల తరబడి సిపిఐ పోరాడుతూనే ఉన్నారన్నారు. పేదల కోసం పోరాటం చేసేది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇండ్ల స్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చార ని, హామీల అమలులో నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హనుమకొండ మండలంలో సమస్యల పరిష్కారానికి రానున్న రోజుల్లో ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. మహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఎన్ఎ స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎదునూరి వెంకట్రాజం, దామెర సుదర్శన్, అలువాల రాజు, రాముగోపాల్‌చారి, జూకంటి పద్మ, రమేష్, బాబు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక :** మహాసభలో సిపిఐ హనుమకొండ ఉత్తర మండల కమిటీని 25 మంది సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఎన్ఎ స్టాలిన్, సహాయ కార్యదర్శులుగా గుంటి రాజేందర్, దామెర సుదర్శన్, కోశాధికారిగా అలువాల రాజులతో పాటు 25 మంది కౌన్సిల్ సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు.

## నక్సలైట్లను అంతం చేస్తామనడం దారుణం

### సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి




**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** దేశంలో సమస్యలు పరిష్కరించకుండా, నక్సలైట్లను అంతం చేస్తామని ప్రకటించడం దారుణమని సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి విమర్శించారు. సోమవారం కెఎల్ మహేంద్ర నగర్ సిపిఐ శాఖ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై మేకల రవి మాట్లాడుతూ నక్సలైట్లను అంతం చేస్తామని డెడ్‌లైన్ పెట్టిన అమిత్‌షా దేశంలోని నిరుద్యోగ సమస్యకు, పేదరిక నిర్మూలనకు ఎందుకు డెడ్‌లైన్ పెట్టి పరిష్కారం చేయట్లేదన్నారు. పదకొండు సంవత్సరాల మోదీ సర్కారు హయాంలో పెట్రోల్, డిజిల్, నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగాయని, రూపాయి విలువ పతనం అయ్యిందని, ద్రవ్యోల్బణం పెరిగిందని, ఇలా అసమర్థ పాలన కొనసాగిస్తున్న మోదీ సర్కారు వైఫల్యాలను కప్పిపుచ్చి ప్రచార ఆర్భాటాలతో పాలన కొనసాగిస్తున్నాడన్నారు. ఇప్పటికైనా ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రానున్న రోజుల్లో ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. అనంతరం మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా పరికిరాల రమేష్ తోపాటు పదిహేను మందితో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మహాసభలో అధ్యక్ష వర్గంగా ఎస్.కె రషీద్, జన్ను శారద వ్యవహరించగా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె బాషుమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స రవీందర్, గుండె భద్రి, గన్నారపు రమేష్, ఎండి ఖాసిం, మండల సహాయ కార్యదర్శి సంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన పోరాటాలు

### సిపిఐ యాదాద్రి జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల సిపిఐ 13వ మహాసభలు సోమవారం మండల కేంద్రంలోని వాసవి గార్డెన్‌లో జరిగాయి. మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా రైతు సంఘం కార్యదర్శి కొల్లు రాజయ్యలు హాజరై అమరవీరుల స్థూపం వద్ద జెండా ఆవిష్కరించారు. మహాసభలో గోద శ్రీరాములు మాట్లాడుతూ పేదల పక్షాన పోరాటాలు చేసేది కేవలం కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. నాటి నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాలు, కార్మిక, కర్షక హక్కుల సాధనకు పోరాటం చేసిన పార్టీ సిపిఐ అన్నారు. దేవాదుల కాలువను పూర్తి చేసి మండలంలోని ప్రతి ఎకరాకు తాగు, సాటు నీరు ఇవ్వాలని ఆ బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ఎన్నికల హామలను అమలు చేయాలని కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా నిత్యవసర సరుకుల ధరలు, వంట గ్యాస్, పెట్రోల్, డిజిల్ ధరలు పెంచి పేద వాడి నడ్డీ విరిచారన్నారు. గుర్రం మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, సత్యనారాయణ, రాష్ట్ర సమితి సభ్యులు ఆదిసాయిలు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజయ్య, కృష్ణ, జంగమ్మ, దయాకర్‌రెడ్డి, లక్ష్మి, సత్యనారాణయచారి, వెంకన్న, జోసేఫ్, కొమురయ్య, బిక్షం, యాదయ్య పాల్గొన్నారు. సభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా అనంతుల రామచంద్రయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 30మంది కౌన్సిల్ సభ్యులతో మండల కమిటీని ఎన్నుకున్నారు.



## అర్హులకు సంక్షేమ పథకాలు వర్తింపు

### సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్‌గౌడ్

### ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ తన్నేరువరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



**ప్రజాపక్షం/గన్నేరువరం :** అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం గన్నేరువరం మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీనాథ్‌కు ప్రజాసమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ధర్నాలో శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో కొత్త మండలమైన గన్నేరువరంపై వివక్ష చూపడం తగదన్నారు. మండలంలో ప్రజాసమస్యలను ప్రభుత్వం గాలికొదిలేసారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల విషయంలో గన్నేరువరం మండలంలోని అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. మండలంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, ఇండ్లు కట్టని పక్షంలో వాటిని రద్దు చేసి అర్హులైన వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొందరు ఇండ్లున్న వారికే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మండలంలో రుణమాఫీ పూర్తిస్థాయిలో కాలేదని, వ్యవసాయ అధికారులు వెంటనే స్పందించి ఆ రైతుల విషయంలో సాంకేతిక లోపాలను సవరించి వెంటనే రుణమాఫీ వర్తింపజేయాలన్నారు. మండల కేంద్రంలో గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం నిర్మాణాలు అసంపూర్తిగానే మిగిలాయని, వాటిని పూర్తిస్థాయిలో నిర్మించి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని కోరారు. గన్నేరువరం మండల కేంద్రంలో కొత్తదైనప్పటికీ కొన్నేళ్లుగా మండల ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు లేకుండా ప్రజలు, అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. మండలంలోని గురుకుల పాఠశాలను తరలించడం జరిగిందని, దానిని వెంటనే మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలన్నారు. గన్నేరువరం మండలంలో అనేక ప్రాంతాల్లో రోడ్డు పక్కన బావులకు సైడ్ గోడలు లేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో వెంటనే సైడ్ వాల్ నిర్మించి ప్రమాదాలను నివారించాలని కోరారు. గుండ్లపల్లి, జంగపల్లి, గన్నేరువరంలో మత్తడిపై కల్వర్ట్‌లు నిర్మించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి విద్యార్థులకు దూరభారం తగ్గించాలన్నారు. డబుల్ రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పట్టించుకోకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని, తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొక్కల్ల శ్రీశైలం, సహాయకార్యదర్శి కూన మల్లయ్య, పిప్పల్ల కనుకయ్య, నాయకులు కాంతాల అంజిరెడ్డి, బోయిని కనకయ్య, యువజన నాయకుడు మొలుగూరి ఆంజనేయులు, ఎఐఎస్ఎఫ్ మండల నా యకుడు ముల్కల పవన్, బోయిని తిరుపతి, బొమ్మకంటి ఆంజనేయులు, లింగం గణేష్, చెరు కు ఆంజనేయులు, బోయిని మల్లయ్య, ఎండి నయీం, చిటవేణి రాము, లక్ష్మణ్, న్యాత కొమురయ్య, జాలి గోపయ్య, బోయిని మల్లయ్య, కూన సంపత్, దామ సంపత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# స్థానికం

REGIONAL NEWS

మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/నర్వ :** మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. నర్వ మండల కేంద్రానికి చెందిన రుక్మద్దీన్ (27) అనారోగ్యంతో 10 రోజుల క్రితం మృతి చెందాడు. వృత్తి రీత్యా డ్రైవింగ్ చేస్తూ ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటంతో రుక్మద్దీన్‌తో పాటు చదువు కున్న 2018 పదో తరగతి స్నేహితులు రూ.36 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు.



## అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి

**ప్రజాపక్షం/నారాయణపేట జిల్లా :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధా న్యతనిస్తూ వెంటదివెంట పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 46 ఫిర్యాదులు అందాయి. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగులో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించా లని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలె క్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్ వివిధ శాఖల అధికా రులు పాల్గొన్నారు.

## న్యాయం అందించడమే లక్ష్యం



ఎస్‌పి డి.జానకి


**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమ ద్వారా ప్రజల ఫిర్యాదు లను స్వీకరించి, వాటిని చట్టపరమైన దృక్పథంతో త్వరితగతిన పరిష్కరిం చడం ప్రధాన లక్ష్యంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి మొత్తం 15 ఫిర్యాదులు స్వీకరించబ డ్డాయి ప్రతి ఫిర్యాదు విషయాన్ని గమనించి సంబంధిత పోలీస్ స్టేషన్ల అధి కారులకు నేరుగా ఫోన్ ద్వారా సంప్రదించి, బాధితుల సమస్యలను చట్టప రంగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కి వచ్చే ప్రతి వ్యక్తిని గౌరవంతో స్వీకరించి, విన తులను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన విచారణ చేసి న్యాయాన్ని కల్పించడం పోలీస్ శాఖ యొక్క బాధ్యత అని అన్నారు. ఈ విధంగా ప్రజ లలో పోలీస్ వ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార స్థితిని నిరంతరం సమీక్షిస్తూ ప్రజలకు సమర్థవంతమైన పార దర్శక సేవలు అందించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. అంతేకాక, ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడమొల్ల తక్షణ స్పందన, చట్టపరమైన సహాయం అందే అవకాశాలు పెరుగుతాయని ఎస్పీ తెలిపారు.

## వసతులు సద్వినియోగం చేసుకుంటూ..




**ప్రజాపక్షం/నారాయణపేట జిల్లా :** మైనారిటీ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని జిల్లా మైనిరిటీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.ఎ. రషీద్ అన్నారు. సోమవారం నారాయణపేట పట్టణంలోని మైనార్టీ జూని యర్ కళాశాలలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.ఎ.రషీద్ విద్యార్థులకు రెగ్యులర్ యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులకు ప్రభు త్వం కల్పించిన వసతులను సద్వినియోగం చేసుకుంటూ చక్కగా చదువు కుని ఉన్నతస్థాయికి ఎదగాలని డిఎండబ్ల్యూఓ చెప్పడం జరిగింది. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఏ.జగదీశ్వర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త కార్యక్రమంపై అవగాహన



**ప్రజాపక్షం/మద్దూరు:** మద్దూరు మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళి కలో భాగంగా ఎస్సీ కాలనీలోని ఇంటింటి చెత్త సేకరణలో తడి చెత్త, పొడి చెత్తపై మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ముద్ది బీములు, కాంగ్రెస్ పార్టీ నాయ కులు జంగం బాబు, వీరేష్ గౌడ్, మల్లికార్జున్ , హుస్సేన్, చంద్రమోహన్, వెంకటేశ్, తదితరులు ఉన్నారు.

## ఫీజు బకాయిలు చెల్లించాలి



**ప్రజాపక్షం/మక్తల్:** అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ పాల్గొని హైదరాబాదు ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయంలో చైర్మన్ బక్కి వెంకటయ్యకి వినతిపత్రం సమర్పించడం జరిగిందని అధ్యక్షులు పృథ్వీ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 180 ప్రైవేట్ పాఠశాలలో బెస్ట్ అవలేబుల్ ఉచిత విద్యా పథకం కింద ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు డే స్కాలర్ , రెసిడెన్సియల్ లో 26 వేలకు పైగా విద్యార్థులు చదువుకుంటున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, వివిధ సంఘాల నాయకులు రాజేష్, శ్రీను, సుధాకర్, లింగన్న, బ్యాగరి వేణు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

మంత్రి జూపల్లి కృష్ణారావు



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** తెలంగాణలో విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పాన్‌గల్ మండల కేంద్రంలో రూ.85 లక్షల ఖర్చుతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్దులునేర్పి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యా యులపైన ఉందన్నారు. యువజన, రైతు, ప్రజా, పౌరసంఘాలు కూడా విద్యార్థులతోపాటు యువతను సన్మార్గంలో నడిపే బాధ్యత తీసుకోవాలని కోరారు. విద్య, వైద్యానికి లక్షల రూపాయలను వెచ్చిస్తున్నారని, పిల్లలను కార్పొరేట్‌కుబదులు ప్రభుత్వబడుల్లో చేర్పించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకు నేందుకు వ్యాయామం, యోగా, ధ్యానంలాంటివాటికి సమయాన్ని కేటా యించాలని సూచించారు. అంతకుముందు పాన్‌గల్ మండలం మల్లాయిప ల్లిలోని పాఠశాలలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో రూ.10లక్షల ఖర్చుతో మర మ్మత్తు పనులు పూర్తి కాగా వాటిని మంత్రి ప్రారంభించారు.

## విద్యా వ్యాపారం చేస్తున్న సంస్థలపై చర్యలు



అనుమతి లేని నారాయణ పాఠశాలను సీజ్ చేయాలి

**ప్రజాపక్షం/మహబూబ్ నగర్ ప్రతినిధి:** మహబూబ్‌నగర్ జిల్లాలో నారా యణ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని, విద్యాశాఖ నిబంధ నలు పట్టించుకోకుండా అనుమతి లేకుండా పాఠశాల నిర్వహణ చేస్తూ ఇష్టా నుసారంగా వ్యవహరిస్తు పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న నారాయణ పాఠ శాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ మహబూబ్‌నగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏనుగొండలోని నారాయణ పాఠశాల ముందు ధర్నా చేప ట్టడం జరిగింది. ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు ఈ సంద ర్భంగా మాట్లాడుతూ.. పుస్తకాలు అమ్ముతున్నారని డిఈఓ, ఎంఈఓకి సమా చారం ఇచ్చిన పట్టించుకోకుండా రాకుండా స్పందించలేదు. నారాయణ పాఠశాలలు రాష్ట్రవ్యాప్తంగా నారాయణ విద్యాసంస్థలలో ఎట్లాంటి ప్రభు త్వాల అనుమతులు లేకుండా పాఠ్యపుస్తకాలు బుక్కులు, పెన్నులు, షూ, టై వంటి అక్రమంగా అమ్ముతూ లాభార్జన ధ్యేయంగా నడిపిస్తున్నారని అన్నా రు. జిల్లాలో నారాయణ పాఠశాలలు తమ ఇష్టానుసారంగా వ్యవస్థను నడు పుతున్నారన్నారు. అధికారులు మొద్దు నిద్ర వదిలి విద్యా వ్యాపారం చేస్తున్న నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షం లో ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి కె.లక్ష్మ ణ్, జిల్లా నాయకులు సురేష్, శేఖర్, రాజేష్, అరుణ్, నరేష్, లింగం, ఆంజనేయులు పాల్గొన్నారు.

## మతం పేరుతో వైరుధ్యాలు సృష్టిస్తున్న మోదీ ప్రభుత్వం

సిపిఐ ఉమ్మడి జిల్లా నేత పి.సురేష్

సిపిఐ మద్దూరు మండల ఆరవ మహాసభలు పల్లెర్లలో ప్రారంభం



**ప్రజాపక్షం/మద్దూరు:** రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే నెరవేర్చాలని సిపిఐ ఉమ్మడి జిల్లా నేత పి.సురేష్ డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల ఆరవ మహాసభలు పల్లెర్ల గ్రామంలో హనుమంతు అధ్యక్షతన ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా సిపిఐ అరుణ పతాకాన్ని చెన్నయ్య ఆవిష్క రించారు. ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ చైతన్య గేయాలు అలపిం చారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ ఉమ్మడి జిల్లా నేత పి.సురేష్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మతం పేరుతో ప్రజల మధ్య వైరుద్యాలు సృష్టిస్తూ రాజకీయ లబ్ది పొందేందుకు కుట్రలు పన్నుతుందని ధ్వజమెత్తారు. నల్లధనం వెలికితీసి ప్రజాల ఖాతాలో 15 లక్షల జమ చేస్తామని వేట రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక నేరస్తులకు వత్తాసు పలుకుతూ దేశ సంపదను కారు చౌకగా కార్పోరేట్లు బహుళ జాతి గుప్త పెట్టుబడిదారులకు దోచి పెడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు తక్షణమే నెరవేర్చాలని లేకపోతే ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లే ప్రమాదం దాపురిస్తుందని అన్నారు. సిపిఐ బలోపేతానికి పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు శ్రేయోభిలాషులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహకార్యదర్శి ఎస్.సంతోష్, సిపిఐ నాయకులు డి.చెన్నయ్య, హనుమంతు, వెంకటేశ్, వెంకట్‌రెడ్డి, గణే ష్, నరసింహులు, అమృతమ్మ, అంజమ్మ, అనంతమ్మ, రేణుక ఉన్నారు.

## పోటీ పరీక్షల కోసం ఇప్పటి నుండే సిద్ధం కావాలి



ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** విద్యకు మంచి రోజులు వచ్చాయని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యా ర్థులకు ఒకేషనల్ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రభుత్వ విద్యా సంస్థలను ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు ఈ రెండు సంవత్సరాలు కష్టపడి చదివితే మీ భవి ష్యత్తు బాగుంటుందని, సమయాన్ని కాలక్షేపం చేసి ఈ రెండు సంవత్సరాలు నష్టపోతే జీవితంలో చాలా వెనుకబడి పోతారని ఆయన హెచ్చరించారు. మీకోసం మీ అధ్యాపకులు, మీ ప్రిన్సిపాల్ సంతోషంగా పనిచేస్తున్నారని ఆయన చెప్పారు. త్వరలో రెండు కోట్ల రూపాయలతో నిర్మించనున్న బాలురు జూనియర్ కళాశాల భవనానికి రూ.3 కోట్ల 10 లక్షలతో ఒకేషనల్ జూనియర్ కళాశాల భవనానికి రెండు మూడు రోజుల్లోగా శంకుస్థాపన చేసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఏదైనా ఒక మంచి లక్ష్యం నిర్ణ యించుకుని కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కోసం మీరు ఇప్పటి నుండే సంసిద్ధం కావాలని అన్నారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ ఉండాలంటే అన్ని రంగాల్లో మన విద్యార్థులు రాణించాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యాధికారి కౌసర్ జహాన్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషి చాలా గొప్పదని ఆమె అన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మ ణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, ఒకేషనల్ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ భగ వాణి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణనలో షెడ్యూల్డ్ ట్రైబ్ ప్రత్యేక కాలం కేటాయించాలి

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూడ్ ధర్మనాయక్



**ప్రజాపక్షం/జడ్చర్ల:** దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం జన గణన 2027 సంవత్సరంలో చేపడతామని చెప్తున్న కేంద్ర ప్రభుత్వం గిరిజనులకు ప్రత్యేక కాలాన్ని ఏర్పాటు చేసి జనగణన చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్య క్షులు మూడ్ ధర్మనాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జడ్చర్ల తెలంగాణ గిరిజన సంఘం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మనాయక్ మాట్లాడుతూ దేశంలో జన గణనలో హిందూ, ముస్లిం, జైన్, క్రైస్తవులు మాదిరిగా గిరిజనులకు ప్రత్యేక కాలాన్ని కేటాయించాలని గిరిజనుల మనోభావాలను గుర్తించాలని వారు అన్నారు. ఇప్పటికి కేంద్ర ప్రభుత్వానికి ఆదివాసి అధికారి రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకత్వం హోం మినిస్టర్‌కి వినతిపత్రం సమర్పించారు. అయిన కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం గిరిజనుల పట్ల నిర్లక్ష్యం వహించడమే అవు తుందని వారు అన్నారు. 2027న జరిగే జనగణనలో గిరిజనులకు ప్రత్యేక కాలాన్ని షెడ్యూల్డు ట్రైబ్‌గా గుర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవా లని వారు అన్నారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ఆచార వ్యవహా రాలను ధ్వంసం చేసే విధంగా అనేక మతాలు దాడి చేస్తూ వాళ్లను మోసం చేయచూస్తున్నారని వారు అన్నారు. భారత రాజ్యాంగం దేశంలో ఉన్నటు వంటి గిరిజన తెగలను ప్రత్యేక గుర్తింపుని ఇచ్చిందని వారు అన్నారు. వాటి ఆధారంగానే ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేసి ఆదుకోవాలని వారు కోరారు. అందుకే దేశంలో ఉన్నటువంటి గిరిజన అందరికి షెడ్యూల్డు ట్రైబ్స్ కాలం కింద జనగణనలో నమోదు చేసి వారి మనోభావాలను గుర్తించి సహకరించా లని వారు కోరారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా గిరిజనులు ఐక్యమై పోరా టం చేయాల్సి వస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి సభావట్ చందు నాయక్, సభావాట్ సూర్య నాయక్ పాల్గొన్నారు.

## గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలకు వినతి

**ప్రజాపక్షం/జడ్చర్ల :** భారతీయ జనతా యువ మోర్చా జడ్చర్ల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మం డల విద్య అధికారి మంజులకి పట్టణంలో గుర్తింపు లేని పాఠశాలల మీద కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ మాట్లాడుతూ పుట్టగొడుగుల్ల పుట్టుకొస్తున్న ప్రైవేటు పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలి, గుర్తింపు లేని పాఠశాలలను తీసేయాలని డిమాండ్ చేశారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసు కోవాలని, లేనియెడల భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో పాఠశాలలపై దాడి నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పిట్టల నరేష్, యశ్వంత్, సూరజ్, సాయి చరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో 46 దరఖాస్తులు



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ ప్రతినిధి :** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తు లను సంబంధితశాఖల అధికారులకు అందజేస్తూ జాప్యంలేకుండా సత్వరమే ఆర్జీలను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ అధికా రులను ఆదేశించారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాం తాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ పి.అమరేందర్‌తో క లిసి 46 దరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మ కంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యం ఉండకూడద న్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి ఆర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో వెంటనే నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వర్షాలు పడక రైతుల విలవిల



జూన్ ప్రారంభంలో వర్షాలు... తర్వాత చినుకు కూడా పడలేదని రైతుల ఆవేదన

**ప్రజాపక్షం/ధన్వాడ:** వానకాలం ప్రారంభంలో జోరుగా కురిసిన వర్షాలు ఇప్పుడు చూద్దామన్న చినుకు కనిపించడం లేదు. కొన్ని రోజులుగా వర్షాలు కురవకపోవడంతో విత్తనాలు సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. వానలు లేక విత్తుకున్న విత్తనాలు మొలవక అలాగే మొలిచిన విత్తనాలు వాడి పోవడంతో వరుణుడి రాక కోసం రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. జూన్ ప్రారంభంలో పడిన తొలకరి చినుకులతో రైతులు ఏరువాక సాగారు. పొలా లను దున్ని వాన చినుకు కోసం ఎదురుచూస్తున్నారు. వర్షాధారిత పంటలైన పత్తి, మొక్కజొన్న, కంది వంటి పంటలు వేసుకున్నారు. వర్షాలు కురుస్తా యన్న ఆశతో ఇప్పటివరకు ఆయా పంటలపై అప్పు చేసి పెట్టుబడులు పెట్టా రు. జూన్ మొదటిలో పడిన వర్షాలే తప్ప ఇప్పటివరకు చినుకు జాడలేదు నాటి నుంచి నేటి వరకు మేఘాలు ఊరిస్తున్నావే తప్ప వర్షం కురవడం లేదు. దీంతో వర్షాలు లేక పొలాల్లో పంటలు వాడిపోతున్నాయి. అంతేకాకుండా దుక్కులు దున్ని రెడీగా పెట్టుకున్న రైతులు వర్షం కురిసే విత్తనాలు పెట్టుకు నేందుకు ఎదురుచూస్తున్నారు.

## నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం




**ప్రజాపక్షం/మహబూబ్ నగర్ ప్రతినిధి:** సోమవారం పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబ్‌నగర్ పాలమూరు నూతన కార్య వర్గ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. నూతన అధ్యక్షునిగా శ్రీరామ్ కుమార్, సెక్రటరీగా డాక్టర్.సి.బాబుల్ రెడ్డి, ట్రెజరర్‌గా విజయ్ కుమార్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఈ సంవత్సరానికి గాను మమ్మల్ని ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ సమాజ సేవలో మేము సైతం భాగస్వామ్యమై ముందుకు నడుస్తామని, లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృత పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా చిన్న కిషన్ రెడ్డి, ఇండక్షన్ ఆఫీసర్‌గా అలా అన్న రాజు, ప్రత్యేక ఆహ్వానితు లుగా శశికాంత్, రీజినల్ చైర్మన్ దామోదర్ రెడ్డి, జోనల్ చైర్మన్ ప్రసాద్, ప్రోగ్రాం చైర్ పర్సన్ ప్రతాప్ రెడ్డి, మహబూబ్‌నగర్ పాలమూరు క్లబ్ సభ్యులు ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి :ఎస్పీ



**ప్రజాపక్షం/ నారాయణపేట :** విధి నిర్వహణలో అందరి మన్ననలు అందు కొని పదవీ విరమణ పొందుతున్న ఎస్ఐ కే. బాలబ్రహ్మం ని శాలువా, పుల మాలలతో ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ సోమవారం రోజు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పదవి విరమణ పొందిన కోస్గి ఎసై 2 బాల బ్రహ్మంని కుటుంబ సభ్యులను ఎస్పీ యోగేష్ గౌతం ఐపీఎస్ ఘనంగా సత్క రించారు. 1985 బ్యాచ్‌కి చెందిన ఎస్సై బాల బ్రహ్మం పోలీస్ శాఖలో కానిస్టే బుల్ నుండి వివిధ హోదాల్లో 10 పోలీస్ స్టేషన్లలో 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని పదవి విరమణ పోందుతున్నందున ఎస్సై నీ కుటుంబ సభ్యు లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవి విరమణ పొందుతున్న ఎస్సై బాలబ్రహ్మం పోలీస్ శాఖ లో ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవి తంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభావం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సైదులు, ఆర్ఎస్ఐ శివశంకర్, కుటుంబ సభ్యులు భార్య శ్యామలమ్మ, పిల్లలు మమత, నరేందర్, నందకిషోర్, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.



# స్థానికం

REGIONAL NEWS

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రి, గద్వాల

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు



**ప్రజాపక్షం/దేవరకొండ** : ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం మండలంలోని గన్యనాయక్ తండా గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఎంఎల్ఏ బాలునాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరాలనే ఉద్దేశ్యంతో సిఎం రేవంత్‌రెడ్డి రూ. 5లక్షల నిధులతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో డానీయల్, మాజీ జెడ్పిటిసి అరుణసురేష్‌గౌడ్, మాజీ ఎంపిటిసి జీవన్‌రెడ్డి, లోచ న్‌సింగ్, టీపిసిసి మీడియా కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ బాలు పాల్గొన్నారు.



## ఛాయా సోమేశ్వర దేవాలయానికి ఎంతో చరిత్ర ఉంది

### రాష్ట్ర దేవాదాయ, చేనేత, జౌళీ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్

**ప్రజాపక్షం/నల్లగొండ:** ఎంతో చరిత్ర కలిగిన పానుగల్ ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయ ప్రాముఖ్యతను భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర దేవాదాయ, చేనేత, జౌలి శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు.సోమవారం ఆమె నల్గొండ సమీపంలోని పానుగల్ లో ఉన్న శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ఛాయా సోమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాక అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయ ప్రత్యేకత పై ఏమైనా సాహిత్యం ఉంటే ఇవ్వాలని అడిగారు.దేవాలయ చరిత్ర ను తెలుసుకున్న ఆమె దేవాలయ ప్రాముఖ్యతను, అదేవిధంగా శిల్ప విశిష్టత, చరిత్ర అన్నింటిని భద్రపరిచేలా చూడాలని ఆర్కిటెక్చర్ సూర్యనారాయణమూర్తి, అలాగే ధార్మిక పరిషత్ సలహాదారు గోవింద హల్లితో అన్నారు.ఆలయ అర్చకులు ప్రిన్సిపల్ సెక్రటరీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికి విశేష పూజల అనంతరం వేద ఆశీర్వచనం అందించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆమె దేవాలయంలో ఉన్న కొనేరును సందర్శించారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సోమవారం మొత్తం 122 ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు 67 ,రెవెన్యూ శాఖకు 55 ఫిర్యాదులు వచ్చాయి.వీటిలో ఎప్పటిలాగే ఎక్కువ ఫిర్యాదులు వ్యక్తిగత విషయాలకు సంబంధించి, భూములకు సంబంధించి ,ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సంబంధించి ఉన్నాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని ,ప్రజావాణి ఫిర్యాదుల తో పాటు, ముఖ్య మంత్రి ఫిర్యాదులు, తదితర వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరించాలని సూచించారు.స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## సుదీర్ఘకాలం పోలీస్‌శాఖలో సేవలు అందించడం అభినందనీయం




**ప్రజాపక్షం/సూర్యాపేట:** జిల్లా పోలీస్‌శాఖ స్పెషల్ బ్రాంచ్ నందు పనిచేస్తున్న ఎస్ఐ ఖాజామొయినుద్దీన్, ఆర్మడ్ రిజర్వ్ నందు పనిచేస్తున్న ఎఆర్ ఎస్ఐ వెంకటనారాయణ లు సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. ఇరువురు అధికారులను వారి కుటుంబ సభ్యుల, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పి కె.నర్సింహా ఘనంగా సన్మానించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్ప విషయమని, అభినందనీయమని వారి సేవలను కొనియాడారు. క్లిష్టమైన పోలీస్ ఉద్యోగ విధుల నిర్వహణలో గృహిణిగా భర్తకు సహాయ సహకారాలు అందించడంలో భార్య సేవలు విలువైనవి అన్నారు. ఇంటిని,పిల్లల ప్రయోజకులను చేయడంలో భార్య పాత్ర కిలమైందని అన్నారు. ఇరువురు కూడా కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరి ఎస్ఐ స్థాయి పొందారు. జీవిత ప్రయాణంలో సంపూర్ణ సంతోషకరమైన ఉన్నత కుటుంబాన్ని ఏర్పాటు చేసుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్‌పి జనార్ధన్‌రెడ్డి, ఎఆర్ డిఎస్‌పి నర్సింహాచారి, ఎవో మంజు భార్గవి, సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ శివ కుమార్, డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ హరిబాబు, పోలీస్ సంక్షేమ సంఘం అధ్యక్షులు రామచందర్‌గౌడ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థలను బ్యాన్ చేయాలి



**ప్రజాపక్షం/భువనగిరి** : అధిక ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ శ్రీ చైతన్య పాఠశాలలను రద్దు చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ డిమాండ్ చేశారు. భువనగిరిలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీజుల నియంత్రణ చట్టం తుంగలో తొక్కి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థి తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్న విద్యాశాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. పేద విద్యార్థి తల్లి దండ్రులను ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఆసరాగా చేసుకొని కాసులు వసూలుకు పాల్పడుతున్న విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా విద్యా శాఖ అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై దాడులు నిర్వహించి పర్మిషన్ లేనటువంటి విద్యాసంస్థలను తక్షణమే సీజ్ చెయ్యాలని లేనిపక్షంలో దాడులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుల వంశీ, శివ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్‌ప్లాన్ ప్రకారం చెర్వుగట్టు అభివృద్ధి చేస్తాం

### దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** తెలంగాణ శ్రీశైలంగా ప్రసిద్ధిగాంచిన నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు శ్రీపార్వతి జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానమును మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేసి పెద్దపెద్ద దేవాలయల వరుసలో ఉంచుతామని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, చేనేత, జౌళిశాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ అన్నారు. సోమవారం ఆమె చెరువుగట్టు దేవస్థానాన్ని ఎండోమెంట్ కమిషనర్ ఎస్ వెంకట్రావు, స్థపతిలతో కలిసి సందర్శించారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు , దేవస్థాన సిబ్బంది ఆలయానికి విచ్చేసిన ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ ,ఎండోమెంట్ కమిషనర్ వెంకట్రావు , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,స్థానిక శాసనసభ్యుడు వేముల వీరేశంలకు అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. గర్భాలయంలో వారిచే ప్రత్యేక పూజలు చేయించి స్వామి వారి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ముఖ్య కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో దేవాలయ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ ఎస్ వెంకట్రావు, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇతర సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. సమీక్ష అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాష్ట్రదేవాదాయ శాఖ కమిషనర్ దేవాలయానికి సంబంధించి44 ఎకరాల స్థలం గుట్టపైన ఉండగా, కింద 90 ఎకరాల స్థలం ఉందని, ప్రస్తుతం దేవాలయ నిధులు 24కోట్లు ఉన్నాయని, సంవత్సర ఆదాయం 14 నుండి 16 కోట్లు వస్తున్నదని, రెండు కిలోల 640 గ్రాముల బంగారం, 241 కిలోల వెండి ఉన్నట్లు వివరించారు. దేవాలయాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలను ప్రస్తుతం ఉన్న అస్తవ్యస్త నిర్మాణాలు, భవిష్యత్తులో దేవాలయ, భక్తుల అవసరాలు, తదితర వాటిపై వివరించారు. తర్వాత ప్రిన్సిపాల్ సెక్రెటరీ మాట్లాడుతూ చెర్వుగట్టు శ్రీపార్వతి జడల రామలింగేశ్వర స్వామి మహాత్యం, దర్శనానికి ఇతర జిల్లాల నుండి ప్రత్యేకించి అమావాస్య రోజు లక్షల సంఖ్యలో వచ్చే ప్రజలు, ఆదాయం అన్ని తెలుసుకున్న తర్వాత రాబోయే 20,30 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకుని రామలింగేశ్వరస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తే బాగుంటుందనే విషయంపై సమీక్ష నిర్వహించమన్నారు. ఆదాయం పెరుగుతున్న నెపథ్యంలో దేవాలయాన్ని గ్రేడ్‌పోస్టు పెంచడానికి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నారు. ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ చెర్వుగట్టు దేవాలయంపై ప్రజలు ఎంతో విశ్వాసంతో వస్తారని, సరైన వసతులు లేనందున ఇబ్బందులు పడుతున్నారని, పరిశుభ్రత లేదని, అమావాస్య రోజు సుమారు 60 వేల మంది నిద్ర చేస్తున్న సరిపడ టాయిలెట్లు సౌకర్యం కల్పనపై ఆయన సమీక్షించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థపతి వళ్ళినాయగం, ఆర్కిటెక్చర్ సూర్యనారాయణమూర్తి, నల్లగొండ ఆర్డీవో వై అశోక్ రెడ్డి, డిఎస్‌పి శివరాంరెడ్డి, దేవాదాయ శాఖ ఎస్ఈ ఓంప్రకాష్,ఈఈ శ్రీనివాస్ శర్మ, స్థానిక తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపిడివో ఉమేష్ కుమార్, ఆర్ఐ , ఎంపిఒ పాల్గొన్నారు.



## మా భూములు మాకు ఇవ్వండి...

### లేకుంటే ఉద్యోగమైన ఇవ్వండి

### యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ బాధితుల ఆవేదన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మా భూములైనా ఇవ్వండి... లేదా ప్లాంట్‌లో ఉద్యోగ అవకాశాలై కల్పించాలని నినదిస్తూ నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామస్థులు సోమవారం కలెక్టర్ కార్యాలయం నిరసన చేపట్టి కార్యాలయ అధికారికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణ సమయంలో అప్పటి ప్రభుత్వం, ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారంతో ఉద్యోగ భద్రత కల్పిస్తామని అధికారులు, గ్రామ పెద్దల సమక్షంలో తీర్మాణం చేశారని చెప్పారు. ఏండ్లు గడుస్తున్నా సమస్యను పరిష్కరించకుండా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం బాధాకరమన్నారు. అదేవిధంగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు, హెల్త్‌కార్డులు, ఐటీఐ, పారిశ్రామిక కళాశాలలు ఏర్పాటు చేస్తామని తీర్మాణం చేసిన సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా దాపురించిందని వాపోయారు. పవర్‌ప్లాంట్ పూర్తయి విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నా ప్రభుత్వం, అధికారులు సమస్యను పరిష్కరించడం లేదన్నారు. ఈ విషయమై పలుమార్లు ప్రభుత్వ ఉన్నతాధికారులకు విన్నవించుకున్న ఫలితం శూన్యమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి బాధితులకు న్యాయం చేయాలని వేడుకున్నారు. వినతిపత్రం అందచేసిన వారిలో ఎన్.నాగేందర్, నూనావత్ శివనాయక్, నాగేంద్ర, హనుమంతు, కె.బాలునాయక్, ఆర్.వెంకటేష్ పాల్గొన్నారు.

# వేగవంతంగా ప్రజావాణి అర్జీల పరిష్కారం

### పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నివారణ కోసం కార్యాలయంలో ఇంటర్నల్ కమిటీలు : కలెక్టర్



**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నివారణ కోసం కార్యాలయంలో ఇంటర్నల్ కమిటిలు ఏర్పాటు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజుల్లో జిల్లా, మండల స్థాయి కార్యాలయాలలో ఇంటర్నల్ కమిటీలు ఏర్పాటు చేస్తూ వారం రోజుల్లో సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. కమిటి ఏర్పాటు చేయకపోతే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణిలో పరిష్కరించిన దరఖాస్తులు మరల జిల్లా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో అధికార్లతో కలిసి ఏర్పాటైన కమిటి ప్రతి శాఖకి సంబంధించి పరిశీలించిన ప్రజావాణి దరఖాస్తులు యాదృచ్ఛికంగా కొన్ని దరఖాస్తులు మరల పరిశీలించి దరఖాస్తులను పరిష్కరించటంలో నాణ్యత పాటిస్తున్నారా లేదా అని పరిశీలిస్తున్నామని, ఆర్జీలు పరిష్కరించడంలో ఏమైనా తప్పులు దొర్లితే చర్యలు తీసుకుంటామని అదేశించారు. జిల్లా అధికారులు తమ శాఖ పరిధిలో ఉన్న లోకాయుక్తా, మానవహక్కుల కమిషన్, ఎస్‌సి, ఎస్టీ కమిషన్, స్థానిక కోర్టు కేసులకి సంబంధించి కౌంటర్ ఫైల్, కేసు క్లోజ్, కోర్టు ఆర్డర్ అమలు లాంటివి తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. జిల్లా అధికారులు తమ పరిధిలోని సిబ్బందికి పరిపాలనకి సంబంధించి పలు సూచనలు చేస్తూ పనుల త్వరగా అయ్యేలా చూడాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో భూ సమస్యలపై 62, ఎంపీడీవోలకు 26, మున్సిపల్ కమిషనర్‌కు 5, డిపివో4, ఇతర శాఖలకు సంభంధించినవి 22 మొత్తం 123 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ పిడి వివి అప్పారావు, డిపివో యాదగిరి, వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి, డిఈవో అశోక్, సిపివో కిషన్, సంక్షేమ అధికారులు దయానందరాణి, శంకర్, శ్రీనివాస్‌నాయక్, జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 86 ఆర్జీలు

**ప్రజాపక్షం/యాదాద్రి :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 86 అర్జీలను, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కలసి అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందు లో రెవిన్యూ శాఖ 54, జిల్లా పంచాయతీ శాఖ 8, జిల్లా వ్యవసాయ శాఖ 4, ఈఈ ఇరిగేషన్ 3, జిల్లా సంక్షేమ శాఖ 3, హౌసింగ్ 2, కోపరేటివ్ 2, విద్యా శాఖ 2, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 2, ఎస్సీ కార్పొరేషన్ 2, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, ఎస్సీ సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖ, ట్రైబల్ వెల్ఫేర్ సంక్షేమ శాఖ లకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ పాల్గొన్నారు.

## కన్నతల్లిపై కొడుకుల కర్కశత్వం

### ఇంటి నుంచి గెంటివేత

### అన్నం పెట్టడం లేదని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన తల్లి



**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** నేటి సమాజంలో మానవ సంబంధాలు రోజు రోజుకి దిగజారుతున్నాయి. నవ మాసాలు మోసి కనిపెంచిన తల్లీని నిర్థాక్షిణ్యంగా వదిలివెళ్లారు కసాయి కొడుకులు వృద్ధురాలైన కన్నతల్లిని, కడుపులో పెట్టుకుని చేసుకోవాల్సిందే పోయి. అనాథగా వదిలేశారు కన్న కొడుకులు ఉన్న ఆస్తి లాక్కొని, కన్నతల్లికి అన్నం పెట్టకుండా రోడ్డును వదిలేయడంతో జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం మెట్లు ఎక్కిన ఘటన చోటుచేసుకుంది. మల్దకల్ మండల కేంద్రనికి చెందిన పాపమ్మ (70) కు నలుగురు కుమారులు కాగా పాపయ్య భర్త చనిపోవడంతో నలుగురిలో ముగ్గురు అన్నదమ్ములు మంచిగా చూసుకుంటామని నీ బాగోగులకు ఎలాంటి డోకా ఉండదని మాయమాటలు చెప్పి తన పేరిట ఉన్న 2.37 ఎకరాల భూమిని గిఫ్ట్ డిడి కింద బలవంతంగా వారి భార్యలు, పిల్లల పేరు మీద రిజిస్టర్ చేయించుకున్నారని ఆ వృద్ధ మహిళ కన్నీరు మున్నీరయ్యారు. నేను అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నానని, నా కుమారులు పట్టించుకోవడం లేదని, నాభూమిని తిరిగి నా పేరిట చేయాలని జిల్లా కలెక్టర్ సంతోష్ కుమార్, అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణకు మొరపెట్టుకుంది వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని సంబంధిత ఆర్డీఓ అధికారికి రిఫర్ చేశారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేసి రిజర్వేషన్ల రద్దుకు బిజెపి కుట్ర




డిహెచ్‌పిఎస్ జిల్లా ఇన్‌చార్జి బొలుగూరి నరసింహ్మ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కాంగ్రెస్ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్‌ను అమలు చేయాలని, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డీహెచ్‌పీఎస్ నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి బొలుగూరి నర్సింహా అన్నారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో వల్లంపట్ల వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన డీహెచ్‌పీఎస్ మిర్యాలగూడ నియోజకవర్గ మహాసభలో పాల్గొని ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో దళితులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కేంద్రం కుట్రలు చేస్తుందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేసి ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తుందన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. పేదలకు విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్నారు. ఉపాధి హామి పథకానికి కోతలు పెట్టి పథకాన్ని రద్దు చేయాలని చూస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు కావొస్తున్నా చేవెళ్ల డిక్లరేషన్‌ను ఎందుకు అమలు చేయడం లేదని ఆరోపించారు. సంక్షేమ పథకాల్లో దళితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎన్నికల మానిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షులుగా అందుగుల సైదులు, ప్రధాన కార్యదర్శిగా వల్లంపట్ల వెంకన్న, సహాయ కార్యదర్శిగా పాల్వాయి సుందర్, ఉపాధ్యక్షులుగా పోలేపల్లి సైదులు, కోశాధికారిగా పోలేపల్లి లతలు ఎన్నికయ్యారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.సయాద్, సీపీఐ మండల కార్యదర్శి ఎ.రామలింగయ్య, దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి లింగానాయక్, డీహెచ్‌పీఎస్ నాయకులు అందుగుల సైదులు, పీ.సైదులు, పాల్వాయి సుందర్, పోలేపల్లి లత, కొండేటి సుధాకర్ పాల్గొన్నారు.

## దేశ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెడుతున్న మోదీ



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** భారత దేశ ప్రయోజనాలను, ప్రతిష్టను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమించాలని, భారతీయులపై అమెరికా దుర్మార్గపు చర్యలను ఆపాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జూలై 2న ఛలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపుణిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి పేరబొయిన మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా చలో అమేరికా రాయబారి కార్యాలయం ముట్టడి గోడ పత్రికను యాదగిరిగుట్టలో విడుదల చేశారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబొయిన మహేందర్ మాట్లాడుతూ నరేంద్రమోదీ విధానాలు దేశానికి ప్రమాదకరమని, దేశాన్ని తిరోగమన దిశలో తీసుకెళ్లే విధానాలను అనుసరిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు వత్తాసు పలుకుతూ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రతిష్టను నష్టపరిచే చర్యలను దేశ పౌరులు తిప్పి కొట్టాలని వారు అన్నారు. ఈ విడుదల కార్యక్రమంలో ఎఐవైఎఫ్ మండల కార్యదర్శి కంబాల వెంకటేష్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పేరబొయిన పేంటయ్య,పేరబొయిన బంగారు ఎఐవైఎఫ్ నాయకులు అనంతుల నర్సింహ్మా, కంబాల రాజు, కంబా ల నర్సింహ్మా, కల్యాణ్, బాను తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి, మెడికల్ కాలేజీల నిర్వహణలో ఇబ్బందులు ఉండొద్దు

### ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించిన కలెక్టర్



**ప్రజాపక్షం/యాదాద్రి** : భువనగిరి జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలను జిల్లా కలెక్టర్ హనుమంత రావు, మెడికల్ కాలేజీ మానిటరింగ్ కమిటీ సభ్యులు డిఎంఇ నరేందర్, మహేశ్వరం మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ నాగేంద్ర, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్ రెడ్డి, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, చిన్నా నాయక్‌లతో కలసి, ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధ్యక్షతన జిజిహెచ్ సూపరింటెండెంట్ ఛాంబర్‌లో మెడికల్‌కాలేజీ మానిటరింగ్ కమిటీ సభ్యులు డియంఈ నరేందర్, మహేశ్వరం మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ నాగేంద్ర ఆయా విభాగాల అధిపతులతో సమావేశమై అన్ని అంశాలపై కులకశంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకనూ కొత్తగా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ నివేదికను అనుసరిస్తూ సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. ఆసుపత్రి, మెడికల్ కాలేజీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, తమ దృష్టికి తేవాలని సూచించారు. వైద్య విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా ప్రొఫెసర్ లు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది ఉండాలన్నారు. ఆయా విభాగాలలో ఖాళీలు ఉంటే, వాటి వివరాలను తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


## సిపిఐ వలిగొండ మండల పార్టీ కార్యదర్శిగా వీరస్వామి ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం/వలిగొండ** : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా సలిగంజి వీరస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నర్సాపురంలో ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగిన 14వ మండల మహాసభలో సలిగంజి వీరస్వామి ని నూతన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో 23 మంది కౌన్సిల్ సభ్యులు 9 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది సహా కార్యదర్శిగా ఎల్లంకి మహేష్ గారిని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి మాట్లాడుతూ సిపిఐ బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా రానున్న స్థానిక ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను ఎన్నికలలో గెలిపించుకోవడానికి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని ప్రకటించారు. మండలంలో ప్రధాన సమస్య అయిన సాగునీటి కోసం త్రాగునీటి కోసం ప్రత్యేకంగా కృషి చేస్తానని వాటిని సాధించే వరకు పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, యానాల దామోదర్ రెడ్డి, బోడ సుదర్శన్ , సత్యనారాయణ , ఇమ్రాన్ , ఎలగందుల అంజయ్య , బండి జంగమ్మ మండల కార్యవర్గ సభ్యులకు కౌన్సిల్ సభ్యులకు పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# రీల్

## ‘ఆల్కహాల్’ ఫస్ట్ లుక్ అదుర్స్




తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ వైవిధ్యభరితమైన చిత్రాలతో సంచలన విజయాలను అందుకుంటోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న చిత్రాలు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంటున్నాయి. ఇప్పుడు ఈ మూడు సంస్థలు కలిసి మరో విభిన్న చిత్రాన్ని ప్రేక్షకులకు అందించడానికి సిద్ధమవుతున్నాయి. హాస్య చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న అల్లరి నరేష్, వైవిధ్యభరితమైన చిత్రాలతోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. అదే కోవలో మరో వైవిధ్యమైన చిత్రం కోసం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చేతులు కలిపారు. ‘ఫ్యామిలీ డ్రామా’ ఫేమ్ మెహర్ తేజ్ ఈ చిత్రానికి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకు 'ఆల్కహాల్' అనే టైటిల్ ఖరారు చేశారు. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. పోస్టర్‌అ లో అల్లరి నరేష్ ఆల్కహాల్‌లో మునిగిపోయిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇది భ్రమ, వాస్తవికత మధ్య జరిగే కథ. రుహాని శర్మ కథానాయికగా నటిస్తున్నారు.




## ‘కే-ర్యాంప్’ ఫస్ట్ లుక్

హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా ‘కేర్యాంప్’. కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్న 11వ చిత్రమిది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద నిర్మాత రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. ‘కేర్యాంప్‘ సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు.

## ఔరంగజేబుగా బాబీ డియోల్



పవన్ కళ్యాణ్ హీరోగా 'హరి హర వీరమల్లు' చిత్రానికి సంబంధించి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఇది పవన్ కళ్యాణ్ మొదటి పాన్ ఇండియా సినిమా కావడం విశేషం. అలాగే పవన్ కళ్యాణ్ మునుపెన్నడూ కనిపించని విధంగా మొదటిసారి చారిత్రక యోధుడి పాత్రలో కనువిందు చేయనున్నారు. ఇక 'యానిమల్' సినిమాలో తనదైన నటనతో ఆకట్టుకున్న బాబీ డియోల్.. ‘హరి హర వీరమల్లు’లో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు పాత్ర పోషిస్తుండటం మరో ప్రత్యేకతగా చెప్పవచ్చు. నిజానికి బాబీ డియోల్ పాత్రకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను ప్రారంభంలోనే చిత్రీకరించారు. కానీ, ‘యానిమల్’లో బాబీ నటనను చూసిన తర్వాత దర్శకుడు జ్యోతి కృష్ణ ‘హరి హర వీరమల్లు’లో ఆయన పాత్రను పునః రచించాలని నిర్ణయించుకున్నారు. ఆ పాత్రను సరికొత్తగా తీర్చిదిద్ది, మరింత శక్తివంతంగా మలిచారు అని దర్శకుడు జ్యోతి కృష్ణ చెప్పారు.

## ‘కన్నప్ప’ అద్భుతంగా ఉంది

### డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క



విష్ణు మంచునటించిన ‘కన్నప్ప’ సినిమాను డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ వంటి వారు ప్రత్యేకంగా వీక్షించారు. వీరితో పాటుగా మోహన్ బాబు, విష్ణు కూడా ఈ స్పెషల్ స్క్రీనింగ్‌లో ఉన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ ‘కన్నప్ప’ చిత్రం ఊహకు మించి ఉంది. అర్జునుడిగా, తిన్నడిగా, కన్నప్పగా విష్ణు అద్భుతంగా నటించారు. ఇంత గొప్ప చిత్రం నిర్మించిన మోహన్ బాబుకి అభినందనలు. కథ, కథనం, విజువల్స్, యాక్టింగ్ అన్ని ఇలా గొప్పగా అనిపించాయి. ఇదొక మైల్ స్టోన్ చిత్రం అవుతుంది' అని అన్నారు. సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ‘చాలా రోజుల తరువాత మంచి చిత్రాన్ని చూశాను. ఇంత గొప్ప చిత్రాన్ని నిర్మించిన మోహన్ బాబుకి, విష్ణుకి ధన్యవాదాలు. శివ భక్తులంతా పరవశించి పోయేలా మూవీని తీశారు. మేం అంతా కలిసి ఈ మూవీని చూసి ఎంతో ఆనందించాం. మన కథను అందరికీ తెలిసేలా చేయాలి. ఇలాంటి చిత్రాల్ని అప్పుడప్పుడు అయినా తీయాలని సినిమాటోగ్రఫీ మినిస్టర్‌గా నేను అందరినీ కోరుతున్నాను' అని అన్నారు.

## ‘ఆంధ్రా కింగ్ తాలూకా’ షూటింగ్ షురూ



రామ్ పోతినేని హీరోగా, మహేష్ బాబు పి దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న 'ఆంధ్రా కింగ్ తాలూకా' చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. తాజాగా షూటింగ్ షెడ్యూల్ రాజమండ్రిలో ప్రారంభమైంది. రామ్ పోతినే, కన్నడ స్టార్ ఉపేంద్రలపై కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ ఆసక్తికరమైన కథాంశంలో రామ్ డై హార్డ్ అభిమాని పాత్రను పోషిస్తుండగా, ఉపేంద్ర సూపర్ స్టార్ గా పాత్రలో కనిపిస్తారు. ఇటీవల విడుదలైన 'ఆంధ్రా కింగ్ తాలూకా' టైటిల్ గ్లింప్స్ కు ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన వచ్చింది. భాగ్యశ్రీ బోర్సే రామ్ సరసన కథానాయికగా నటిస్తోంది. వివేక్‌మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు.




## కాళేశ్వరం అవకతవకలపై జస్టిస్ పిసి ఘోష్ కమిషన్‌కు వివరాలు అందజేసిన ప్రభుత్వం



ప్రజాపక్షం/హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం మంత్రివర్గ సమావేశాల మినిట్స్‌ను సోమవారం సమర్పించింది. ఈ నివేదికలో ప్రభుత్వం పలు కీలక అంశాలను తెలియజేసినట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం వద్ద ఉన్న వివరాలను ఈ నెల 30 నాటికి అందజేయాలని పిసిఘోష్ కమిషన్ గతంలో లేఖ రాసిన నేపథ్యంలో ప్రభుత్వం సోమవారం ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను అందజేసింది. తుమ్మిడిహట్టి వద్ద చేపట్టాల్సిన ప్రాణహిత– చేవెళ్ల ప్రాజెక్టును రిడిజైన్ పేరుతో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, మేడిగడ్డ బ్యారేజ్, కేవలం పరిపాలన అనుమతుల ఆధారంగానే నిర్మించారని, ఇందుకు సబంధించి అప్పటి మంత్రివర్గ సమావేశంలో ఏలాంటి చర్చ జరగలేదని నివేదికలో పొందపర్చినట్లు తెలిసింది. 2016 మార్చి 1న మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణానికి పరిపాలన అనుమతి ఇవ్వగా, పనుల ప్రారంభ సమయానికి కూడా డిపిఆర్ సిద్ధం కాలేదని పేర్కొంది. ఏడాది తర్వాత, 2017లో మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రాజెక్టుపై తొలిసారి చర్చ జరిగినట్లు నివేదిక అందజేసింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాగ్ ఇచ్చిన నివేదికలో ప్రాజెక్టు వ్యయం రూ.1.47 లక్షల కోట్లకు పైగా ఉంటుందని నివేదిక ఇచ్చిందని వెల్లడించింది. నిర్మాణ లోపాల వల్ల మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు 2023 అక్టోబర్ 22న కుంగిపోయాయని, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు కూడా నీటి నిల్వకు పనికిరావని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డిఎస్‌ఎ) తేల్చినట్లు జసిస్ట్ పిసి ఘోష్ కమిషన్‌కు నివేదిక అందజేసినట్లు సమాచారం.













## బుద్ధవనం ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్‌గా మల్లేపల్లి లక్ష్మయ్య



ప్రజాపక్షం/ హైదరాబాద్: బుద్ధవనం ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్‌గా మల్లేపల్లి లక్ష్మయ్యను నియమిస్తూ తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ పత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. లక్ష్మయ్య ఈ పదవిలో రెండు సంవత్సరాల పాటు కొనసాగుతారని ఉత్తర్వులో పేర్కొన్నారు.

## కెఎబి శాస్త్రి సేవలను కొనియాడిన ఎక్సైజ్ కమిషనర్



ప్రజాపక్షం/హైదరాబాద్: ఎక్సైజ్ శాఖ పనితీరును మెరుగుపర్చడంలో జాయింట్ కమిషనర్ కెఎబి శాస్త్రీ సేవలు అమోఘమని ఎక్సైజ్ శాఖ కమిషనర్ సి.హరికిరణ్ అన్నారు. ఎక్సైజ్ జాయింట్ కమిషనర్‌గా పనిచేసిన శాస్త్రి సోమవారం పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా అబ్కారీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో హరికిరణ్ మాట్లాడుతూ.. ప్రొహిబిషనర్ అండ్ ఎక్సైజ్ శాఖలో శాంతి పరులుగా గుర్తింపు పొందిన శాస్త్రీలాంటి అధికారులు చాల తక్కువ మంది ఉంటారన్నారు. అలాంటి కూల్ అధికారుల్లో జాయింట్ కమిషనర్ కెఎబి శాస్త్రి ఒకరు అని చెప్పవచ్చనని ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్, జాయింట్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి, జాయింట్ కమిషనర్ సురేష్, డిప్యూటి కమిషనర్ పి.దశరథ్, అసిస్టెంట్ కమిషనర్లు అనిల్ కుమార్‌రెడ్డి, ప్రణవీ, ఆర్.కిషన్, చెంద్రయ్య, శ్రీనివాస్, టిజిబిసిఎల్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఎక్సైజ్ సూపరింటెండెట్లు కృష్ణ ప్రియ, ఉజ్వల రెడ్డి, పంచాక్షరి ఏఈఎస్‌లు, ఎస్‌టిఎఫ్, డిటిఎఫ్ టీమ్‌లు, ఇతర కుటుంబ సభ్యులు హాజరయ్యారు.




Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com